ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
4-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 155 పేజీలు: 8+16 వెల: 6.50

లిక్కర్ స్కాం.. కవిత రిమాండు పొడిగింపు 2లో
విద్యుత్ విచారణ కమిషన్ గడువు పెంపు 3లో

## ఉద్యోగుల బదలీలకు పచ్చజెండా

### నాలుగేళ్లు ఒకే చోట పనిచేసే వారికి తప్పనిసరి

### రేపటి నుంచి 20 వరకూ కొనసాగనున్న ప్రక్రియ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై3:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు తెలంగాణ సర్కార్ పచ్చ జెండా ఊపింది. సాధారణ బదిలీలపై ఇప్పటి వరకూ ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంది. బదిలీలకు అవకాశం ఇవ్వాలని కొంతకాలంగా ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ బుధవారం జీవో 80ను విడుదల చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలకు షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఈ నెల 5వ తేదీ నుండి ప్రారంభమై 20వ తేదీ వరకూ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ కొనసాగనుంది. బదిలీలకు విధివిధానాలు,మార్గదర్శకాలను కూడా వెల్లడించింది. ఈ ఏడాది జూన్ 30 నాటికి ఒకేచోట నాలుగేళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇదే సమయంలో రెండేళ్లు దాటని ఉద్యోగులను ఎట్టి పరిస్థితుల్లోనూ బదిలీ చేయవద్దని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. అంతేకాకుండా వచ్చే ఏడాది 2025 జూన్ 30వ తేదీ లోగా పదవీ విరమణ చేసేవారు స్వచ్ఛందంగా కోరుకుంటే తప్ప బదిలీలు ఉండవు. ఒకే కేడర్‌లో 40శాతానికి మించి ఉద్యోగులను బదిలీ చేయకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. బదిలీల్లో పలు కేటగిరీలకు ప్రాధాన్యమివ్వనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం వెల్లడించింది. స్పౌజ్,వితంతువు,ఏడాది లోపు రిటైర్ అయ్యేవారు, 70శాతానికి మించి దివ్యాంగులు,మానసిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు ఉన్నవారు,క్యాన్సర్,న్యూరో సర్జరీ, కిడ్నీ,లివర్ ట్రాన్స్‌ప్లాంట్,ఓపెన్ హార్ట్‌చ,ఎముకల టీబీ ఉన్న ఉద్యోగులు బదిలీల్లో ప్రాధాన్యత కల్పిస్తారు. ప్రస్తుతం అప్రాధాన్యత పోస్టులో ఉన్న ఉద్యోగులను ప్రాధాన్యత >>2

# ఆ రెండిటికి మళ్లీ బ్రేక్!

### కేబినెట్ విస్తరణ, కొత్త పిసిసి చీఫ్ నియామకం వాయిదా పడినట్లే!

### ఇంకా పూర్తికాని అధిష్ఠానం కసరత్తు

### పార్టీ పెద్దలతో సిఎం రేవంత్ చర్చలు

### రాజ్‌భవన్‌లో మాత్రం ఏర్పాట్లు రెడీ!



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై3:** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల్లో కీలక పరిణామం చోటు చేసుకుందని తెలుస్తోంది. నూతనపిసిసి ప్రెసిడెంట్ నియామకం తాత్కాలికంగా వాయిదా పడింది. సిఎం రేవంత్ స్థాయిలో పీసీసీ చీఫ్ బాధ్యతలు నిర్వహించేది ఎవరు? అనే విషయంపై అధిష్ఠానం ఇంకా స్పష్టతకు రావడం లేదు. అయితే, మంత్రివర్గ విస్తరణపై ఇంకా అధిష్ఠానం తేల్చలేదని సమాచారం. ముఖ్యనేతల మధ్య ఏకాభిప్రాయం రాకపోవడం,మంత్రివర్గంలో చోటు కల్పించాల్సిన ఆశావాహుల సంఖ్య ఎక్కువగా ఉంటంతో తర్జనభర్జన పడుతున్నట్లు సమాచారం. పిసిసి ప్రెసిడెంట్ ఎంపిక విషయంపై వారం,పది రోజుల తర్వాత మరో సారిచర్చించాలని నిర్ణయించినట్లు ఎఐసిసి వర్గాలు వెల్లడించాయి. కాగా, కేబినెట్ విస్తరణపై కసరత్తుఇంకా కొలిక్కిరాలేదని తెలుస్తోంది. సిఎం రేవంత్‌రెడ్డి బుధవారం మధ్యాహ్నమే ఢిల్లీకి చేరుకున్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, పార్టీఅగ్రనేత రాహుల్‌లను కలిసినట్లు సమాచారం. ఢిల్లీలో ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ నేతలు తమ అభిప్రాయాలను అధిష్ఠానంఅడిగితెలుసుకున్నట్లు తెలిపారు. మంత్రి వర్గ విస్తరణ విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదని చెబుతున్నారు. కాగా, రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ చెన్నై వెళ్లారు. 4వ తేదీ సాయంత్రం ఆయన హైదరాబాద్‌కు తిరిగిరానున్నారు. అయితే 5న ఉదయం కేబినెట్‌విస్తరణ ఉంటుందని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు రాజ్‌భవన్‌లో ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో మంత్రులు ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుంది. ఇకవేళ మంత్రివర్గ విస్తరణ కూడా వాయిదా పడితే రాజభవన్‌లో ఏర్పాట్లను నిలిపివేస్తారు. హైదరాబాద్‌లో 6వ తేదీన మధ్యాహ్నంతర్వాత ప్రజాభవన్‌లో ఏపీ సిఎం చంద్రబాబుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మధ్య చర్చలు జరగనున్న విషయం తెలిసిందే. చర్చించాల్సిన అంశాలపై కాంగ్రెస్ అధిష్ఠానం రేవంత్ వద్ద ఆరా తీసినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణ వాయిదా పడితే చంద్రబాబుతో చర్చల అంశంపైనే ప్రధాన దృష్టి పెట్టనున్నారు. కాగా, బుధవారం సాయంత్రం ఏపీ సిఎం ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఇదే సమయంలో తెలంగాణ సిఎం రేవంత్ కూడా ఢిల్లీలోనే ఉన్నారు. అధిష్ఠానం నుంచి స్పష్టత వచ్చాకే గురువారం హైదరాబాద్‌కు రానున్నారని సమాచారం.



ఢిల్లీలో కెకెకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అధ్యక్షుడు ఖర్గే

## 'చేయి' పట్టుకున్న కేశవరావు

### ఢిల్లీలో ఖర్గే సమక్షంలో చేరిక

### ఫోన్‌లో స్వాగతించిన ప్రియాంక

**హైదరాబాద్,జూలై 3,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌లో చేరికల పర్వం కొనసాగుతోంది. కారు దిగుతున్న పలువురు నేతల హస్తం గూటికి ఒక్కరొక్కరుగా చేరుతున్నారు. ఈ క్రమంలోనే సీనియర్ నేత,రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం ఢిల్లీలోని సిఎం రేవంత్ సమక్షంలో కండువా కప్పి ఏఐసిసి చీఫ్ మల్లికార్జునఖర్గే పార్టీలోకి కేకేను ఆహ్వానించారు. పిసిసి చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఏఐసిసి సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఎంపి కేశవరావును కలిసి స్వాగతించారు.ఏఐసిసి ప్రధానకార్యదర్శి ప్రియాంక గాంధీ కూడా కెకెతో ఫోన్‌లో మాట్లాడుతూ లౌకికశక్తుల పునరేకీకరణ జరుగాలని అందుకోసం >>2

# పెండింగ్‌కు పరిష్కారం!

### పదేళ్లుగా ఎన్నో సమస్యలు అపరిష్కృతం

### వాటిపై చర్చకే 6న ఇద్దరు సిఎంల భేటీ

### రేవంత్, చంద్రబాబు గురుశిష్యులు కాదు సహచరులు

### మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, జూలై 3,ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాలో ఆఏడు మండలాలు చేజారీపోవడానికి ఆనాటి సిఎం కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని వాటి కోసం బిఆర్ఎస్ దీక్షచేయాలని ఉపముఖ్యమంత్రి భట్టీవిక్రమార్క అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఇరురాష్ట్ర ముఖ్యమంత్రులు పదేళ్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించడానికి చర్చలు చేస్తారని ఆయన తెలిపారు.గురుశిష్యులు రేవంత్‌రెడ్డి చంద్రబాబు భేటి కాబోతున్నారని చేస్తున్న ప్రచారంతో ఆయన స్పందిస్తూ వారిద్దరు సహచరులు మాత్రమే గురుశిష్యులు కాదని ఖరాఖండిగా భట్టివిక్రమార్క అన్నారు. చంద్రబాబు ఏపికి సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు అని అన్నారు. తెలంగాణ ఏడు మండలాలు కోల్పోవడానికి బిజెపి ఆర్డినేన్స్ తీసుకొని వచ్చి ఏపిలో కలపడమే కారణం అని చెప్పుకొచ్చారు. ఏడు మండలాల కోసం పోరాటం చేస్తామని అసెంబ్లీలో చెప్పిన కెసిఆర్ ఏమైపోయాడని భట్టి ప్రశ్నించారు. పదిహేనేండ్లు అధికారంలోఉంటామని కెసిఆర్ కల్లిబొల్లికబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటి స్తామని వెల్లడించారు. రైతులు ఆత్మహత్య చేసుకోవడం బాధకరం అని ఆయన అన్నారు. పుట్టిందిబతకడానికి,చావడానికి కాదని అన్నారు. ఆత్మహత్యల వెనుక ఎవరు ఉన్నారనే అంశం కూడా దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. హరీష్ కల్లిబొల్లి మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ తప్పిదాలు ఆయన్ని వెంటాడుతున్నాయని డిప్యూటీ సిఎం భట్టి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ఉపముఖ్యమంత్రితెలిపారు.ఐదేళ్ల కాలయాపనచేసి గతపాలకులు లక్షరూపాయలు రుణమాఫీచేశారని వారే ఇప్పుడు మమ్మల్ని ఏమైంది ఎప్పుడు రుణమాఫీ చేస్తారని నిలదీస్తున్నారని బిఆర్ఎస్ వైఖరని ఎండగొట్టే ప్రయత్నం చేశారు. త్వరలో అన్ని బిల్లులు క్లియర్ చేస్తామని ఆయన అన్నారు. రైతుభరోసాపై సబ్‌కమిటీ అన్ని వర్గాల అభిప్రాయం తీసుకొంటుందని తెలిపారు. కమిటి రిపోర్టును అసెంబ్లీలో చర్చకు పెడుతా మని తెలిపారు. ప్రజలు కోరుకుంటే కొండలు గుట్టలకు కూడా రైతుభరోసా చెల్లిస్తామని భట్టి తెలిపారు. ప్రజలు కట్టినపన్ను ఎక్కడా వృధాగా పోకూడదని ప్రతిపైసా జాగ్రత్తగా ఖర్చు పెడుతామని అన్నారు. రైతు భరోసాపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన క్యాబినెట్ సబ్‌కమిటి రైతులు, పన్నుచెల్లింపు దారులు, మీడియా మిత్రులతో మాట్లాడి నిర్ణయంతీసుకొంటుందని ఆయన తెలిపారు. కేబినెట్ విస్తరణ పూర్తిగా అధిష్ఠానం చేతిలో ఉందని వారే నిర్ణయం తీసుకొంటారని ఆయన తెలిపారు.



బుధవారం విడుదలైన ఖైదీలకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్న పోలీసు ఉన్నతాధికారులు

## చర్లపల్లి జైలు నుంచి 213 ఖైదీల విడుదల

### 67 మందికి జైళ్ల శాఖ పెట్రోలు బంకుల్లో ఉద్యోగాలు

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సత్ప్రవర్తన కలిగిన జీవిత ఖైదీల విడుదల బుధవారం నాడు వేడుకల జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాలలోగల జైళ్ల నుంచి 213 ఖైదీలను ముందుగానే చర్లపల్లి జైలుకు తరలించిన జైళ్ల శాఖ అధికారులు బుధవారం ఉదయం చర్లపల్లి జైలులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రముఖుల సమక్షంలో విడుదల చేశారు. వీరిలో 67మంది ఖైదీలకు జైళ్లశాఖ పెట్రోల్ బంకుల్లోనే ఉద్యోగాలు కల్పించగా కొందరు మహిళా ఖైదీలకు కుట్టు మిషన్లు అందించారు. జైళ్ల శాఖ డిజి సౌమ్యా మిశ్రతో పాటు ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఆకెళ్ళ రాఘవేంద్ర సహా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సౌమ్యామిశ్ర మాట్లాడుతూ విడుదలవుతున్న 213 ఖైదీలలో 205 మంది జీవిత ఖైదీలుండగా వారిలో 30 మంది >>2

## ఇక జగన్ కేసుల రోజువారీ విచారణ

### హైకోర్టు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై3:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జగన్‌పై ఉన్న కేసుల గురించి దాఖలైన పిటీషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. సిబిఐ కోర్టులో ఉన్న జగన్ కేసులను రోజువారీగా విచారించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జగన్ కేసులపై గతంలో హరిరామ జోగయ్య హైకోర్టులో పిటీషన్ వేశారు.దీనిపై వాదనలు వినిపించిన ప్రభుత్వ న్యాయవాది కోర్టులో దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. దీనిపై ఇప్పటికే ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తదుపరి విచారణను తెలంగాణ హైకోర్టు 3 వారాలకు వాయిదా వేసింది.

## జార్ఖండ్ సిఎం పీఠంపై మళ్లీ హేమంత్ సోరెన్!

### చంపై సోరెన్ రాజీనామాతో వడివడిగా పరిణామాలు



**రాంచి, జులై 3:** జార్ఖండ్‌లో శరవేగంగా జరుగుతున్న రాజకీయపరిణామాల నేపథ్యంలో మాజీ సీఎం హేమంత్‌సోరెన్ మళ్లీ జార్ఖండ్ సీఎంగా పగ్గాలు చేపట్టబోతున్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగా ప్రస్తుత సీఎం చంపై సోరెన్ ముఖ్యమంత్రిగా రాజీనామా లేఖను రాష్ట్రగవర్నర్ రాధాకృష్ణన్‌కు అందచేసారు. కేవలం ఐదునెలలు మాత్రమే ముఖ్యమంత్రిగా ఉన్న చంపైసోరెన్‌కు పార్టీపరంగా కీలక బాధ్యతలు ఇస్తారని అంచనా. హేమంత్‌సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్టుచేసిన రెండురోజుల తర్వాత అంటే ఫిబ్రవరి 2న ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. ఇపుడు సోరెన్‌కు బెయిల్ లభించడం, పైగా గండీ ఉప ఎన్నికలో సోరెన్ భార్య కల్పానాసోరెన్ విజయం సాధించడం వంటిపరిణామాలతో ముఖ్యమంత్రి మార్పు అనివార్యం అని ఖరాఖండిగా తేలిపోయింది. అందుకు అనుగుణంగానే చంపైసోరెన్ రాజీనామా ఇందుకు బలంచేకూర్చింది. తర్వాత శాసనసభా పక్ష నేతగా సోరెన్‌ను ఎన్నుకోవడం, తమను ప్రభుత్వం ఏర్పాటుచేసేందుకు ఆహ్వానించాలని హేమంత్‌సోరెన్ >>2

## విపక్ష నేతల ఫోన్లు కూడా ట్యాప్

### హైకోర్టుకు సంచలన విషయాలను వెల్లడించిన సిట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై3:** తెలంగాణ రాజకీయాలను షేక్ చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరికొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు పిటీషన్‌పై హైకోర్టు బుధవారం నాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా హైకోర్టులో దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో పోలీసులు సంచలన విషయాలను పేర్కొన్నారు. హైకోర్టు జడ్జీలు,ప్రముఖులు,రాజకీయ నేతలు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు తెలిపారు. ప్రతిపక్ష నేతల కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని పేర్కొన్నారు. ఈ కేసులో నలుగురు >>2



## రాహుల్‌కు అదనపు భద్రత

### హిందూత్వ వ్యాఖ్యలతో విపక్ష నేతకు దాడి హెచ్చరికలు

**న్యూఢిల్లీ,జులై 3:** ఇండియా కూటమి లోక్‌సభ పక్షనేత ఎంపి రాహుల్ గాంధీకి ఢిల్లీ పోలీసులు భద్రతను పెంచారు. కొన్ని హిందూత్వగ్రూపులనుంచి ఆయనపై దాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో పోలీసులు వెంటనే ఆయనకు భద్రతను పెంచారు. స్థానిక పోలీసులతోపాటు ఒక పారామిలిటరీ ప్లాటూన్‌ను రాహుల్‌గాంధీ నివాసం ముందు ఏర్పాటు చేసారు.కాషాయపార్టీపైనా, హిందూత్వంపై అనుచిత వ్యాఖ్యలుచేసారని రాహుల్‌పై కొన్ని హిందూ అతివాద సంస్థలు, నేతలు హెచ్చరికలుచేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాహుల్ గాంధీకి సిఆర్‌పీఎఫ్ సెక్యూరిటీ ఉన్న సంగతి తెలిసిందే. లోక్‌సభలో ప్రతిపక్ష నేత కావడం, ఇండియా కూటమి పక్ష నేతగా వ్యవహరిస్తుండటంతో ఆయన భద్రతను సమీక్షించిన ఢిల్లీ పోలీసులు అదనపు సిబ్బందినినియమించారు. ఒక పారామిలిటరీ బృందంతోపాటు ఢిల్లీ పోలీసుల బృందం కూడా ఆయన నివాసం వద్ద అదనంగా నియమించారు. కాగా రాహుల్ గాంధీ పార్లమెంటులో చేసినప్రసంగాలపై అధికారపక్షంనుంచి హిందూ సంఘాలు, ఆర్ఎస్ఎస్ వాదులనుంచి తీవ్ర అభ్యంతరాలువ్యక్తం అయ్యాయి. >>2





## పార్లమెంట్ కొత్త కేబినెట్ కమిటీలు

### కిషన్‌రెడ్డి, రామ్మోహన్ నాయుడుకు చోటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై3:** 2024 పార్లమెంట్ ఎన్నికల్లో సంపూర్ణ మెజారిటీ సాధించిన ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అనంతరం కూటమిలోని పలువురు ఎంపీలతో పాటు బిజెపి కీలక నేతలకు మోడీ 3.0 మంత్రివర్గంలో చోటు దక్కింది. ఇదిలా ఉంటే తాజాగా ఎన్డీయే ప్రభుత్వం పార్లమెంట్ కొత్త కేబినెట్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీల్లో మరోసారి తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంపీలకు చోటు కల్పించింది. అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ ది కేబినెట్‌లో ప్రధాని మోడీ, కేంద్ర హోం శాఖమంత్రి అమిత్‌షా ఉండగా, పార్లమెంటరీ, పొలిటికల్ ఆఫైర్స్ కమిటీలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుకి చోటు దక్కింది.అలాగే పొలిటికల్‌అఫైర్స్ కమిటీలో తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు అయిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి అవకాశం కల్పించారు.

### బక్కచిక్కిన భద్రాద్రికి

# ఏదీ దారి?

### ఐదు మండలాలు ఆంధ్రకు తరలింపుతో భవిష్యత్తు కోల్పోయిన భద్రాచలం

### పెరుగుతున్న సరిహద్దు సమస్యలకు సిఎంల భేటీలో పరిష్కారం లభించేనా?

### ఐదు గ్రామపంచాయతీలు తిరిగి వస్తాయా?



**భద్రాచలం, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన భద్రాచలం పుణ్యక్షేత్రం పోలవరం ముంపు విభజనతో ముక్కలైంది. భద్రాచలం పట్టణం మినహా భద్రాచలం రూరల్ అంతా ఆంధ్ర పరమైంది. అంతేకాకుండా భద్రాచలం నియోజకవర్గంలోఉన్న కూనవరం, వీ.ఆర్.పురం, చింతూరు మండలాలతో పాటు, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు పూర్తిగా ఆంధ్ర పరం అయ్యాయి. బూర్గంపహాడ్ మండలంలో కొంతభాగంకూడా ఆంధ్రలోకి వెళ్ళిపోయింది. ముంపు విభజనకు ముందు వేదపరిమళాలతో ప్రశాంతంగా ఉన్న భద్రాచలం మన్యం పోలవరం ఎఫెక్ట్‌తో రూపురేఖలే కోల్పోయింది. ప్రధానంగా భద్రాచలం పట్టణంలో స్థల సమస్య నెలకొని టెంపుల్ సిటీ ప్రగతి ప్రశ్నార్థకంగా >>2



ఢిల్లీలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం రాహుల్, ఖర్గేలతో కెకె. చిత్రంలో సిఎం రేవంత్, దీపాదాస్ మున్షి, కెసి వేణుగోపాల్

# చర్లపల్లి జైలు నుంచి 213 ఖైదీల విడుదల

>> మహిళలున్నారని, 8 మంది కొన్ని సంవత్సరాలు శిక్ష పడిన ఖైదీలున్నారని పేర్కొన్నారు. ఎందరో ఖైదీలు చదువుపై శ్రద్ధ పెట్టడం, వివిధ రకాల అంశాల గురించి తెలుసుకోవడం శుభపరిణామమనా న్నరు. విడుదల చేస్తున్న ప్రతీ ఖైదీకి జీవనోపాది కల్పించి మార్గదర్శకత్వం చేసి పంపుతున్నందుకు సంతోషంగా వుందని ఆమె తెలిపారు. ఫర్నీచర్ మేకింగ్‌తో పాటు, ఎ లక్ట్రికల్ వర్క్, డ్రైవింగ్, డిటిపి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ టైపింగ్, కార్పెంటర్ వర్క్, డిజైనింగ్ ఇన్ కార్పెంటరీ, స్టీల్ సామాన్లు తయారు చేయడం, నర్సరీ నిర్వహణ , టైలరింగ్, వ్యవసాయం వంటి ఎన్నో పనులలో శిక్షణ పొంది నైపుణ్యత సాధించారని ఆమె తెలిపారు. కొందరు మహిళా ఖైదీలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయ డమే కూడా వారి ఉపాధికి అండగా వుంటామని ఆమె అన్నారు. జైళ్ల శాఖ ఐజి అధికారి ఐజీ మురళీబాబు మాట్లాడుతూ, జైళ్ళంటే బంధిఖానాల్లా కాకుండా శిక్షణనిచ్చే విద్యాలయాలుగా మారిన తరుణమిదన్నారు. ఏళ్ళ తరబడి జైలు జీవితం గడిపిన ఖైదీలు కొత్త జీవితం మొదలు పెట్టి సన్మార్గంలో నడవడానికి పోలీసులు, జైలు అధి కారుల కృషి ఎంతో ఉందని కొనియాడారు. రచయిత ఆకెళ్ళ రాఘవేంద్ర మాట్లాడుతూ, సన్మార్గంలో పయనించబోయే ఖైదీలకు ప్రముఖ ఆంగ్ల రచయిత ఓ.హెన్రీ సూ ర్తిగా నిలుస్తాడని చెప్పారు. ఖైదీగా ఉన్న ఆయన రాసిన కథలు తెలుగులో సినిమాలుగా కూడా వచ్చాయని గుర్తు చేశారు. ఖైదీలు ధైర్యంగా జీవితంలో వృద్ధి చెందా లని ఆకాంక్షించారు. వారికి విద్యా బోధనలతో పాటు ఉపాదికల్పించిన పోలీసులనూ, జైలు అధికారులనూ కొనియాడారు. కాగా విడుదలవుతున్న ఖైదీల కోసం వచ్చిన వారి కుటుంబ సభ్యులతో జైలు ఆవరణలో పండగ వా తావరణం నెలకొంది. విడుదలైన వారిలో వరంగల్, ఖమ్మం, సంగారెడ్డి, నిజామాబాద్, నల్గొండ జిల్లాల నుం చి 121 మంది ఖైదీలతో పాటు చర్లపల్లి జైలు నుంచి 92 మంది ఖైదీలు వున్నారు. కాగా సంవత్సరాల తరబడి శిక్ష అనుభవించిన ఖైదీల్లో అక్షరాస్యత లేని వారికి వి ద్యాబోధనలు కల్పిస్తూ డిగ్రీ పట్టా పుచ్చుకునే స్థాయికి చేరు కునేలా పోలీసులు బాధ్యత తీసుకోవడంతో కార్యక్రమానికి వచ్చిన ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. సొంత ఊళ్ళకు వెళ్ళే ఖైదీలకు ఉచిత ట్రైన్, బస్సు టిక్కెట్లను తీసి పంపించారు. ప్రముఖుల ప్రసంగం తరువాత విడుదలైన ఖైదీలలో 60ఏళ్ళ వృద్ధురాలైన ఖైదీ శ్రీమతి రాజేశ్వరి, ఇతర వృద్ధ ఖైదీలు దాసరి మురళి, మున్నా కుమార్ ఉపాధ్యాయ్ తదితరులు వేదికపై మాట్లాడారు. తమకు సరైన మార్గదర్శకత్వ చూపించిన జైలు అధికారుల కు, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబీకులను, తల్లిదండ్రులను చూడబోతున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.

# విపక్ష నేతల ఫోన్లు కూడా ట్యాప్

>> పోలీస్ అధికారులను అరెస్ట్ చేశామని, ఈ నలుగురి ఇళ్లలో సోదాలు కూడా చేశామని వెల్లడించారు. మీడియాకు చెందిన ఓ యజమాని ఇంట్లో కూడా తనిఖీలు చేశామని అఫిడవిట్‌లో పొందుపర్చారు. పరారీలో ఉన్న ఓ పోలీసు అధికారి ఇంట్లో తనిఖీలు చేసి 42 వస్తువులకు సీజ్ చేశామని పేర్కొన్నారు. మార్చి 23న ఓ రిటైర్డ్ ఐజీ ఇంట్లో రైడ్స్ చేయగా, ఆయన ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయాడన్నారు.

ఆధారాలు దొరక్కుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాడన్నారు. ఎలక్షన్ కోడ్ సమయంలో ఎస్టీఎఫ్ సిబ్బందికి డబ్బు తరలింపు బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఈ కేసులో కీలక నిందితుడైన ప్రణీత్‌రావు టీమ్‌లోని 10 మంది స్టేట్‌మెంట్స్ రికార్డు చేశామని వెల్లడించారు. అట్లాస్ టూల్ సహాయంతో ప్రొఫైల్స్ మానిటర్ చేశారని పేర్కొన్నారు.

మూసీ నుంచి హార్ట్ డిస్కులు స్వాధీనం చేసుకున్నామని,కానీ ఆ హార్ట్ డిస్క్ శకలాల్లో ఎలాంటి డేటా గుర్తించలేదని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి మరికొందరు స్టేట్‌మెంట్స్ రికార్డ్ చేయాల్సి ఉందని కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కాగా, జడ్జీల ఫోన్లు కూడా పోలీసులు ట్యాప్ చేశారని మీడియాలో కథనాలు రావడంతో ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు సుమోటోగా తీసుకుని విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను కోర్టు ఆదేశించడంతో పోలీసులు తాజాగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. ఇందులో పైన పేర్కొన్న విషయాలను పోలీసులకు కోర్టుకు వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

# చంద్రబాబు రేపు హైదరాబాద్ రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై3:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఈనెల 5న తొలిసారి హైదరాబాద్‌కు టిడిపి అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రానున్నారు. దీంతో ఏపీ సిఎంకు పెద్ద ఎత్తున స్వాగతం చెప్పేందుకు తెలంగాణ టిడిపి శ్రేణులు సిద్ధమవుతున్నారు. ఈనెల 5న సాయంత్రం 4గంటలకు బేగంపేట విమానాశ్రయంలో చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలిట్‌బ్యూరో సభ్యుడు అర్వింద్‌కుమార్‌గౌడ్ తెలిపారు. బేగంపేట్ నుంచి ఎయిర్‌పోర్టు నుంచి జూబ్లీహిల్స్ నివాసం వరకు తెలంగాణ టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం,హైదరాబాద్ నగరంతో చంద్రబాబుకి ప్రత్యేక సంబంధం ఉందని, ఆయన చేసిన అభివృద్ధి ఇప్పటికీ కనిపిస్తోందని చెప్పారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘనస్వాగతం పలకాలని కార్యకర్తలు,నేతలను కోరారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 03/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:03/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- ND 816776
2nd Prize Rs.1000000/- 332567
3rd Prize Rs.7000/- 65444
4th Prize Rs.3500/-
12799 37378 47877 60619 85900
88030 88956 90788 94361 98654
5th Prize Rs.200/-
0098 1872 1904 2372 2962
3207 3614 3984 4142 9295
6th Prize Rs.100/-
0455 0971 3802 6234 7088
7244 8287 8310 9550 9684
7th Prize Rs.50/-
016 133 257 328 497
555 649 731 896 981
8st Prize Rs.100000/- 816776
9st Prize Rs. 50000/- 16776
10st Prize Rs. 30000/- 6776
11st Prize Rs. 1000/- 776
12st Prize Rs. 100/- 76
13st Prize Rs. 10/- 6

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SK 181408
2nd Prize Rs.1000000/- 661484
3rd Prize Rs.7000/- 98261
4th Prize Rs.3500/-
13539 17233 29005 29367 37147
56465 58743 60972 73114 84459
5th Prize Rs.200/-
0117 0425 1017 2389 2834
4545 4746 5229 6368 8382
6th Prize Rs.100/-
2099 2922 2970 3042 3823
4385 5375 6224 6786 9525
7th Prize Rs.50/-
052 193 212 399 443
538 663 759 846 962
8st Prize Rs.100000/- 181408
9st Prize Rs. 50000/- 81408
10st Prize Rs. 30000/- 1408
11st Prize Rs. 1000/- 408
12st Prize Rs. 100/- 08
13st Prize Rs. 10/- 8

DrawDate on:03/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- LC 852474
2nd Prize Rs.1000000/- 856536
3rd Prize Rs.7000/- 42777
4th Prize Rs.3500/-
02403 14032 16200 40020 70461
73115 78072 92307 94991 98033
5th Prize Rs.200/-
0357 0786 2005 4138 5942
6314 6624 8671 8901 9265
6th Prize Rs.100/-
1908 2297 3011 3250 5025
7672 7790 8176 8698 8985
7th Prize Rs.50/-
038 167 287 320 458
530 697 719 895 916
8st Prize Rs.100000/- 852474
9st Prize Rs. 50000/- 52474
10st Prize Rs. 30000/- 2474
11st Prize Rs. 1000/- 474
12st Prize Rs. 100/- 74
13st Prize Rs. 10/- 4

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- RK 232986
2nd Prize Rs.1000000/- 789859
3rd Prize Rs.7000/- 15722
4th Prize Rs.3500/-
04069 04287 22279 32915 42796
55763 64492 68100 87396 90405
5th Prize Rs.200/-
0240 1135 3434 4455 4613
6054 6783 7131 7445 8411
6th Prize Rs.100/-
0210 2059 2683 2689 2888
4533 4911 5797 8895 9033
7th Prize Rs.50/-
082 190 255 363 447
502 606 704 838 930
8st Prize Rs.100000/- 232986
9st Prize Rs. 50000/- 32986
10st Prize Rs. 30000/- 2986
11st Prize Rs. 1000/- 986
12st Prize Rs. 100/- 86
13st Prize Rs. 10/- 6

DrawDate on:03/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- EB 049122
2nd Prize Rs.1000000/- 157303
3rd Prize Rs.7000/- 13540
4th Prize Rs.3500/-
04624 07783 13509 19790 48712
49286 62040 70768 95964 98849
5th Prize Rs.200/-
0205 0680 0898 0991 1002
2006 3060 7530 9529 9568
6th Prize Rs.100/-
0210 1013 1062 4371 4380
4681 5138 7667 7922 8391
7th Prize Rs.50/-
028 115 212 363 456
571 640 721 828 976
8st Prize Rs.100000/- 049122
9st Prize Rs. 50000/- 49122
10st Prize Rs. 30000/- 9122
11st Prize Rs. 1000/- 122
12st Prize Rs. 100/- 22
13st Prize Rs. 10/- 2

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- DB 691286
2nd Prize Rs.1000000/- 642860
3rd Prize Rs.7000/- 47861
4th Prize Rs.3500/-
01238 06448 09268 25447 29997
54767 63852 80459 81054 99607
5th Prize Rs.200/-
1831 1981 4115 5559 5606
6295 8641 8746 9096 9733
6th Prize Rs.100/-
0348 0996 1031 1586 2185
3005 3195 5290 6709 7602
7th Prize Rs.50/-
057 166 285 391 407
583 615 716 801 963
8st Prize Rs.100000/- 691286
9st Prize Rs. 50000/- 91286
10st Prize Rs. 30000/- 1286
11st Prize Rs. 1000/- 286
12st Prize Rs. 100/- 86
13st Prize Rs. 10/- 6

## THE GOVERNMENT OF BODOLAND
Results of 03/07/2024
M.R.P. ₹.2/-
DrawDate on:03/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 884478
2nd Prize Rs.7000/- 13355
3rd Prize Rs.3500/-
03089 10667 16209 36942 69613
76694 83999 84269 86602 99414
4th Prize Rs.200/-
1535 5011 5079 5713 7073
7474 7841 9129 9523 9894
5th Prize Rs.100/-
2970 3115 5204 5734 6291
6377 6551 7129 7283 9561
6th Prize Rs.50/-
022 198 279 369 409
534 625 778 837 969

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 112880
2nd Prize Rs.7000/- 53330
3rd Prize Rs.3500/-
02327 03811 15877 18672 36028
46717 52834 77775 96906 97224
4th Prize Rs.200/-
1530 2683 3201 3212 5522
6378 7713 7794 8659 9799
5th Prize Rs.100/-
0682 0769 0829 2754 3583
5707 5829 7485 8125 8202
6th Prize Rs.50/-
087 134 279 397 473
524 613 773 863 990

DrawDate on:03/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 957937
2nd Prize Rs.7000/- 48919
3rd Prize Rs.3500/-
12684 16052 21248 26811 34838
44836 72173 74244 86636 99105
4th Prize Rs.200/-
1765 2209 3055 4038 4081
4779 4966 5491 8309 8937
5th Prize Rs.100/-
0189 1374 1467 3087 3476
4060 4937 5434 7102 7894
6th Prize Rs.50/-
034 116 285 323 419
552 618 716 822 967

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 364443
2nd Prize Rs.7000/- 52462
3rd Prize Rs.3500/-
00445 03105 11127 12576 47320
52733 62084 63225 86649 99350
4th Prize Rs.200/-
0791 1558 3464 6217 6505
6517 8237 8368 8802 9774
5th Prize Rs.100/-
1532 1723 1741 2857 3018
5927 6642 7770 7833 9864
6th Prize Rs.50/-
044 158 231 395 434
534 674 740 814 970

DrawDate on:03/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 546934
2nd Prize Rs.7000/- 81944
3rd Prize Rs.3500/-
13680 24548 35133 35696 46223
57494 68758 79157 92560 92776
4th Prize Rs.200/-
0467 0539 1702 1896 2899
4248 6261 6385 7588 8787
5th Prize Rs.100/-
1119 1188 2486 2572 3057
4561 5194 7635 8512 9907
6th Prize Rs.50/-
018 143 289 361 469
569 678 792 878 914

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 256221
2nd Prize Rs.7000/- 89965
3rd Prize Rs.3500/-
12514 12879 23314 34781 45389
45710 56554 67287 78607 91981
4th Prize Rs.200/-
0445 0624 1506 1596 4849
5312 5973 6829 8630 9500
5th Prize Rs.100/-
2259 2284 2512 4192 4615
4709 5812 7308 7392 9357
6th Prize Rs.50/-
098 109 206 393 498
545 629 727 813 980

# ఉద్యోగుల బదలీలకు పచ్చజెండా

>> స్థానాల్లోకి బదిలీ చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాల్లో వెల్లడించింది. వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఉద్యోగుల ఆప్షన్లను స్వీకరించి బదిలీలు చేయనున్నారు. ఈ నెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకూ ఉద్యోగ సంఘాలతో చర్చించి ఖాళీలు,కచ్చితంగా బదిలీ చేయాల్సిన ఉద్యోగుల వివరాలను వెల్లడిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విభాగాల్లో బదిలీలకు అవకాశం ఉన్న ఖాళీలు, బదిలీ చేయాల్సిన ఉద్యోగుల వివరాలను తెలియజేస్తారు. ఇక ఈ బదిలీలకు సంబంధించి ఈ నెల 9వ తేదీ నుండి 12వ తేదీ వరకూ ఉద్యోగుల నుండి ఆప్షన్లు స్వీకరిస్తారు. తదుపరి ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకూ ఉద్యోగుల బదిలీలకై వచ్చిన దరఖాస్తులను పరిశీలించే కార్యక్రమం జరుగనుంది. 19, 20 తేదీల్లో ఉద్యోగుల బదిలీల ఉత్తర్వులను జారీ చేస్తారు. కాగా కౌన్సిలింగ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలను నిర్వహించనుంది. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే, జులై 21 నుంచి ఉద్యోగుల సాధారణ బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు పేర్కొన్నారు.

# సిఎం పీఠంపై మళ్లీ హేమంత్ సోరెన్!

>> గవర్నర్‌ను కలిసి లేఖ ఇవ్వనున్నట్లుకూడా పార్టీనేతలు చెపుతున్నారు. ఇదిలా ఉంటే ఇండియా కూటమి సమావేశం రాంచిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగింది. కూటమి భాగస్వాములు కూడా ఇప్పటికే ఏకాభిప్రాయానికి వచ్చారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు అవసరం ఏర్పడిందని నాయకులు అభిప్రాయపడ్డారు. జార్ఖండ్ సీఎంగా మూడోసారి హేమంత్‌సోరెన్ పదవీబాధ్యతలు చేపడుతున్నారు. ఇప్పటి వరకూ సీఎంగా ఉన్న చంపైసోరెన్‌కు యుపిఎ కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్‌గాను, జెఎంఎం వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగిస్తారని తెలుస్తోంది. ఇండియా కూటమి ఎమ్మెల్యేలు గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌ను కలిసి చర్చలుజరుపుతారని తెలుస్తోంది.

చంపైసోరెన్ తన రాజీనామా అందచేస్తారని, వెనువెంటనే హేమంత్‌సోరెన్ ప్రభుత్వ ఏర్పాటుకుతమను ఆహ్వానించాలని కోరతారని పార్టీ వర్గాలు తెలిపాయి.ఇండికూటమి, జెఎంఎం శాసనసభాపక్ష సమావేశంలో హేమంత్‌సోరెన్‌ను మళ్లీ నాయకుడిగా ఎన్నుకుంటారు. జైలునుంచి బెయిల్‌పై వచ్చిన తర్వాత జార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ అన్ని పార్టీల ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు సోరెన్ కూడా ఇదే తరహా సమావేశం ఆయన అరెస్టుకు ముందు నిర్వహించారు. ఆనాటి సమావేశంలో ఆయన సతీమణి కల్పనాసోరెన్‌ను జార్ఖండ్‌ముఖ్యమంత్రిగా ఎంపికచేసేందుకు అవసరమైన సంతకాలన్నింటినీ కూడా తీసుకున్నారు. జైలు నుంచి వచ్చినతర్వాతకూడా కల్పానాసోరెన్ సీఎం అవుతారని కొట్టిపారవేయలేని పరిస్థితులు కూడా ఇపుడున్నాయి. అయితే రాష్ట్రంలో నాయకత్వ మార్పు మాత్రం అనివార్యమని తెలుస్తోంది. ఈనెల 2,3 తేదీల్లోసీఎం చంపైసోరెన్ కార్యక్రమాలు దుంకా, రాంచీల్లో ఉన్నాయి. వాటిని రద్దుచేసుకున్నారు. వాతావరణం మారడంతో దుంకా కార్యక్రమంరద్దుచేసారని, హేమంత్‌సోరెన్ సోదరుడు మంత్రి బసంత్‌సోరెన్ సమక్షంలోనే కార్యక్రమాన్ని క్లుప్తంగా ముగించినట్లు తెలుస్తోంది. అయితే జెఎంఎం అధికారప్రతినిధి మనోజ్ పాండే మాత్రం రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఈ సమావేశం జరిగిందని, ప్రస్తుత రాజకీయ వాతావరణంలో జెఎంఎం మిత్రపక్షాలతో కలిసి సంప్రదింపులు జరపా ల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఐదునెలల తర్వాత హేమంత్‌సోరెన్ విడుదలయినందున ఈసమావేశం నిర్వహించాల్సి వచ్చిందని చెపుతున్నారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జార్ఖండ్ ఇన్‌ఛార్జి గులామ్ అహ్మద్ మీర్ అంతకుముందు కల్పనా సోరెన్‌ను సిఎం కావచ్చన్న సంకేతాలు వదిలారు. బిజెపి రాజకీయ నేతలపై దిగుతున్న కక్షలు, కుట్రలకు భారీ మూల్యమే చెల్లిస్తుందని చెపుత గిరిధ్ ఎమ్మెల్యే సుదివ్యకుమార్‌సోను మాట్లాడుతూ గండీ ఉప ఎన్నికలో మీరు ఎన్నుకునేది కేవలం ఎమ్మెల్యేను కాదని, ముఖ్యమంత్రికి సమానమైన నేతను ఎన్నుకుంటున్నారని తెలిపారు. ఇపుడు అందరికళ్లు హేమంత్‌సోరెన్ ఎప్పుడుప్రమాణస్వీకారంచేస్తారన్న అంశంపైనే విస్తృత స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి.

# బక్కచిక్కిన భద్రాద్రికి ఏదీ దారి?

>> మారింది. భద్రాచలం మండలానికి చెందిన యటపాక,కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల తదితర గ్రామపంచాయతీలనైనా తెలంగాణలో కలపాలని చాలా కాలంగా డిమాండ్ ఉంది. ఆనాడు అనవసరంగా ఈ ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రాలో కలిపేశారని, దాంతో సరిహద్దు సమస్యలు ఏర్పడుతున్నాయని వీటినైనా తెలంగాణలో కలిపితే బాగుంటుందని అందరూ ఆందోళన చేశారు. స్థానిక ప్రజలు సైతం తెలంగాణలోనే కలపాలనే నినాదాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించారు. గత పదేండ్లుగా ఈ సమస్య పరిష్కారం కాలేదు. ఆనాటి తెలంగాణ సీఎం కేసిఆర్, ఆంధ్ర సీఎం జగన్ ఈ విషయంలో ఎటువంటి సంప్రదింపులు చేపట్టలేదు. దీంతో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డీఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదు. కానీ ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో మళ్ళీ ఈ ఐదు గ్రామపంచాయతీల వ్యవహారం తెరపైకి వచ్చింది. ఈ నెల 6వ తేదీన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆంధ్ర సీఎం చంద్రబాబు ముంపు విభజన సమస్యలపై హైద్రాబాద్ వేదికగా భేటీ అవ్వనున్న నేపథ్యంలో ఈ ఐదు గ్రామపంచాయతీల సంగతి చర్చనీయాంశంగా మారే అవకాశం ఉందని జోరుగా ప్రచారం సాగుతుంది. ఇరువురు సీఎంల మధ్య సయోధ్య ఉన్న నేపథ్యంలో తప్పకుండా ఈ సమస్య ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు.


అయితే ఆంధ్ర సీఎం చంద్రబాబు ఏ మేరకు దీనిపై స్పందిస్తారో ఉత్కంఠ నెలకొంది. ముంపు విభజన నేపథ్యంలో ఏడు మండలాలను ఆంధ్రలో కలపాలని తానే కోరినట్లు ఇటీవల సీఎం చంద్రబాబు ఓ సమావేశం సందర్భంగా తన గత విషయాలను బయట పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణకు ఇచ్చేందుకు చంద్రబాబు ఒప్పుకుంటారా అన్నది వేచిచూడాల్సిందే. తమ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే ఈ ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలుపుతామని ఇటీవల పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే విషయాన్ని మ్యానిఫెస్టోలో చేర్చడం జరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా అనుకూలంగా ఉన్న క్రమంలో ఈ ఐదు గ్రామపంచాయతీలపై సీఎం రేవంత్‌రెడ్డి పట్టుపట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదిలా ఉండగా అసలు ఈ ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణలోకి తీసుకుని వస్తారా ...? లేక భద్రాచలాన్నే ఆంధ్రలో కలపమని అడుగుతారా అన్నది సర్వత్రా చర్చనీయాంశం అయింది. ఇదే జరిగితే తరతరాల భద్రగిరి చరిత్ర కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు. ఆంధ్ర సీఎం ఈ సాహసానికి ఒడిగడతారా అన్నది ప్రశ్నార్థకంగానే మారింది.

**భద్రాద్రి భవితవ్యంపై సర్వత్రా ఉత్కంఠ**

భద్రాచలం భవితవ్యం ఈ ఐదు గ్రామపంచాయతీలపైనే ఆధారపడి ఉంది. భద్రాద్రి రామున్ని తెలంగాణ దేవుడిగా ఆరాధిస్తారు. రామాలయం తెలంగాణ భద్రాచలంలో ఉంటే రాముని భూములు సమీప ఆంధ్రలోని పురుషోత్తపట్నంలో దాదాపు 1000 ఎకరాల పైగానే ఉన్నాయి. దీంతో అనేక సమస్యలు తరుచూ ఇరు రాష్ట్రాల మధ్య ఉత్పన్నం అవుతున్నాయి. ఇదిలా ఉంటే భద్రాచలం పట్టణంలో తీవ్ర భూ సమస్యల నెలకొంది. భూ కొరత వల్ల టెంపుల్ సిటీని అభివృద్ధి చేయడానికి అనేక ఇక్కట్లు ఏర్పడుతున్నాయి. గతంలో నాటి సీఎం కేసిఆర్ ఈ పుణ్యక్షేత్ర ప్రగతికి రూ.100 కోట్లు ప్రకటించారు. స్థల సమస్య అనే కారణంతో ఆ హామీ ఆనాడు అటకెక్కింది. కేంద్రం కూడా ఈ ప్రాంతం అభివృద్ధికు పాటుపడుతున్నామని చెప్పుకుంటూ వచ్చింది కానీ ముందడుగు వేయలేదు. జిల్లాల పునర్విభజన సందర్భంగా భద్రాచలాన్ని జిల్లా చేస్తారని తొలుత భావించినప్పటికి స్థల సమస్య కారణంగా అది కూడా సాధ్యం కాలేదు. ఈ క్రమంలో ఈ ఐదు గ్రామపంచయతీలు భద్రాచలంలో కలిస్తే భూ సమస్య పోయి పుణ్యక్షేత్రం భద్రాద్రి అభివృద్ధి బాట పట్టే అవకాశం ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆరాధ్య దైవంగా ఉన్న భద్రాద్రి రాముని సన్నిధిని అభివృద్ధి పరచాలంటే ఈ ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణకు తక్షణమే తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉంది. రామ భక్తులు కూడా ఇదే కోరుకుంటున్నారు. శనివారం తెలంగాణ, ఆంధ్ర సీఎంలు భేటీ కానున్న నేపథ్యంలో ఈ ఐదు గ్రామపంచాయతీలకు సంబంధించి సానుకూల నిర్ణయం వెలువడాలని రామభక్తులు అత్యంత ఆశగా ఎదురుచూస్తున్నారు.

# లిక్కర్ స్కాం.. కవిత రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత జుడిషియల్ రిమాండును సిబిఐ ప్రత్యేక కోర్టు మ రోసారి పొడిగించింది. కవిత రిమాండు బుధవారంతో ముగియడంతో వర్చువల్ ద్వారా ఆమెను జైలు అధికారులు కోర్టులో హా జరు పరిచారు. ఈ కేసును విచారించిన సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి బవేజ కవిత రిమాండును ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించారు. గత మార్చి నెల 15వ తేదీన కవిత అరెస్టవడం తెలిసిం దే. అప్పటి నుంచి ఆమె జైల్లోనే వుండడం విదితమే. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను సిబిఐ ప్రత్యేక కోర్టుతో పాటు ఢిల్లీ హైకోర్టు కూడా డిస్మిస్ చేయడం గమ నార్హం. ఈ నేపథ్యంలో కవిత తరపు న్యాయవాదులు బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారు. వారం పది రోజుల్లో సుప్రీం కోర్టులో కవిత తర పున బెయిల్ పిటిషన్లు దాఖలయ్యే వీలుంది.



రాజ్యసభ సమావేశాల అనంతరం పార్లమెంటులో సమావేశమైన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి జెపి నడ్డా

## వారం - వర్జ్యం

తేది : 04-06-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి తె.5.54, చతుర్దశి తె.4.58
మృగశిర రా.3.54
వర్జ్యం 9.40-11.15
దు.ము.ఉ.10.08-11.01
2) మ.3.24-4.17
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** పనులు నత్తనడకన సాగుతాయి, ఇంటా బయటా చికాకులు ఎదురైనా అధిగమిస్తారు.

**వృషభం :** పనులు సాఫీగా సాగుతాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పొందుతారు.

**మిథునం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** శ్రమకు తగిన ఫలితం కష్టమే. పనుల్లో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**సింహం :** పనుల్లో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ఇంటాబయట ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**తుల:**కుటుంబంలో ఏర్పడిన చికాకులు తొలగుతాయి. క్రయ విక్రయాల్లో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. కొత్త వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** ఇంటాబయటా ఏర్పడిన చికాకులు తొలగుతాయి. పనులు నిదానంగా సాగుతాయి.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వస్తు, వస్త్రాలు కొనుగోలు.

**కుంభం :** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వాహనాలు, గృహాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** అనుకోని ప్రయాణాలు చేస్తారు. బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారించుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'చేయి' పట్టుకున్న కేశవరావు

>> మీ రాకను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోగతంలో కెసిఆర్ ప్రభంజనం మొదలుకాగానే కాంగ్రెస్‌ను వదలి టిఆర్ఎస్‌లోకి వలసవెళ్ళినారు. బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్‌గా కేశవరావు పనిచేశారు.కెసిఆర్‌కు అత్యంత సన్నిహితంగా ఉంటూ సలహాలు ఇస్తూ పార్టీలో కీలక భూమిక పోషించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకాగానే సిఎం రేవంత్‌రెడ్డితో భేటి తాను పార్టీ వీడుతున్నట్లు సమాచారం ఇచ్చారు. అనంతరం తన కూతురు హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మిని కాంగ్రెస్‌లోకి పంపించారు. ఇప్పుడు తాజాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన నేపథ్యంలో ఏఐసిసి నేతల సమక్షంలో కెకె కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

# రాహుల్‌కు అదనపు భద్రత

>> ఆయనకు వ్యతిరేకంగా బానయనర్లు, పోస్టర్లు వెలిసే అవకాశం ఉందని తేలింది. ఒక్కో ప్లాటూన్‌లో 16 నుంచి 18 మంది పోలీసులు, పారామిలిటరీ సిబ్బంది ఉంటారు. తుగ్లక్‌రోడ్ పోలీస్ స్టేషన్‌పరిధిలో ఎనిమిది నుంచి 20 మంది అదనపు పోలీసులను ఏర్పాటుచేసారు. న్యూఢిల్లీ సరిహద్దులను మూసివేసి క్షుణ్ణంగా తనిఖీలుచేసిన తర్వాతనే అనుమతిస్తూ పెట్రోలింగ్‌ను కూడాపెంచారు. న్యూఢిల్లీ జిల్లా పోలీస్ డిప్యూటి కమిషనర్ దేవేష్ మహాలా జిల్లాలోని అందరు ఎసిపిలు, పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జిలకు భద్రతను పెంచాలని ఆదేశాలిచ్చారు. అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో నిఘా వ్యవస్థను పటిష్టంచేయాలని, హిందూసంస్థలపై నిఘా పెట్టడమే కాకుండా భవిష్యత్ కార్యక్రమాలను ఆరాతీయాలని ఆదేశించారు. రాహుల్‌నివాసం వద్ద ఇతర ప్రాంతాల్లో ఎక్కడా పోస్టులు, బ్యానర్లు రానీయకుండా చూడాలని డిసిపి ఆదేశించినట్లు కాంగ్రెస్‌నేతలు చెపుతున్నారు.

# సిరిసిల్లలో మరో నేతకార్మికుని ఆత్మహత్య

## చేనేత రంగాన్ని ఆదుకోవాలని మాజీ మంత్రి కెటిఆర్ వినతి

**సిరిసిల్ల బ్యూరో, జులై 3, ప్రభాతవార్త:** ఇటీవల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకోవడంతో వరుసగా కార్మికులు ఆత్మహత్యల బారిన పడుతున్నారు. తాజాగా పవర్‌లూం అనుబంధ సైజింగ్ కార్మికుడు పల్లె యాదగిరి (48) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బివై నగర్‌కు చెందిన యాదగిరి సైజింగ్ కార్మికునిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిం చుకుంటున్నాడు. గత ఆరు మాసాలుగా పని లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పెరగడంతో దిక్కుతోచని స్థితిలో ఇంటిముందు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతునికి భార్య మంజుల, ఇద్దరు కుమార్తెలు. కాగా ఒకరికి వివాహంఅయింది.డిగ్రీచదువుతున్న మరో కూతురు నిహరిక ఉంది. ఈ సం ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



పల్లె యాదగిరి (ఫైల్)

కాంగ్రెస్ పరిపాలన వైఫల్యంతో సిరిసిల్లలో మరో కార్మికుడు బలయ్యాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కల్వకుంట్ల తారకరామరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదని ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు. ఆత్మహత్య చేసుకున్న యాదగిరి కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

# మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఇళ్లు, ఆఫీసులో కోల్‌కతా పోలీసుల సోదాలు

**పంజగుట్ట,జులై 3, ప్రభాతవార్త:** మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఇంట్లో కోల్‌కతా పోలీసులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఆయనకు చెందిన మధుకాన్ గ్రూప్స్‌పై2022లో కోల్‌కతా లోని బౌనగర్‌లో ఛీటింగ్ కేసు నమోదవ్వగా , తాజాగా ఈ అంశంపై చేపట్టిన సోదాలు కలకలం రేపాయి. జూబ్లీహిల్స్‌లోని మధుకాన్ కార్యాలయంలోనూ, నివాసం లోనూ సోదాలు నిర్వహిస్తున్నారు.కాగా 2022లో నామా నాగేశ్వర రావుకు చెందిన ఇళ్లు,కంపెనీల్లో ఈడీ సోదాలు చేసింది.రాంచీ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రాజెక్ట్‌కు సంబంధించి పలు డాక్యుమెంట్‌లను స్వాధీనం చేసుకున్నారు,ఈ కేసులో 73 కోట్లకు పైగా ఈడీ జప్తుచేసింది. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్‌లోని మధుకాన్ కంపెనీని ఎటాచ్ చేసిన విషయం విదితమే.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత పిటీషన్ విచారణ వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై3:** బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న న్యాయ స్థానం విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఎమ్మె ల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి,తెల్లం వెంకట్రావు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఆ ముగ్గురునీ అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానందగౌడ్, హుజురాబాద్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి కొద్ది రోజుల క్రితం వేర్వేరుగా పిటీషన్లు దాఖలు చేశారు. ఈ విషయంలో అసెంబ్లీస్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని పిటీషనర్ల తరఫున న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు.అనర్హత ఫిర్యాదులపై మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నప్పటికీ వాటిని పరి గణలోకి తీసుకోవడం లేదని పిటీషన్‌లో పేర్కొ న్నారు. ఈ నేపథ్యంలో బుధవారం విచారణ జరిపిన హైకోర్టు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

# ఎఇఇ పరీక్షకు ఎంపికైన జాబితాను వెంటనే విడుదల చేయాలి

## టిజిపిఎస్‌సి చైర్మన్ మహేందర్‌రెడ్డికి ఫోన్ చేసిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై3:** గత ప్రభుత్వంలో సివిల్ విభాగంలో,ఎఈఈ పరీక్షకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు డిమాండ్ చేశారు. ఎఈఈ సివిల్ విభాగ పరీక్షకు 1180 పోస్టులకు సంబంధించిన అభ్యర్థుల ఎంపిక జాబితాను ప్రకటించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. దాదాపు 22 నెలల కిందటే ఈ పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలై, ఎగ్జామ్,సర్టిఫికేట్ వెరిఫికేషన్ కూడా గతేడాది సెప్టెంబర్ నాటికే పూర్తయిందని,అభ్యర్థుల తుది జాబితా విడుదల చేయాల్సి ఉండగా ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిందని వివరించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఈ తుది జాబితాను విడుదల చేయటం లేదన్నారు. దీంతో అభ్యర్థులు తీవ్ర గందరగోళంలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే ఈ జాబితా ప్రకటించాలని మాజీ మంత్రి కెటిఆర్ కోరారు.ఈ పరీక్ష రాసిన అభ్యర్థులు కెటిఆర్‌ను హైదరాబాద్ నందినగర్‌లోని ఆయన ఇంట్లో కలిశారు. ఈ జాబితాను వెంటనే ప్రకటించేలా ప్రభుత్వంపైనే ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కెటిఆర్ వారికి భరోసా ఇచ్చారు. వెంటనే టిజిపి ఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డికి ఫోన్‌చేసి మాట్లాడారు. తక్షణమే ఎంపికైన అభ్యర్థుల జాబితాను విడుదల చేయాలని కోరారు.




బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కోదండరాం, విమలక్క తదితరులు

# బొగ్గుల గనుల వేలం నుంచి తెలంగాణ బ్లాక్‌లను తొలగించాలి

## టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్

**హైదరాబాద్, జులై 3,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం చేపట్టే బొగ్గు గనుల వేలం నుంచి తెలంగాణ బ్లాక్‌ను తొలగించాలని టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కోదండరాం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 2015లో మైనింగ్ పాలసీని తెచ్చిందని అందులో భాగంగా బొగ్గుబ్లాకులను వేలంలోకి తీసుకొచ్చిందని వాటిని ప్రైవేట్ సంస్థలకు కట్టబెడడుతుందన్నారు. ఇప్పటికే దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను దారాదత్తం చేస్తున్న కేంద్రం సహజవనరులుగా ఉన్న బొగ్గును ప్రైవేట్‌పరం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఒకవైపు సింగరేణిని ప్రైవేట్‌కు ఇవ్వమని చెబుతూనే వేలం పాటల్లో ప్రైవేట్‌కు ఇవ్వడమేంటని ప్రశ్నించారు. వేదిక కన్వీనర్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన ఈపాలసీ వల్ల సింగరేణి బొగ్గు నిక్షేపాలు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న బొగ్గునిక్షేపాలను సింగరేణికే కేటాయించాలని,ఓపెన్ కాస్ట్ పేరుతో జరుగుతున్న భూముల విధ్వంసాన్ని అడ్డుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వం దీనిపై స్పందించకుంటే ఈనెల 10నుంచి 27వరకు సింగరేణి జిఎం ఆఫీసుల ముందు ధర్నాలు, 29న కొత్తగూడెంలోని ప్రధాన కార్యాలయం వద్ద నిరాహారదీక్ష, ఆగస్టు మొదటివారంలో ఇందిరాపార్క్ వద్ద దీక్ష చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఈసమావేశంలో ప్రొఫెసర్ హరగోపాల్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, విమలక్క, తదితరులు పాల్గొన్నారు.

# యువతిపై అత్యాచార యత్నం

## ఉప్పల్‌లో జీరో ఎఫ్ఐఆర్

## మియాపూర్‌లో కేసు నమోదు

**శేరిలింగంపల్లి, జులై 3 ప్రభాతవార్త:** మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ఎన్ని చట్టాలను తీసుకు వచ్చినా, పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నా.. ఇంకా సభ్య సమాజంలో దారుణాలు జరుగుతునే ఉన్నాయి. తాజాగా మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. ఓ యువతిపై రియల్ ఎస్టేట్ సేల్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్స్ ఇద్దరు అత్యాచార యత్నానికి పాల్పడ్డారు.సంఘటనకు సంబందించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉద్యోగం కోసం కడప నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఓ యువతి ఉప్పల్‌లో నివాస ముంటుంది. మియాపూర్‌లోని ఓ రియల్ ఎస్టేట్ కంపెనీలో సేల్స్ ట్రైనీగా పనిచేస్తుంది. అదే కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లుగా పనిచేస్తున్న సంగారెడ్డి, జనార్థన్‌లు యువతికి సైట్ చూపిస్తామంటూ కారులో తీసుకువెళ్లారు. సైట్‌కు వెళ్లిన తరువాత అక్కడ సంగారెడ్డి, జనార్థన్‌లు యువతిపై అత్యాచారానికి యత్నించారు. వారి బారి నుంచి తప్పించుకున్న యువతి ఉప్పల్ పోలీసులను ఆశ్రయించింది. జీరో ఎఫ్ఐఆర్ కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు అక్కడి నుంచి మియాపూర్‌కు కేసు బదిలీ చేశారు. సీఐ దుర్గ రామలింగ ప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# మధ్యప్రదేశ్‌లో రోజుకు 31 మంది మహిళలు అదృశ్యం

## మూడేళ్లలో 31 వేలమంది ఆచూకీ గల్లంతు

**భోపాల్, జులై 3:** దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే మధ్యప్రదేశ్‌లో ఎక్కువ మంది మహిళలు అదృశ్యం అయినట్లు గణాంకాలే చెపుతున్నాయి. గడచిన మూడేళ్లలో అంటే 2021 నుంచి 2024 మధ్యకాలంలో 31వేల మంది మహిళలు, బాలికలు మిస్ అయ్యారని అధికారులే అంగీకరించారు. ముఖ్యంగా 28,857 మంది మహిళలు, 2944 మంది బాలికలు అదృశ్యం అయ్యారని తేలింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే మాజీ హోంమంత్రి బాలా బచ్చన్ అడిగిన ప్రశ్నకు అసెంబ్లీలోనే ఈ వివరాలు వెల్లడి అయ్యాయి. మధ్యప్రదేశ్‌లో సగటున రోజుకు 28 మంది మహిళలు, ముగ్గురు



బాలికలు అదృశ్యం అవుతున్నట్లు ఈ డేటానుంచి స్పష్టం అవుతోంది. ఇంతమంది అదృశ్యం అవుతున్నా అధికారికంగా కేవలం 724 మంది మాత్రమే మిస్ అయినట్లు కేసులు నమోదయ్యాయి. ఉజ్జయిన్‌లో 676మంది మహిళలు గడచిన 34 నెలలనుంచి కనిపించడంలేదని ఫిర్యాదులు అందాయి. అయినా కూడా ఒక్కకేసు కూడా నమోదుకాలేదు. సాగర్ జిల్లాలో అత్యధికంగా బాలికలు మిస్ అయినట్లు తేలింది. మొత్తం 245 మంది వరకూ ఫిర్యాదులు చేసారు. ఇండోర్‌లో 2384 మంది మహిళలు అదృశ్యం అయ్యారు. ఇండోర్‌లోనే అత్యధికంగా మహిళల ఆచూకీ గల్లం తయినట్లు బాలా బచ్చన్ తెలిపారు. నెలరోజు లుగా ఒక్క ఇండోర్‌లోనే 479 మంది మహిళలు మిస్ అయితే కేవలం 15 కేసులు మాత్రమే నమోదయినట్లు తేలింది. అయితే 2019నుంచి 2021 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 13.13 లక్షలమంది బాలికలు, మహిళలు కనిపించకుండా పోయారు. వీరిలో 1,98,414మందితో బిజెపి పాలిత రాష్ట్రమైన మధ్యప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచింది. పశ్చిమబెంగాల్‌లో1,93,511, మహారాష్ట్రలో 1,91,433, ఒడిశాలో 86,871, ఛత్తీస్‌గడ్‌లో 59,933 మంది మహిళలు బాలికలుఅదృశ్యం అయినట్లు అధికారిక గణాంకాలే చెపుతున్నాయి. రోజుకు 31 మంది వరకూ బాలికలు, మహిళలు అదృశ్యం అవుతుంటే అసలు రాష్ట్రంలో శాంతిభద్రతలు అమ లవుతున్నాయా లేకపోలీసులు చోద్యం చూస్తున్నారా అనివిపక్షాలు మండిపడుతున్నాయి. అధికారులు మాత్రం కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధాలే ఈ కిడ్నాప్‌లు, మిస్సింగ్‌లకు కారణమవుతున్నట్లు, తమవద్దకు వచ్చిన ఫిర్యాదులన్నింటినీ నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొంటుండటం గమనార్హం.

# 6న ప్రజాభవన్‌లో తెలుగు సిఎంల చర్యలకు ఏర్పాట్లు

## పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సీఎస్ శాంతికుమారి

**బేగంపేట జులై 3,ప్రభాతవార్త:** ఈ నెల 6వ తేదీన తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ లోని ప్రజా భవన్‌లో భేటీ కానున్న నేపథ్యంలో సమావేశ ఏర్పాట్లను తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివిధ విభాగాల అధికారులు ప్రజాభవన్‌ను సందర్శించారు. ఏర్పాట్లు సజావుగా చేయాలని ఆయా విభాగాల అధికారులకు సూచనలు చేసారు. సమన్వయంతో సమావేశానికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రజావాణీ ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజన్,



బుధవారం పజాభవన్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

రహదారులు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన,ప్రోటోకాల్ విభాగం డైరక్టర్ వెంకటరావు ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# యాదాద్రిలో అక్టోబరు నుంచి విద్యుత్ ఉత్పత్తి

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణం పనులు స్పీడందుకున్నాయి. అక్టోబరు నెలకల్లా విద్యుత్ ఉత్పత్తి చేయాలనే పట్టుదలతో నిర్మాణం పనులు యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో 4 వేల మెగా వాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ప్లాంటు పనులను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ నిర్వహిస్తోంది. 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్లు దాదాపు విద్యుత్ ఉత్పాదనకు సిద్ధమవడతో బాయిలర్ల లైటప్ ప్రక్రియ మే 15న విజయవంతంగా నిర్వహించారు. కీలకమైన బాయిలర్లు, చిమ్నీల నిర్మాణాలతో పాటు, యాష్ పాండ్ పనులు నిర్ణీ గడువులోగా పూర్తి చేసేందుకు వేగవంతం చేశారు. మిగిలిన మూడు యూనిట్ల నిర్మాణాలు కూడా వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే 70 శాతం మేర పనులు జరగ్గా, వచ్చే మార్చి నెలాఖరుకు ముగుస్తాయని అంచనా వేస్తున్నారు.

# నీటిపారుదలశాఖ సలహాదారుడి పెంటారెడ్డి పదవీ కాలం పొడిగింపు

**హైదరాబాద్, జూలై3,ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖ సలహాదారుగా వ్యవహరిస్తున్న కె.పెంటారెడ్డికి మరో ఆరు నెలలు పదవికాలం పొడగిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.2015లో ఆయనను ఈ పదవిలో నియమించారు. ఆయనకు నెలకు లక్షాయాభై వేల రూపాయలు గౌరవవేతనం ఇస్తారు. టిఎ,డిఎ,ప్రభుత్వ వాహనం మొబైల్‌ఫోన్ వంటి సౌకర్యాలు కల్పించబడుతాయని గవర్నమెంట్ సెక్రటరీ రాహుల్ బొజ్జ ఉత్తర్వులు జారీచేశారు.

# అప్పులతోనే రుణాల మాఫీ

## రూ.30 వేల కోట్లు సిద్ధం

## ఆమేరకు ఓట్ ఆన్ అకౌంట్‌కు సవరణ

## 2024-25 పూర్తి స్థాయి బడ్జెట్‌పై కసరత్తు ముమ్మరం

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** వ్యవసాయ రుణాల మాఫీకి అవసరమైన నిధులను సేకరించేందుకు ఎట్టకేలకు రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎఫ్ఆర్‌బిఎంకు లోబడి అప్పులు చేసి సేకరించడం ద్వారా నిధులను సమకూర్చుకోనుంది. ఇందుకు గాను 29 వేల కోట్ల రూపాయలు దాదాపు సిద్ధమైనట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 13 వేల కోట్ల రూపాయలను సేకరించింది. రెండు రోజుల్లో మరో 2 వేల కోట్ల రూపాయను రుణం తీసుకోనుంది. దీంతో ప్రభుత్వ ఖజానాలో 15 వేల కోట్ల రూపాయల వరకూ ఉండనున్నాయి. ఇక ప్రస్తుత రెండో త్రైమాసికం ప్రారంభమైన నేపథ్యంతో మరో 14 వేల కోట్ల రూపాయలు తీసుకునేందుకు వెసులుబాటు ఉంది. అందులో 10 వేల కోట్ల రూపాయల వరకూ అగస్టు నాటికి తీసుకోనుంది. దీంతో 24 కోట్ల రూపాయల మేర నిధులు సిద్ధంగా ఉంటాయని లెక్కకడుతోంది. అవసమైతే పన్నుల ద్వారా వచ్చే ఆదాయం నుండి మరో 5 వేల కోట్ల రూపాయలు వినియోగించాలని నిర్ణయించింది. కాగా రుణ మాఫీ నిమిత్తం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తద్వారా నిధులు సేకరించాలని తొలుత భావించినా, అందుకు రిజర్వ్ బ్యాంక్ నిబంధనలు అడ్డంకిగా మారినట్లు సమాచారం. దీంతో సర్కారన భూములను విక్రయించి నిధులు సేకరించాలని అనుకున్నా అది ఇప్పట్లో సాధ్యమం అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో ఎఫ్ఆర్‌ఎంబికి లోబడి రుణాను సమీకరించడం ద్వారా వ్యవసాయ రుణాల మాఫీ చేయడం ఒక్కటే మార్గమని భావిస్తోంది. మరో పక్క 2024-25 వార్షికానికి ఓట్ ఆన్ అకౌంట్ ప్రవేశపెట్టినప్పుడు సవరించిన అంచనాలతో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు కసరత్తు వేగవంతం చేసింది. ఇందులో భాగంగా రుణాల కేటాయింపుపై ఫోకస్ పెట్టింది. నిర్వహణ పద్దలకు సంబంధించి గతంలో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్‌కు, త్వరలో సమర్పించే పూర్తి స్థాయి బడ్జెట్‌కు పెద్దగా మార్పులు ఉండటం లేదు. అయితే ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా గతంలో జేరిపిన కేటాయింపులను సవరించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఓట్ ఆన్ అకౌంట్‌లో ఆరు గ్యారంటీలకు ఉజ్జాయింపుగా 53,196 కోట్ల రూపాయలను ప్రతిపాదించింది. ఇందులో ప్రధానంగా రుణ మాఫీకి 10 వేల కోట్ల రూపాయలు, రైతు భరోసాకు 15 వేల కోట్ల రూపాయలు కేటాయింపులు చేసింది. అయితే తాజాగా పూర్తి స్థాయి బడ్జెట్‌లో రుణ మాఫీకి కేటాయింపులు సవరించనున్నట్లు ఆర్థికశాఖ అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. రుణ మాఫీ విషయమై అప్పులకు, బడ్జెట్ కేటాయింపులకు మధ్య సమన్వయం ఉంటేలా జాగ్రత్తలు తీసుకుంటోంది.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సచివాలయంలోని ఆర్‌ఆండ్ బి శాఖలో ఆకస్మిక తనిఖీ

**హైదరాబాద్, జూలై 3,ప్రభాతవార్త:** ఆర్‌అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం సెక్రటేరియట్‌లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్‌అండ్‌బికి చెందిన జూనియర్ అసిస్టెంట్ నుంచి మొదలుకొని సెక్షన్ ఆఫీసర్ ఇతర ఉన్నతాధికారులు ఎవరు కూడ 11గంటలైనా రాకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కోవిడ్ కారణంగా విధించిన లాక్ డౌన్ ఉద్యోగులలో సమయ పాలన చేయడం సన్నగిల్లిందని ఇక అలా చేయడం తగదని ఆయన సూచించారు,. రోజు ఉదయం పదిన్నరకు కార్యాలయంలో ఉండాలని మేం మంత్రులం వస్తున్నాం మీరు ఎందుకు రాలేకపోతున్నారని ఆయన అడిగారు. అందరం కలిసి టీమ్ వర్క్‌చేయాలని మేం ఏదో అధికార దర్పంతో ఇక్కడిరాలేదని మీలో వర్క్ స్పిరిట్ పెంచడానికి ప్రేరణ ఇవ్వడానికి వచ్చానని పద్ధతి మార్చుకోవాలని తొలిసారి కాబట్టి సలహా ఇస్తున్నానని ఆయన తెలిపారు. ఇక ఇలాగే కొనసాగడానికి వీలు లేదని ఆయన తెలిపారు. ఇక జిల్లాలో కూడా ఆకస్మికంగా తనిఖీలు చేస్తామని ఆర్‌అండ్‌బి ఉన్నతాధికారులు కూడా అడ్వాన్స్ టూర్ డైరీలు కూడా అందించాలని ఆయన సూచించారు. అడ్వాన్స్ టూర్ డైరీలతో క్షేత్రస్థాయిలో కూడా తనిఖీలు చేస్తామని మీతో పాటు నేను ఆకస్మికంగా అక్కడ ఉంటానని ఆయన తెలిపారు.

# విద్యుత్ విచారణ కమిషన్ గడువు పెంపు

## 31 వరకూ పెంచుతూ సర్కార్ నిర్ణయం

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** విద్యుత్ రంగంలో గత గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై విచారణకు ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ గడువును ఈ నెలాఖరు వరకూ పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 31వ తేదీ వరకూ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ లోపుగా నివేదిక ఇవ్వాలని సూచించింది. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన చత్తీస్‌ఘడ్ విద్యుత్ సరఫరా ఒప్పందాలతో పాటు, రాష్ట్రంలోని యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణ పనులను నామినేషన్ ప్రాతిపదికన అప్పగించడం, నిర్మాణ పనుల్లో జాప్యం, అంచనాలు పెరగడం వంటి అంశాలపై విచారణ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మార్చి 14 నరసింహారెడ్డి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. సంబంధిత అంశాలపై విచారణ చేసి నివేదికను సమర్పించేందుక జూన్ 30వ తేదీగా గడువును నిర్ణయించింది. అయితే జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఏప్రిల్ 7వ తేదీన విచారణ ప్రారంభించగా, ప్రస్తుతం అది కీలక స్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో మరో నెల రోజుల పాటు విచారణ కమిషన్ గడువును పొడిగిస్తున్నట్లు ఇంధన శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది.

# ఎకో, టెంపుల్, మెడికల్ టూరిజంపై ప్రత్యేక దృష్టి

## ఆర్థిక, స్వయం సంవృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

## పర్యాటక అభివృద్ధికి నూతన విధాన ముసాయిదా సిద్ధం

## అనంతగిరిలో వెల్నెస్ టూరిజం రిసార్ట్ ఏర్పాటు: మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త :** పర్యాటక కేంద్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్ది ఆర్థికంగా స్వయం సంవృద్ధి సాధించడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నూతన పర్యాటక విదాన ముసాయిదా రూపొందించామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బుధవారం తెలంగాణ సచివాలయంలోని మీడియా సెంటర్‌లో పర్యాటక రంగ అభివృద్ధి, సాంస్కృతిక శాఖ బలోపేతంపై మంత్రి జూపల్లి విలేకరులతో మాట్లాడారు. గడచిన పదేళ్లలో పర్యాటక శాఖ ఉన్నదనే విష యం మరచిపోయామనీ, పర్యాటక రంగ అభి వృద్ధికి ఓ పాలసీ అంటూ లేకుండా పోయిందని విమర్శించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కార ణంగా పర్యాటక రంగం అస్తవ్యస్థమైందనీ, యుద్ధ ప్రాతిపదికన పర్యాటకాన్ని అభివృద్ధి చేసి ఆరు నెలల్లోనే పురోగతి సాధిస్తామని వెల్లడించారు.




బుధవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులను రాబట్టడంతో గత ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందనీ, ఎకో, టెంపుల్, మెడికల్ టూరిజంపై ప్రధానంగా దృష్టి సారించినట్లు వెల్లడించారు. త్వరలోనే కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిని కలిసి తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరతామని తెలిపారు. నాగార్జునసాగర్‌లోని బుద్ధ గయ తరహాలో అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్ది తూర్పు, దక్షిణ దేశాల పర్యాటకులను ఆకట్టు కునేలా వసతులు కల్పిస్తామన్నారు. సంస్కృతి అంటే కేవలం కళలు, కళాకారులు మాత్రమే కాదనీ, అది మన జీవన విధానాన్ని ప్రతిబిం బిస్తుందన్నారు. పురాతన కళలను ఒక గొడుగు కిందకు తీసుకొచ్చి పేరిణి లాంటి నృత్య రూపకాలను మరింత ప్రోత్సహిస్తామనీ, పర్యాటక ప్రదేశాలు, షాపింగ్ మాల్స్‌లో ఫ్లాష్ మాబ్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్ది లోకల్ టు గ్లోబల్ టూరిస్టులను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కృష్ణానదీ బ్యాక్ వాటర్స్‌లో సోమశిలను డెస్టినేషన్ వెడ్డింగ్, సాహస పర్యాటకానికి అనువైన ప్రదేశంగా గుర్తించామనీ, డెస్టినేషన్ వెడ్డింగ్‌ను ప్రమోట్ చేయడానికి రామప్ప, లక్నవరం, నాగార్జున సాగర్, అనంతగిరి హిల్స్ వంటి ముఖ్యమైన ప్రదేశాలను అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి వెల్లడించారు.

# ఉత్తమ ప్లాంట్‌గా కాకతీయ థర్మల్ పవర్ యూనిట్

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి గుర్తింపు లభించింది. గత 200 రోజులుగా నిరంతరాయంగా విద్యుత్ అందించినందుకు గాను ఉత్తమ విద్యుత్ ఉత్పత్తి ప్లాంటుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. భూపాలపల్లి జిల్లాలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్లాంట్‌గా గుర్తింపు లభించడంతో ఉద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# కేంద్ర కొత్త చట్టాలపై శిక్షణ ఎంతో అవసరం

## టీజీనాబ్ డీజీ సందీప్ శాండిల్య

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పాత చట్టాల స్థానంలో తీసు కొచ్చిన కొత్త చట్టాలపై అవగాహన పెం చుకోవడం ఉద్యోగ నిర్వహణలో ఎంతగానో ఉపయోగపడుతుందని టీజీనాబ్ డైరెక్టర్ జనరల్ సందీప్ శాండిల్య సూ చించారు. ఆబ్కారీ శాఖ ఉద్యోగులకు కొత్తగా వచ్చిన చట్టాలపై అవగాహన కల్పించడానికి బుధవారం ఆయన జూమ్ మీటింగ్ నిర్వహించారు. ప్రధానంగా ఎన్డీపీఎస్ యాక్ట్‌లో భాగంగా వచ్చిన మార్పులను అవగతం చేసుకోవడానికి ఈ జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్‌పై అవగాహన కల్పిం చడానికి ఆబ్కారీ శాఖలో పనిచేస్తున్న ఎస్సై నుంచి అన్ని స్థాయిల అధికా రులకు నాలుగు బ్యాచులుగా విభజించారు. గతంలో ఒక బ్యాచ్‌కు శిక్షణ పూర్తి కాగా బుధవారం మరో బ్యాచ్‌కు శిక్షణ పూర్తి చేశారు. ఆబ్కారీ భవన్‌లో పలువురు ఎక్సైజ్ ఎస్సైలు, సిఐలు, ఏఈఎస్‌లు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానంగా ఏడు సంవత్స రాల శిక్ష కలిగిన నేరంలో ఆబ్కారీ యంత్రంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రధానంగా శిక్షణ ఇచ్చారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్
CTN నం.: 7/SE/DEE/టెండర్స్/2023-24, తేది: 02.07.2024, యాదాద్రి-భువనగిరి జిల్లాలో మల్యాపూర్ గ్రామం వద్ద వాహనాల ఫిట్‌నెస్ ధృవీకరణ కేంద్రం మరియు నమూనా తనిఖీ యొక్క నిర్మాణంలో మొత్తం రూ.140 లక్షలతో అంతర్గత రోడ్ (2వ పిలుపు) కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ECV: 140.00 లక్షలు. తదుపరి వివరాలు http://tender.telangana.gov.in వద్ద. చివరి తేది: 03.07.2024 మ.3.30 గం. నుండి 12.07.2024 వరకు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ తరపున (R&B) సర్కిల్ కార్యాలయం, యాదాద్రి భువనగిరి
DIPR.No.219-DP/CL/Advt/1/2024-25, తేది: 03.07.2024

వార్త

వాడని ఇనుము తుప్పు పడుతుంది. కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది. బద్ధకం మెదడును నిస్తేజం చేస్తుంది.

-దావిన్సి

# ప్రాణాంతక వైఫల్యం!

ఉత్తరప్రదేశ్ హత్రాస్ జిల్లా పుల్‌రయిగ్రామంలో మంగళవారం చోటుచేసుకున్న మహావిషాదం గుండెలను పిండి చేస్తోంది. ఆప్రాంతంలో ప్రసిద్ధుడైన బోలే బాబా ప్రవచనాలు, వినేందుకు వచ్చిన అమాయక భక్తులు ఆయన పాదధూళి కొరకు ఒక్కసారిగా ఎగబడడంతో జరిగిన తొక్కిసలాటలో 120మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మరో వంద మందికిపైగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.వీరిలోకొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ దురదృష్టకర సంఘటనపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశాలు ఇచ్చింది.బోలేబాబా కొన్నేళ్లుగా అక్కడ సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈసారికూడా అలాంటి కార్యక్రమాలు మొదలుపెట్టి మంగళవారం ముగింపు చేయనుండడంతో ఆయనను దర్శించుకుని పాదాలచెంత ఉన్న మట్టిని తీసుకువెళ్లేందుకుభారీగా భక్తులు తరలివచ్చారు.అప్పటివరకు బోలేబాబా ప్రవచనాలు, భక్తుల కీర్తనలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన ఆ ప్రాంతం కొన్ని నిమిషాల వ్యవధిలో ఈవిషాద సంఘటన చోటు చేసుకున్నది. ఈ కార్యక్రమం నిర్వహించేందుకు స్థానిక సబ్‌డివిజన్ మేజిస్ట్రేట్ నుంచి అనుమతులు పొందారు. మంగళవారం మధ్యాహ్నం భక్తులకు గంటన్నరకు పైగా ఆధ్యాత్మిక బోధచేశారు. కార్యక్రమాలు జరిగే ప్రాంగణం బయట పోలీసులు భద్రత కల్పించగా లోపల నిర్వాహకులు ఏర్పాట్లు చూసుకున్నారు. కార్యక్రమాలు పూర్తయిన తర్వాత తన వాహనం వద్దకు తిరిగి వెళ్తున్న బాబా ఆశీస్సులు తీసుకునేందుకు ఆయన అడుగులు వేసిన చోట పవిత్రమైన మట్టి ఉంటుందని దాన్ని సేకరించేందుకు భక్తులు ఎగబడడంతో తొక్కిసలాట జరిగిందని అధికారవర్గాలు వివరిస్తున్నాయి. ప్రధానంగా ఆ ప్రాంతమంతా బురద ఉండడంతో తోపులాటలో కాళ్లుజారి కింద పడటంతో జరిగిన తొక్కిసలాటలో ఊపిరాడక కొందరు, బురదలోకూరుకుపోయి ఇంకొందరు మృత్యువాతపడినట్లు చెప్తున్నారు. దీనికితోడు పక్కనేఉన్నా కాలువ ఒడ్డున నిలబడి ఉన్నవారు తోపులాటలో కాలువలో పడి మరణించినట్లు మరికొందరు చెప్తున్నారు. అయితే ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో భక్తులురావడంతో కిక్కిరిసిపోయి ఈ తొక్కులాటకు కారణమైందని కూడా మరొక వాదన వినిపిస్తున్నది. భద్రతా ఏర్పాట్లలో పోలీసు యంత్రాంగం విఫలమైందనే విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఆ ప్రాంతంలో అనుమతి ఇచ్చినప్పుడు నిర్వాహకులు చేసిన ఏర్పాట్లు ఏమిటి? ఎంతమంది వస్తున్నారు? తదితర వివరాలు పోలీసు అధికారులు ముఖ్యంగా నిఘావిభాగంఅధికారులు అంచనా వేయాల్సి ఉంటుంది. అంతేకాదు వచ్చే జనాన్ని గురించి కూడా వారికిముందే సమాచారం ఉంటుంది. ఆ ప్రాంతానికి ఎన్ని వాహనాలు వస్తున్నాయి? కాలినడకన ఎంతమంది వస్తున్నారు. కార్లు, ఇతర వాహనాల్లో ఎంత మంది చేరుకుంటున్నారు? తదితర అంశాలపై నిఘా విభాగానికి స్పష్టమైన అంచనా ఉంటుంది. అంచనాలకు మించి జనం చేరుకుంటుంటే ఆ ప్రాంతానికి దూరంగానే ఆపివేస్తారు. కానీ ఇక్కడ ఆ చర్యలు తీసుకున్నట్లు కన్పించడం లేదు. ఇలాంటి సంఘటనలు జరగడం దేశంలో ఇది మొదటిదికాదు, చివరిది కూడా కాకపోవచ్చు.దేశంలో ఎందరో అమాయకభక్తులు ఇలాంటి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు.సంఘటన జరిగి అసువులు బాసిన తర్వాత ఎన్నిలక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినా, మరెన్ని ఓదార్పు మాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు.ఆప్తులను పోగొట్టుకున్నవారి దుఃఖాన్ని తీర్చలేవు.1954 ఫిబ్రవరి మూడునఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాద్‌లో నిర్వహించిన కుంభమేళలో జరిగిన తొక్కిసలాటలో దాదాపు ఎనిమిదివందల మంది మృత్యువాతపడ్డారు.అలాగే 2003లో నాసిక్ దగ్గర గోదావరి తీరంలో జరిగిన తొక్కిసలాటలో నలభైమంది,2005 జనవరి 25న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో మందారదేవి ఆలయఉత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో మూడువందల నలభైమందికిపైగా భక్తులు ప్రాణాలు కోల్పోయారు. అలాగే2008 సెప్టెంబరు 30న రాజస్థాన్ జోత్‌పూర్‌నగరంలో చాముండేశ్వరిదేవి ఆలయంలోజరిగిన తొక్కిసలాటలో250మందికిపైగా అసువులు బాసారు.అదే సంవత్సరం ఆగస్టు మూడున హిమాచల్‌ప్రదేశ్‌లో బిలాస్‌పూర్ జిల్లాలో మైనాదేవి ఆలయంలోజరిగిన తొక్కిసలాటలో 162 మంది ప్రాణాలు పోయాయి. 2013 అక్టోబరు 13న మధ్యప్రదేశ్‌లో రతన్ గడ్ ఆలయంలో నవరాత్రి వేడుకల సందర్భంగా జరిగిన తొక్కులాటలో 115మంది మృతిచెందారు.ఆంధ్రప్రదేశ్‌లో 2015లో జరిగిన గోదావరి పుష్కరాల్లో రాజమండ్రిఘాట్ వద్ద స్నానం ఆచరించి పునీతులు కావాలని గంపెడు ఆశతో వచ్చిన భక్తుల్లో ముప్ఫై మందికిపైగా కోరిక తీరకుండానే తొక్కిసలాటలో మృత్యు వాతపడ్డారు. దేశంలో తరుచుగా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి.పాలకపెద్దలు విచారణకు ఆదేశించడం, ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం, ఓదార్పు మాటలతో చేతులు దులుపుకుంటున్నారు. భక్తులు ఎవరూ ఒక్కసారిగా ఆకాశం నుంచి ఊడిపడరు. బోలేబాబాకు ఉత్తరప్రదేశ్‌లోనేకాక పరిసర రాష్ట్రాల్లో కూడా లక్షల సంఖ్యలో భక్తులున్న విషయం తెలియంది కాదు. ఏయే ప్రాంతాల నుండి, జిల్లాల నుండి, ఎన్నెన్ని వాహనాల్లో, రైళ్లల్లో, బస్సుల్లో వస్తున్నారని తెలుసుకోవడం పోలీసుల విధుల్లో ఒకభాగం. కెపాసిటీకి మించి జనం వస్తున్న ప్పుడు ఎక్కడికక్కడ నిలిపివేసి క్రమబద్ధీకరణ చేయకపో వడం లాంటి వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇకనైనా భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ప్రణాళికబద్ధమైన, పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.



యేడాదికి ఓ చెడు అలవాటు మానితే, కొంతకాలానికి దుష్టుడు కూడా మంచివాడుగా మారగలడు.

ఫ్రాంక్లిన్



క్రమ శిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.

తిరుక్కురళ్

## ప్రజావాక్కు



### సైకిళ్లను పంపిణీ చేయాలి

విద్యాహక్కు చట్టం ప్రకారం పక్క గ్రామాల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం రవాణాసదుపాయం కల్పించాలి. లేదంటే రవాణా రుసుము చెల్లించాలి. కానీ ఈ నిబంధన పెద్దగా ఎక్కడాఅమలు అయినట్లు దాఖలాలులేవు. ఇందుకు ప్రత్యామ్నాయంగా 2017-2018 మధ్య ప్రాంతంలో అప్పటి ప్రభుత్వం బడికొస్తా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసింది. ఫలితంగా అమ్మాయిలు బడికి సక్రమంగా వెళ్లారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో తిరిగి సైకిళ్లనీ వీలైనంత త్వరగా పునఃపంపిణీ చేయాలి. మారుమూల గ్రామాల్లో రవాణా సదుపాయాలు లేవు. ఆటోల్లో ప్రయాణించే ఆర్థిక స్తోమత విద్యార్థులకు లేదు. ఇందువల్ల అమ్మాయిలు మధ్యలోనే బడి మానేసే అవకాశంఎక్కువగా ఉంటుంది. సైకిళ్లను పంపిణీచేస్తే, పిల్లల సంఖ్య పెరిగి ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉంటుంది.

-యం.రాం ప్రదీప్, తిరువూరు

### ఫీజుల మోతను నియంత్రించాలి

రాష్ట్రంలోని పలు ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యాలు విద్యను వ్యాపారం చేస్తూ, విద్యార్థులను వారి తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తున్నాయి. విద్యనభ్యసించే విద్యార్థులకు, తల్లిదండ్రులకు అధిక ఫీజుల మోతతో పాటు అదే పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఏకరూప దుస్తులు, టై, బెల్ట్‌లను అధిక ధరలకు విక్రయిస్తూ, పేరుకే పాఠశాలలుగా దుకాణాల వలెదర్శనమిస్తూ,తమ పాఠశాలల్లోనే అన్ని వస్తువులను నిర్ణయించిన ధరలకే విక్రయించాలనే నిబంధనతో తల్లిదండ్రులకు అధిక భారం తలెత్తుతుంది.

-ఈదునూరి మహేష్, వరంగల్

### ఆ వృద్ధుల మరణాలకు బాధ్యులెవరు?

ఎన్నికల కోడ్ అమలులోఉండగా,వృద్ధులకుపింఛన్ ప్రభుత్వ సిబ్బందే చెల్లించాలని ఎన్నికల సంఘం ఆదేశాలు ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి వృద్ధులకు ఇళ్లవద్ద ఇవ్వడం సాధ్యపడదని ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు. వైకాపా నేతలయితే 31 మంది వృద్ధులు ప్రాణాలు కోల్పోయారని, అందుకు చంద్రబాబే బాధ్యులని తప్పుడు ప్రచారం చేశారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కొత్త చట్టాలు న్యాయం చేయాలి

నిన్నటి నుండి దేశంలో మూడు నూతన న్యాయ చట్టాల స్మృతిఅమల్లోకివచ్చింది.బ్రిటిష్‌కాలం నుండివస్తున్న ఇండియన్ పీనల్ కోడ్, ఎవిడెన్స్ చట్టం, నేర విచారణా ప్రక్రియల స్థానంలో తీసుకువచ్చిన భారతీయ చట్టాలు ఇక ముందు సమాజాన్ని నడిపిస్తాయి. నేరానికి శిక్ష అన్న దృష్టి పాత చట్టాలదైతే, ఈ భారతీయ చట్టాలునేరమూ,న్యాయమూ కేంద్రకంగా ఉంటాయని ప్రభుత్వం చెప్తోంది.అంటే బాధితుడికి న్యాయం అందించడమే ప్రధాన భావనగా ఉంటుందని, కొన్ని చిన్నచిన్న నేరాలకు సామాజిక సేవని శిక్షగా నిర్ణయించడం కొత్త ఆలోచనా ధోరణికి సంకేతం.అయితే ఈ చట్టాలపై సమాజంలో అవగాహన బాగా పెరగాలి.చట్టాలు రూపొందించే ముందు ఎన్నిచర్చలు జరిగినా అవి ప్రజా బాహుళ్యంలోకి పోలేదు. పార్లమెంటులో తగినంత సమయం దొరకలేదు. కాబట్టి వీటిపై చైతన్యం కలిగించాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### కేంద్రం జోక్యం తప్పనిసరి

పాక్ జలసంధి, తమిళనాడు సముద్ర తీరాల్లో చేపల వేట సాగిస్తున్న మత్స్యకారులను గత కొద్దిరోజులుగా శ్రీలంక నేవీ అధికారులు అరెస్టు చేయడం రాజకీయ వేడి పుట్టిస్తోంది. ఇప్పటికీ భారత్, శ్రీలంక,మధ్య సముద్ర జలాల్లో వేటవిషయమైన ఏకాభిప్రాయం లేదు. గతంలో రెండు దేశాల విదేశీ వ్యవహారాల మంత్రులుఒప్పందంకుదుర్చుకున్నా ఉల్లంఘనలుఆగడం లేదు. తాజాగా శ్రీలంక నేవీ నాయకుడు మరణానికి, నేవీ ఆస్తుల విధ్వంసానికి భారతీయ మత్స్యకారులే కారణమనిశ్రీలంక ప్రభుత్వం భారత ప్రభుత్వానికి లేఖ పంపింది. గత ఆరు నెలల్లో 190 మంది మత్స్యకారులను అరెస్టు చేసి, వారి పడవలను శ్రీలంక నావికాదళం స్వాధీనం చేసుకోవడంతో సముద్రంలో వేటకు వెళ్లాలంటేనే మత్స్యకారులు భయపడుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

ఖరీఫ్‌సీజన్ ప్రారంభం కానున్న సందర్భంలో రైతులకు విత్తనాలు ఎరువులు ప్రతి రైతుకు అందే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ రైతులు బయట వ్యాపారుల దగ్గర అధిక ధరలు కొనుగోలు చేస్తున్నారు. పైగా వారు కల్తీవిత్తనాలు ఎరువులు అమ్ముతున్నారు. రైతులు ఫర్టిలైజర్‌లతో మోసపోకుండా ప్రభుత్వమే రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పేదరికంపై చట్టసభల్లో చర్చలేవి?

**వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వాలు ఇచ్చే నగదు వలన పేద ప్రజలకు తాత్కాలిక ఉపశమనం మాత్రమే లభిస్తుందని కచ్చితంగా చెప్పవచ్చు. పేదలకు పాలకులు చిత్తశుద్ధితో శాశ్వత ప్రయోజనాలు కల్పించినప్పుడు మాత్రమే వారి జీవన ప్రమాణాలు పెరిగి దేశంలో ఉన్న పేదరికం క్షేత్రస్థాయిలో వాస్తవికంగా తగ్గుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది జరగాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద పేదరిక నిర్మూలనకు అవసర మైన నిర్దిష్ట ప్రణాళికలు ఉండాలి. దీనికి ఉభయ పార్లమెంటు సభల్లో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలోని శాసనసభల్లో విస్తృతంగా చర్చ జరగాలి. అది జరిగినప్పుడే దేశవ్యాప్తంగా రాష్ట్రాల వారీగా నిజంగా పేదరికం ఎంతఉందో బయటపడుతుంది. అదే విధంగా ఏమి చేస్తే దేశంలో ఉన్న నిజమైన పేదరికాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించవచ్చో పాలకులకు స్పష్టంగా అర్థమవుతుంది.**

కైలాసాని శివప్రసాద్

భారతదేశానికి నాలుగు పర్యాయాలు సుదీర్ఘకాలం ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన ఇందిరా గాంధీని 1971 సాధారణ ఎన్నికల్లో ఓడించేందుకు ఆమె ప్రత్యర్థులందరూ ఒక్కటై సర్వశక్తులూ ఒడ్డారు. అనూహ్యంగా ఆ ఎన్నికల్లో ఇందిరాగాంధీ గరీబీ హటావో నినాదం ఎత్తుకోవడంతో ఆమె ప్రత్యర్థుల ఆశలు అడియాశలు అయ్యాయి. పేదరికం నిర్మూలించాలి, దేశాన్ని రక్షించాలి అనే నినాదాన్ని 1917 ఎన్నికల్లో ఇందిరాగాంధీ స్వయంగా దేశమంతా ప్రచారం చేసి తిరిగి ఆ ఎన్నికల్లో విజయం సాధించి అధికారాన్ని చేపట్టారు. అందుకు అనుగుణంగానే ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలనకు అయిదవ పంచవర్ష ప్రణాళికలో పెద్ద పీట వేశారు. 1978లో మురార్జీ దేశాయ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అప్పటి వరకు పేదరిక నిర్మూలన కొరకు ఇందిరాగాంధీ అమలు చేసిన ప్రణాళికలన్నీ రద్దు చేశారు. అప్పటి నుంచి దేశంలో పేదరిక నిర్మూలన అనే పదం చాలా అరుదుగా వినిపించేది. అదీ ఎన్నికల సమయంలో మాత్రమే.2014లో నరేంద్రమోడీ ప్రధాని పగ్గాలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా పేదరిక నిర్మూలన అనే పదం ప్రతి నిత్యం వినిపిస్తూ ఉంది. భారతదేశంలో 2014 నుంచి నీతి ఆయోగ్ అధికారిక గణాంకాల ప్రకారం పేపర్లలో పేదరికం గణనీయంగా తగ్గడం గమనార్హం. ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశంలో పేదరికం కేవలం అయిదు శాతంలోపు ఉన్నట్లు నీతి ఆయోగ్ అధికారిక గణాంకాలు తెలియచేస్తున్నాయి. అదే సమయంలో భారతదేశంలోని 67శాతం మంది ప్రభుత్వాలు ఇచ్చే రేషన్ బియ్యం, ఇతర ఆహార ధాన్యాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖా మంత్రి 2023 సంవత్సరం జులై 25వ తేదీ దేశ అత్యున్నత చట్ట సభ అయిన పార్లమెంటుకు తెలియచేశారు. దేశంలో ప్రభుత్వ రేషన్ ద్వారా ఆహార ధాన్యాలు ఇచ్చేది పేద ప్రజలకే. కనుక కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖామంత్రి ప్రకటన ప్రకారం 67 శాతం ప్రజలకు ప్రభుత్వం రేషన్ బియ్యం, ఇతర ఆహార ధాన్యాలు ఇస్తున్నారంటే దేశంలో 67శాతం పేదలున్నట్లే కదా! దీని ప్రకారం దేశంలో పేదరికం సింగిల్ డిజిట్‌కే పరిమితమైందని నీతి ఆయోగ్ ఛైర్మన్ చేసిన ప్రకటనను ఎలా చూడాలి? ఒకే సమయంలో ఒకే ప్రభుత్వానికి చెందిన ఇద్దరు బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు దేశంలో పేదరిక కొలమానానికి సంబంధించిన విషయంపై చేసిన భిన్నమైన ప్రకటనలపై అప్పట్లో పార్లమెంటులో చర్చ జరిగి ఉండాలి. కానీ జరగలేదు. పేద ప్రజలకు సంబంధించిన పేదరికం అనే ఈ విషయందేశాన్ని పట్టి పీడిస్తున్న అతి పెద్ద సమస్యగా గౌరవ పార్లమెంటు సభ్యులకు కనిపించకపోవడం బాధాకరం. గత పది సంవత్సరాల్లో 25 కోట్లమంది దేశంలో పేదరికం నుంచి బయట పడినట్లు స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ పార్లమెంటులో



వెల్లడించారు. అదేవిధంగా కేవలం నలభై రోజుల వ్యవధిలో సుమారు 28కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి పొందినట్లు కొద్ది రోజుల క్రితం నీతి ఆయోగ్ తెలియచేసింది. ప్రభుత్వ పెద్దలు చేస్తున్న విభిన్న ప్రకటనలను క్షుణ్ణంగా పరిశీలిస్తే పేదరికంపై వెలువడుతున్న అధికారిక గణాంకాలన్నీ తప్పులతడకగా తేటతెల్లం అవుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన కొరకు ప్రత్యేకంగా ఏమి చేశాయని పేదరికం తగ్గుతుంది? దశాబ్దాకాలం క్రితంతో పోలిస్తే ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలు రెట్టింపు అయ్యాయి. ఫలితంగా రవాణా సౌకర్యాల ఛార్జీలు అమాంతం పెరిగాయి. గ్యాస్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు మూడింతలు పెరగడం గమనార్హం. పేద ప్రజలకు అత్యంత అవశ్యకాలైన ప్రభుత్వ విద్య, వైద్యవ్యవస్థలు రెండూ కార్పొరేట్ శక్తుల కబంధహస్తాలలో చిక్కుకొని పేదలకు అందని ద్రాక్షపండుగా మారాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత దిగజారాయి. దీంతో నిరుద్యోగ సమస్య రూపుమాపలేని స్థాయికి పెరిగిపోయింది. ఈ విధమైన అనేక కారణాల దృష్ట్యా పేదప్రజల జీవన ప్రమాణాలు దేశవ్యాప్తంగా మరింత దిగజారాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటువంటి పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే దేశంలో పేదరికం సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యిందని చెపుతున్న ప్రభుత్వ పెద్దల మాటలలో ఎంతవరకు విశ్వసనీయత ఉందో సులభంగా అర్థం చేసుకోవచ్చు. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి 77వసంతాలు పూర్తికావస్తున్నా ఇంకా దేశంలో పేదరిక నిర్మూలన గురించి చర్చ జరుగుతూ ఉండడం పాలకులు తలదించుకోవాల్సిన అంశం. దీనిని విస్మరించి ప్రస్తుత పాలకులు పేదరికం గురించి అవాస్తవ గణాంకాలు తెలియచేస్తూ ఉండడం శోచనీయం. దేశవ్యాప్తంగా పేదరిక నిర్మూలన గణనీయంగా తగ్గిందని గొప్పగా చెప్పుకుంటున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనుసరిస్తున్న వ్యూహం ఏమిటి? ప్రభుత్వాల వద్ద ఉన్న ప్రణాళిక ఏమిటి? అనేది ఎవరికీ తెలియదు. కేవలం వివిధ రకాల సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు నగదు ఇచ్చినంత మాత్రాన పేదల జీవితాలలో ఎటువంటి మార్పు రాదు. అదే విధంగా పేదల జీవన ప్రమాణాలు పెరిగే అవకాశం ఏమాత్రం ఉండదు. వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వాలు ఇచ్చే నగదు వలన పేద ప్రజలకు తాత్కాలిక ఉపశమనం మాత్రమే లభిస్తుందని కచ్చితంగా చెప్పవచ్చు. పేదలకు పాలకులు చిత్తశుద్ధితో శాశ్వత ప్రయోజనాలు కల్పించినప్పుడు మాత్రమే వారి జీవన ప్రమాణాలు పెరిగి దేశంలో ఉన్న పేదరికం క్షేత్రస్థాయిలో వాస్తవికంగా తగ్గుతుందనడంలో ఎటువంటి సందేహంలేదు. ఇది జరగాలంటే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల వద్ద పేదరిక నిర్మూలనకు అవసరమైన నిర్దిష్ట ప్రణాళికలు ఉండాలి. దీనికి ఉభయ పార్లమెంటు సభల్లో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలోని శాసనసభల్లో విస్తృతంగా చర్చ జరగాలి. అది జరిగినప్పుడే దేశవ్యాప్తంగా రాష్ట్రాల వారీగా నిజంగా పేదరికం ఎంత ఉందో బయటపడుతుంది. అదే విధంగా ఏమి చేస్తే దేశంలో ఉన్న నిజమైన పేదరికాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించవచ్చో పాలకులకు స్పష్టంగా అర్థమవుతుంది. దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకునే అవకాశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పాలకులకు ఏర్పడుతుంది. ●

# గణతంత్ర రాజ్యంలో కులగణనకు ఇంకెన్నాళ్లు!



సాదం వెంకట్
సీనియర్ జర్నలిస్టు

రెండురెళ్ల నాలుగు అనేదిఎంత నిజమో ఈ దేశంలో బిసిలు 60 శాతం దాకా ఉన్నారనేది అంతే నిజం. నోరులేని మూగజీవులు బిసిలు. సకల రంగాలలో వారికి జరుగుతున్న అన్యాయం ఏమిటో సరిగా చెప్పుకోలేని సాంఘిక వెనుకబాటుతనంలో ఉన్న రాజకీయ అనాథలు బిసిలు. వారి సామాజిక, ఆర్థిక వెనుకబాటు తనాన్ని ఆసరాగా చేసుకొని ఏడున్నర దశాబ్దాలుగా వంచనకు సామాజిక, ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురిచేస్తున్నారు. ఈ అవమానాలకు అసమానతలకు గురవుతున్న బిసిలు ఎందుకు ఐక్యం కాలేపోతున్నారు. సంఖ్య ఎక్కువగా ఉండి సంపద తక్కువగా ఉండడం ప్రధాన కారణం. పాలక కులాల సంఖ్య అతి తక్కువగా ఉండి, సంపద ఎక్కువ కలిగి ఐక్యంగా ఉండటం. పాలక కులాలకు సంపద ఎక్కడినుంచి వచ్చింది అంటే? నిజాం నవాబు వంటి అతి సంపన్నులుగా ఉన్న వారిదగ్గర, తాపెదార్లుగా, జాగీర్దారులుగా, పెత్తందార్లుగా ఉన్నారు.నిజాం నవాబు లాంటి రాజుల శకం అంతం కావడంతో భూమి అస్సలుదారుల కాలంలో జాగీర్దారులు జమిందారులు తమ పేర్లు రాసుకుని కోట్లకు అధిపతులయ్యారు. అప్పటికే స్వాతంత్ర్యం వచ్చింది. రూమి టోపీ తీసి ఖద్దరు ధరించి కాంగ్రెస్‌లో చేరి గెలుపు గుర్రాలుగా మారి దశాబ్దాలుగా రాజకీయంగా శాసిస్తున్నారు. పాలక కులాలకు, బిసిలకు రాజకీయపోటీ వికలాంగులకు సకలాంగులకు పోటీగా మారింది. వీటికి అతీతంగా మార్పు రావాలంటే కుల ఆధారిత లెక్కపత్రం తేల్చాల్సిందే. ఎన్నికల్లో వందలాది కోట్లు పాలకకులాలు విచ్చలవిడిగా ఖర్చుపెట్టడం, బిసిలలో ఉన్నసామాజిక, రాజకీయ వెనుకబాటుతనం, నీటి మీద రాత లాంటి బిసిఉద్యమాలు, చిత్తశుద్ధిలేని పాలకులు కూడా కారణాలు. ఇటీవల కాలంలో చదువుకోవటం వల్ల గుణాత్మక మార్పు, కాలానుగుణంగా పరిణాత్మక మార్పులు వస్తున్నాయి. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో బిసి జనాభా లెక్కలు చేయమన్న బిజెపికి బిసిలు చుక్కలు చూపించారు. అందుకని ఈ పరిణాత్మక గుణాత్మక మార్పులు గుర్తించి తెలంగాణ, ఎపి, సహా భారతదేశవ్యాప్తంగా పక్కగా కుల ఆధారిత లెక్కలు తీయాలి. సమాజంలో సగానికిపైగా ఉండి అవమానాల్లో అవకాశాలో మగ్గిపోతున్న బిసిలకు లెక్కలు కావాలి. సకల రంగాలలో అసమాన పంపిణీని సమానం చేసేందుకు బిసిలు ముక్తకంఠంతో లెక్కలు అడుగుతున్నారు. ఈదేశంలో చెట్లకు పుట్టలకు లెక్కలున్నాయి. సమాజంలో ప్రాణం ఉన్న మనుషులకు ఎందుకు లెక్కలు తీయరు. ఆకాశం నివాసయోగ్యంగా మారుతున్న నేడుభూమి మీద మనుషుల లెక్కల కోసం మల్లగుల్లాలెందుకు? ఈ లెక్కలతోనే అభివృద్ధిని,శాస్త్రీయంగా సామాజిక గ్రూప్స్ వారీగా పాలకులు బడ్జెట్ కేటాయింపులకు వీలుంటుంది. తద్వారా దేశప్రజలు అభివృద్ధి చెందుతారు. గత ప్రభుత్వం రకరకాల కారణాలతో కేవలం పంచాయతీరాజ్ రిజర్వేషన్లను 17-18 శాతానికే పరిమితం చేసిబిసిలకు అన్యాయం చేసింది.రాహుల్ గాంధీ కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో బిసిలకు 42శాతం రిజర్వేషన్స్ ఇస్తామని ప్రకటించడంతో దేశవ్యాప్తంగా చర్చ అయింది. ఇండియా కూటమిలో కూడా ఎలక్షన్ ఎజెండగా మారింది. రేవంత్‌రెడ్డి కూడా జనగణ చేస్తామని హామీఇచ్చి సందిగ్ధంలో ఉన్నట్లు తెలుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గమనించాల్సింది ఏమిటంటే సోషల్ మీడియా తదితర సాంకేతిక మార్పులతో కాలనుగుణంగా బిసిలు ఇటీవల చైతన్యమయ్యారు. చదువుతో గుణాత్మక మార్పులువచ్చాయి. ఈ రెండు రకాల చైతన్యంతో బిసిలున్నారు. దీన్ని గమనించి అయినా ముఖ్యమంత్రి బిసి లెక్కలకు శ్రీకారంచుట్టి ఈ మార్పులకు అనుగుణంగానైనా పాలించాల్సిన అవసరం ఉంది.బిసి కమిషన్ మధ్యంతర ఉత్తర్వులతో మమ అనిపించొద్దు.ఇంటింటి సర్వేతో అన్నికులాల లెక్కలు తీయాలి.కులసంఘాలన్నీ బిసి కుల మేధావులతో సమగ్రంగా చర్చించాలి. కొన్నిరకాల మీటింగులకు విద్యార్థులను వాడుతున్నారు. వారిని అలా కాకుండా కులగణనకు ఉపయోగించుకోవచ్చు. టిక్‌లు కొట్టే కాలమ్స్ ఉంటాయి తేలికగా చేయవచ్చు. అన్నిరకాల ఉద్యోగులతో తప్పులకు తావులేకుండా కుల ఆధారిత లెక్కలు తీయవచ్చు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బిసి లెక్కలను ఎన్నికలు సమిపించగానే తప్పుల తడక అని ప్రచారం చేసి కేంద్రం తప్పించుకుంది.ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం చేయాలనుకుంటున్నా విమర్శలకు,తప్పులకు తావులేకుండాచేయాలి. ●

# ఎమర్జెన్సీ లాంటిదే మావోల నియంతృత్వం!



ఉప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

దేశంలో ఎమర్జెన్సీని ప్రకటించి యాభై యేళ్లయింది. ప్రజాస్వామ్యాన్ని కాలరాసి అత్యయిక పరిస్థితిని విధించడంతో అదొక చీకటి అధ్యాయంగా భారత చరిత్రలో నిలిచిపోయింది. పౌరుల ప్రాథమిక హక్కులు కాలరాయడంతో నాటి ప్రధాని ఇందిరాగాంధీని ఓ నియంతగా అభివర్ణించారు. దాదాపు 21 నెలలపాటు (25 జూన్, 1975 నుంచి 21 మార్చి 1977) వరకు కొనసాగిన ఈ చీకటి అధ్యాయం అనేకానేక కొత్త రాజకీయ దుష్టశక్తులు పోరాడేందుకు ఇంధనమయింది. అత్యవసర పరిస్థితి ప్రభావాన్ని తులనాత్మకంగా పరిశీలిస్తే దక్షిణాదికన్నా ఉత్తరాదిలో ఎక్కువ కనిపించింది. దానికి కారణం లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆరోజుల్లో ప్రారంభించిన సంపూర్ణ విప్లవం (టోటల్ రెవల్యూషన్) నిజంగా దేశాన్ని కుదిపేసింది. గుజరాత్ విద్యార్థులు, బీహార్ యువకులు అగ్నికణికల్లా మండుతూ సరికొత్త దిశగా దేశాన్ని తీసుకెళ్లేందుకు చేసిన ప్రయత్నాన్ని అధికారంలో ఉన్న ఇందిరాగాంధీ ఉక్కుపాదంతో అణచివేసేందుకు నిశ్చయించి ఎమర్జెన్సీని ప్రకటించడంతో అరెస్టులు, వేధింపులు, కర్కశత్వం, జైళ్లు పెద్దఎత్తున నోళ్లు తెరుచుకోవడం, పోలీసుల దాష్టీకం కనివినీ ఎరుగని రీతిలోకొనసాగింది. దేశ రాజధాని ఢిల్లీలో ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్ గాంధీ అరాచకత్వం, నియంతృత్వ వైఖరి శృతిమించింది. హేమాహేమీలైన ప్రతిపక్ష నాయకులు జయప్రకాశ్ నారాయణ్, జార్జి ఫెర్నాండెజ్, మురార్జీ దేశాయ్, వాజ్‌పేయి,చరణ్‌సింగ్,రాజ్‌నారాయణ్ లాంటి ఎందరో నిర్బంధానికి గురయ్యారు. ప్రధాన రాజకీయ స్రవంతిలోని పార్టీలన్నింటిపై ఎమర్జెన్సీ ప్రభావం తీవ్రంగా పడింది. ఢిల్లీ కేంద్రంగా అణచివేత కొనసాగడంతో ఉత్తరాదిలోనే దాని దుష్ప్రభావాలు ఎక్కువగా కనిపించాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి దుష్ప్రభావాలు చాలా తక్కువనే చెప్పాలి. కానీ కాంగ్రెస్ వ్యతిరేక శక్తులు ముఖ్యంగా వామపక్ష తీవ్రవాద భావాలు గల సంఘాలు,పార్టీలు బాహాటంగా నిరసనలు, ప్రదర్శనలు, ధర్నాలు, సభలు, సమావేశాలు నిర్వహించి ఖండించేందుకు, తూర్పారపట్టేందుకు అవకాశం లేదు. గనుక అజ్ఞాతంగా ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పనిచేశాయి. అందులో భాగంగా తమ ఉనికిని స్థిరపరచుకోవడానికి ప్రణాళికలు రచించాయి. అప్పటికీ దేశవ్యాప్తంగా సంపూర్ణ విప్లవ ఉద్యమ ప్రభావం బలంగా ఉండటం, విద్యార్థులు, యువత, మేధావులు తెలుగునేలపై కెరటంలా లేచిన సందర్భం ఉండటంతోపాటు దశాబ్దాలుగా వారు పక్షభావజాల వ్యాప్తి కూడా సజీవంగా ఉండటంతో కొత్తతరం పిడికిలి బిగించి గళం విప్పి తిరుగుబాటు తత్వానికి జై కొట్టడానికి సంసిద్ధంగా ఉంది. దీన్ని నక్సల్స్ గ్రూపులు పసిగట్టి అలాంటి శక్తులను ఆర్గనైజ్ చేయడానికి సర్వశక్తులను కేంద్రీకరించాయి. అప్పటికి నక్సల్ బరిలో సాయుధ తిరుగుబాటు అణచివేతకు గురైంది. ఆ వెనువెంటనే శ్రీకాకుళంలో బయల్దేరిన గిరిజన తిరుగుబాటును కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదంతో తొక్కివేసింది. ఆ రెండు చోట్ల పోరాటం ఉద్యమం పూర్తిగా మసకబారడంతో కొత్త ప్రాంతాలకు ఆ దివిటీని తీసుకెళ్లాలన్న ఆలోచనతో, లక్ష్యంతో ఉన్న వామ



పక్ష తీవ్రవాద భావాలు గల గ్రూపులు ఎమర్జెన్సీ సమయంలో అజ్ఞాతంగా ఉంటూ విశేషంగా కృషి చేశాయి. ముఖ్యంగా మార్క్సిస్టు పార్టీ నుంచి వెలుపలికొచ్చిన తరిమెల నాగిరెడ్డిగ్రూపు, నక్సల్‌బరి ఉద్యమానికి నాయకత్వం వహించిన చారు మజుందార్ మార్గాన్ని విశ్వసించిన మరికొంత మంది, అలాగే శ్రీకాకుళం ఉద్యమ వైఫల్యం నుంచి పాఠాలు నేర్చుకుని కొత్త పద్ధతిలో పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని భావించిన వారిలో చంద్రపుల్లారెడ్డి, కొండపల్లి సీతారామయ్య గ్రూపులు ముఖ్యమైనవి. అలా నాగిరెడ్డి, పుల్లారెడ్డి, కెఎస్ గ్రూపులు క్రియాశీలకంగా విద్యార్థి, యువజన,కార్మిక మేధావి వర్గాల్లో చైతన్యాన్ని రాజేశాయి. అప్పటికే విశాఖలో విరసం ఏర్పడింది. అనంతరం హైదరాబాద్‌లో జననాట్య మండలి సాంస్కృతిక సంస్థ ఆవిర్భవించింది. ఈ రెండింటితోపాటు పౌరహక్కుల సంఘం అత్యంత క్రియాశీలక పాత్రను పోషించింది.పౌరహక్కులను కాపాడేందుకుగాను న్యాయవాదులు ముందుకొచ్చారు. వారికి నైతిక మద్దతుగా కొందరు జర్నలిస్టులు, ప్రొఫెసర్లు, సామాజిక న్యాయం జరగాలని అభిలషించే మేధావులు నిలిచారు. వివిధ విశ్వవిద్యాలయాల్లోని అధ్యాపకులు, విద్యార్థులు చాలా మంది పై సంస్థల్లో ఏదో ఒక దానితో మమేకం కావడం వల్ల ఆయా గ్రూపు విప్లవ భావజాలం క్రమంగా విస్తృతమవసాగింది. అయితే కాలక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా చైనాలో మావోమరణం పలచబడింది. తరువాత కమ్యూనిజం కాన్సెప్ట్ మారింది.1980లో అప్పటి చైనా నాయకుడు డెంగ్ జియావోపింగ్ ప్రవేశపెట్టిన సంస్కరణలను, ఆర్థిక ఎదుగుదలకు ఇచ్చిన ప్రాధాన్యతను ఉమ్మడి ఎపిలోని విప్లవ గ్రూపులు పసిగట్టలేకపోయాయి. మావోబోధనలు ఇంకా ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయన్న భ్రమలో ఉండటం వల్ల వాస్తవ స్థితిని, ప్రపంచగతిని పసిగట్టడంలో విఫలమయ్యాయి. వాస్తవానికి అత్యయిక పరిస్థితిలోని నియంతృత్వ ధోరణికి వ్యతిరేకంగా గళమెత్తి, పిడికిలి బిగించినవారు చివరకు కమ్యూనిస్టు నియంతృత్వానికి జై కొట్టడం, అది మినహా మానవాళికి సంక్షేమం లేదు. సమసమాజం కేవలం కమ్యూనిజం నియంతృత్వ మూల సూత్రాల ద్వారానే సాధ్యమని దండకారణ్యంలోకి మకాం మార్చి తరువాత మావోయిస్టులుగా మారి దశాబ్దాలుగా నియంతృత్వ విధానాల అమలుకై అమాయకులను బలితీసుకుంటున్న వైనం నిత్యం కనిపిస్తోంది. తాజాగా ఛత్తీస్‌గఢ్ టేకల్ గూడెం సమీప అడవుల్లో సిఆర్‌పిఎఫ్ క్యాంప్ సమీపాన ఆధునిక మందుపాతర పేల్చి ఇద్దరు కోబ్రాజవాన్లను పొట్టనపెట్టుకున్నారు. ఈ క్రమంలో ఎందరో ఆదివాసీలను ఇన్‌ఫార్మర్లపేర హతమార్చారు. ఒకదశలో ఆదివాసీ గూడాలలోని పాఠశాల భవనాలను, వంతెనలను పేల్చేశారు. దండకారణ్యంలో తమ జనతన సర్కారే కొనసాగుతోందంటూ భద్రతా బలగాలను రానీయకుండా మెరుపుదాడులు చేసి, మందుపాతరలు పేల్చి పెద్ద సంఖ్యలో భద్రతా బలగాలను హతమార్చిన సంగతి విదితమే. భూస్వామ్య,సామ్రాజ్యవాద నియంతృత్వాన్ని తుదముట్టించాలని బయల్దేరిన నక్సల్స్ ఎమర్జెన్సీని తూర్పారపట్టి, అందుకు వ్యతిరేకంగా అజ్ఞాతంగానైనా ఉద్యమించి చివరకు కమ్యూనిస్టు నియంతృత్వం నెలకొల్పుతామని, అందుకు ఎత్తిన తుపాకి దించబోమని, తుపాకి బరువైతే భుజం మార్చుకుంటాం తప్ప కిందపెట్టమని ప్రతిజ్ఞ చేస్తే ప్రజాస్వామ్య యుగంలో అదెంత అప్రాసంగికమో, తెలియకపోతే ఎలా మిత్రమా? ఇటీవల దొంగనోట్ల ముద్రణ, చలామణిలో మావోయిస్టులు ఆరితేరారని వార్తలు వెలువడిన నేపథ్యంలో మావోయిస్టుల నియంతృత్వపోకడలు ఎంత దిగజారుడు తనానికి నిదర్శనమో తేటతెల్లమవుతోంది.వారిదెంత డొల్లవాదనో బట్టబయలయింది. ఎమర్జెన్సీని వ్యతిరేకించినట్టుగానే మావోల నియంతృత్వాన్ని అందరూ ఎండగట్టాల్సిన సమయమిది. ●

# రాజ్యాంగంపై ఇదేనా మీ గౌరవం?




## విపక్షాలు తమ ప్రవర్తనతో రాజ్యసభను అవమానపరిచాయి: ప్రధాని మోడీ

### రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని అడ్డుకున్న విపక్షాలు, వాకౌట్

**న్యూఢిల్లీ, జులై 3:** రాజ్యసభలో మోడీ ప్రసంగిస్తుండగా ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. దీంతో ఛైర్మన్ ధన్‌ఖడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు తమ ప్రవర్తనతో రాజ్యసభను అవమానపర్చాయని ప్రధాని మోడీ దుయ్యబట్టారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోడీ నేడు రాజ్యసభలో సమాధానమిచ్చారు. అయితే, ఆయన మాట్లాడుతుండగా.. విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేశాయి. దీనిపై ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వారు రాజ్యాంగస్ఫూర్తిని కాలరాస్తున్నారంటూ ఛైర్మన్ దుయ్యబట్టారు. ప్రధాని మోడీ ప్రసంగంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విపక్ష ఎంపీలు గట్టిగట్టిగా నినాదాలు చేశారు. వారి ఆందోళన నడుమే మోడీ ప్రసంగం కొనసాగించగా.. ప్రతిపక్ష ఎంపీలు సభ నుంచి వెళ్లిపోయారు. దీంతో మోడీ ప్రసంగాన్ని నిలిపివేశారు. ఈ పరిణామలపై రాజ్యసభ ఛైర్మన్ మాట్లాడుతూ.. 'విపక్ష నేతలు సభను కాదు. మర్యాదను విడిచివెళ్లారు. ప్రజాస్వామ్యాన్ని అవమానించారు. సభలో ప్రతి సభ్యుడికి అకాశం ఇస్తున్నాం. కానీ, వారు రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్నారు. రాజ్యాంగంపై హేళనగా ప్రవర్తించడం సమంజసం కాదు. రాజ్యాంగం అనేది చేతిలో పుస్తకం కాదు. జీవితానికి మార్గదర్శకం' అని విపక్షాలపై మండి పడ్డారు. అనంతరం మోడీ తన ప్రసంగాన్ని కొనసాగించారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న పార్టీ వరుసగా మూడోసారి విజయం సాధించింది. ఇది సాధారణ విషయం కాదు. పదేళ్లుగా సేవ భావంతో ఏన్డీయే ముందుకెళ్తోంది.

మాపాలనను ప్రజలు మరోసారి సమర్థిం చారు. దేశానికి సేవచేసే వారినే ప్రజలు ఆశీర్వదించారు. మాపై వారు చూపిన విశ్వాసానికి గర్వంగా సేవచేసే ఓటర్లు సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చి.. విభజన ఎజెండాను ఓడించారు. ఈ పరిణామాలతో కొందరు అసంతృప్తిగా ఉన్నారు. దేశ ప్రజలు నిర్ణయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఫలితాలు వచ్చినప్పటి నుంచి ఓ కాంగ్రెస్ నేత పదే పదే మమ్మల్ని 'మూడో వంతు ప్రభుత్వం' అని మోడీ కాంగ్రెస్‌ను దుయ్యబట్టారు. విపక్షాల హయాంలో రిమోట్ కంట్రోల్ పాలన నడిచేదంటూ సోనియాగాంధీని ఉద్దేశిస్తూ ఎద్దేవా చేశారు. రాజ్యాంగంపై దాడి చేస్తున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తోన్న ఆరోపణలను ప్రధానితిప్పికొట్టారు. 'రాజ్యాంగం అంటే కేవలం ఆర్టికల్స్ అనుసరించడం మాత్రమే కాదు. అది లైట్‌హౌస్‌లా మనకు మార్గనిర్దేశం చేస్తుంది. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలుజరపాలి' అని మోడీ వివరించారు. ఆర్థిక వృద్ధిలో భారత్‌ను పది నుంచి ఐదో స్థానానికి తీసుకొచ్చామని.. రానున్న ఏళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థను మూడో స్థానానికి చేరుస్తామన్నారు.



కర్ణాటక ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం చిక్‌మగళూరులో సైకిల్ ప్రదర్శన జరిపిన బిజెపి కార్యకర్తలు

## ఎగువసభలో విపక్షంతో కలిసి వాకౌట్‌చేసిన ఒకప్పటి మిత్రపక్షం



**న్యూఢిల్లీ,జులై 3:** ఒకప్పుడు బిజెపికి మిత్రపక్షంగా ఉన్న నవీన్‌పట్నాయక్ ఆధ్వర్యంలోని బిజు జనతాదళ్ ఈసారి ప్రతిపక్షంతో జతకలిసింది. రాజ్యసభలో ప్రతిపక్షాల వాకౌట్ సందర్భంగా ఇతర విపక్షనేతలతోకలిసి బిజెడి ఎంపిలు సైతం వాకౌట్‌చేసారు. పార్టీకి రాజ్యసభలో తొమ్మిది మంది ఎంపిలున్నారు. యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీపైచేసిన వ్యాఖ్యలకు నిరసనగా విపక్షం మొత్తం వాకౌట్‌చేసింది. ఈ వ్యక్తులు ప్రభుత్వాలను ఆటోపైలట్; రిమోట్‌పైలట్ మాదిరిగా నడపాలని భావిస్తున్నారని, పనిచేసి మన్ననలు పొందడంపై వారికి నమ్మకం ఉండదని, వారికి ఎలా వేచిచూడాలో బాగా తెలుసునని ప్రధానిమోడీ సోనియానుద్దేశించి చేసిన వ్యాఖ్యలపై విపక్షం పెద్దపెట్టున నినాదాలుచేస్తూ వాకౌట్‌చేసింది. రాజ్యసభలో విపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే జోక్యంచేసుకుంటానని అనుమతించాలని ఛైర్మన్ జగదీప్ ధంకర్‌ను కోరితే ఆయన మీ వైఖరి సజావుగా లేదంటూ తిరస్కరించారు. దీనితో మొత్తం బిజెపితోపాటు మొత్తం విపక్ష సభ్యులాంతా వాకౌట్‌చేసారు. గడచిన ఏడాది కాలంగా నవీన్‌పట్నాయక్ బిజెడి పార్టీ వివాదాస్పద బిల్లులు రాజ్యసభలో ఆమోదించుకోడానికి బిజెపికి ఉపయోగపడింది. అయితే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరికి వారుపోటీచేయడంతో బిజెపి అధికారంలోకి వచ్చింది. పార్టీకి లోక్‌సభలోకూడా ఒక్కస్థానం కూడారాలేదు. మొత్తం 12స్థానాలు కోల్పోయింది. పట్నాయక్ 24 ఏళ్ల రాష్ట్ర నాయకత్వానికి గండిపడింది. జమ్ముకాశ్మీర్‌లో 370వ అధికరణం రద్దు, రెండు కేంద్రపాలితప్రాంతాలుగా ఏర్పాటు, యుఎపిఎ చట్టానికి సవరణలు, సమాచారహక్కు చట్టం, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు రాజధాని అధికారులపై పూర్తిపట్టు కల్పిస్తూజారీచేసిన బిల్లులకు మద్దతు పలికింది. ఈసారి మాత్రం రాజ్యసభలో బిజెపి, కాంగ్రెస్‌లతో అంటీముట్టనట్లు వ్యవహరిస్తోంది. కేంద్రానికి అంశాలవారీగా మద్దతిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత పట్నాయక్ తన ఎంపిలందరినీ మరింత పటిష్టమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని సూచించారు. బిజెడి రాజ్యసభా పక్ష నాయకుడు సస్మిత్‌పాత్రా మాట్లాడుతూ ఒడిశా ప్రయోజనాలనునిర్లక్ష్యంచేస్తున్న కాంగ్రెస్‌పై పోరాటం తప్పదని అన్నారు. కేవలం కీలక అంశాలపై మాట్లాడమే కాదు, ఒడిశా ప్రయోజనాలను విస్మరిస్తే తప్పకుండా ప్రతిఘటిస్తామన్నారు. బిజెడి ఎంపిలకు స్పష్టమైన ఆదేశాలిచ్చారని పార్లమెంటులో ఒడిశా ప్రజల హక్కులకోసం విజృంభిసానతమన్నారు. బిజెపికి మద్దతు ఉండదని, కేవలం ప్రతిపక్షంగా మాత్రమే ఉంటామన్నారు. ఒడిశాప్రయోజనాలకోసం ఏస్థాయికైనా పోతామని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఒడిశా సహేతుకమైన డిమాండ్లను విస్మరిస్తోందని దుయ్యబట్టారు.



## డిక్టేటర్ ఎవరో ఇప్పుడు చెప్పండి

### మోడీ, రాహుల్ విడియోలు షేర్ చేసిన బిజెపి

**న్యూఢిల్లీ, జులై 3:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతోంది. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర విపక్ష నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని మోడీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ నేపథ్యంలో మోడీ, రాహుల్ లోక్‌సభలో వ్యవహరించిన తీరును చూపిస్తూ బిజెపి కొన్ని దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేసింది. వీటిని చూస్తే నియంతలా ప్రవర్తించేది ఎవరో తెలుస్తుందని వ్యాఖ్యానించింది. రెండు విరుద్ధమైన దృశ్యాలివి. మొదటి వీడియోలో సభలో నిబంధనలు ఉల్లంఘించాలని, వెల్‌వైపు దూసుకెళ్లాలని, ప్రధాని ప్రసంగానికి ఆటంకం కలిగించాలని రాహుల్ ఎంపిలకు సూచిస్తున్నారు. మరోవైపు ఇంకో వీడియోలో తనకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న ఎంపికీ ప్రధాని మోడీ తాగేందుకు నీరు అందించారు. ఇక్కడ నియంత ఎవరు? అసలు రాహుల్‌కు లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉండే అర్హత ఉందా? అని బిజెపి నేత షెహజాద్ పూనావాలా విమర్శించారు. ఆయన షేర్ చేసిన ఒక వీడియోలో విపక్ష ఎంపిలకు రాహుల్ ఏవో సూచనలు చేయడం కనిపిస్తోంది. ఇంకోదాంట్లో ఒక ఎంపికి మోడీ మంచినీటి గ్లాసు అందించగా సదరు నేత సున్నితంగా తిరస్కరించారు. కానీ పక్కనే ఉన్న మరో విపక్ష ఎంపి మాత్రం ఆ గ్లాసు తీసుకుని, మంచినీళ్ల తాగారు. లోక్‌సభలో రాహుల్ చేసిన ప్రసంగంపై మోడీ తీవ్ర విమర్శలు చేశారు. ఆయనది పిల్లచేష్ట అని, వంద సీట్లు గెలుచుకోకపోయినా, తమపై గెలిచినట్లు చూపించుకోవాలని అనుకుంటున్నారని దుయ్యబట్టారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా ఓటమి చవిచూడాల్సి వచ్చినందుకు కొందరు పడుతున్న బాధను తాను అర్థం చేసుకోగలనన్నారు. వారు ఆత్మవిమర్శ చేసుకోకుండా, అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మోడీ వ్యాఖ్యలపై ఖర్గే ధ్వజం

### నీట్‌నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రధాని యత్నం: అఖిలేష్

**న్యూఢిల్లీ, జులై 3 :** కాంగ్రెస్‌ను 'పరాన్న జీవి' అంటూ మోడీ చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. 2021లో రైతులు నిరసన చేపట్టినప్పుడు అదే మాట అన్నారని, మళ్లీ అదే మాట అంటూ అవమానిస్తున్నారన్నారు. లోక్‌సభ విపక్షనేత రాహుల్ గాంధీవి పిల్లచేష్టలు అని ప్రధాని నరేంద్రమోడీ అన్న వ్యాఖ్యలపై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు తీవ్ర అభ్యంతరం తెలిపాయి. లోక్‌సభలో ప్రధాని మాట్లాడుతూ.. విపక్షనేత రాహుల్ గాంధీవి పిల్ల చేష్టలు అని ఎద్దేవా చేశారు. కేవలం సానుభూతి పొందడం కోసమే సభలో కాంగ్రెస్ కొత్త నాటకాలు ఆడుతోందని ఆరోపించారు. 'దేశంలో ఆర్థిక అరాచకత్వం సృష్టించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఓటమిని అంగీకరించకుండా అహంకారంతో ప్రవర్తిస్తోంది. ఒబిసిలను దొంగలుగా సంభోదించినందుకు వారికి శిక్షపడింది. దేశ అత్యున్నత న్యాయ స్థానంపై బాధ్యతారాహిత్య వ్యాఖ్యలకు వారు క్షమాపణ చెప్పాల్సి వచ్చింది. సందర్భానికి తగ్గట్టు స్వరం మార్చే అలాంటి నేత ఇలాంటి అరాచకమైన మార్గాన్ని ఎంచుకోవడం.. దేశాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేయడమే.. వారి మాటతీరు, వ్యవహార శైలి బాగా లేదు. సభలో ఉన్నట్టుండి ఎవరివద్దకో వెళ్లి కౌగిలించుకుంటారు..లేదంటే సభలో కూర్చొని కన్నుకొడతారు.

60ఏళ్లు దేశాన్ని పాలించిన పార్టీకి అనుభవజ్ఞులైన నాయకులున్నా అరాచక, అబద్ధాల రహదారిపై వెళ్లాలనుకోవడం అత్యంత ఆందోళనకరం. అందుకే వారితో ఒరిగేదేమీ లేదని ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారు'అని మోడీ అన్నారు. దీనిపై ప్రతిపక్షాలు స్పందిస్తూ.. ఈ ఎన్నికల్లో 140కోట్ల మంది భారతీయులు మీతో ఒరిగిందేమీ లేదని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తెలియజేశారని విమర్శించాయి. కాంగ్రెస్‌ను 'పరాన్న జీవి' అంటూ మోడీ చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్ వేదికగా స్పందించారు. 2020-21లో రైతుల నిరసన సమయంలో వారిని ఉద్దేశించి మోడీ అదే పదాన్ని ఉపయోగించారు. ఈ రోజు కాంగ్రెస్‌ను అలాగే అవమానిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 140 కోట్ల మంది భారతీ యులు మీ ప్రభుత్వంతో ఒరిగిందేమీలేదని చెప్పకనే చెప్పారు. మోడీజీ మీరు ముందు ప్రజలు మనోభావాలను అర్థం చేసుకోండి. నియంతృత్వాన్ని వదిలివేయండి' అని కాంగ్రెస్ చీఫ్ పేర్కొన్నారు.



సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ.. నీట్‌పై ఎవరూ ప్రశ్నలు వేయకూడదని ప్రధాని ఈ విషయాలన్నీ మాట్లాడుతున్నారు. పిల్ల చేష్టలు అని మాట్లాడేవారే పిల్ల చేష్టలు చేస్తుంటారు. ఎందుకంటే ప్రజలు ఎన్నుకున్న నాయకులగురించి ఇటువంటి వ్యాఖ్యలు చేయకూడదని వారికి తెలియదు. కేంద్ర ప్రభుత్వంలో ఇప్పటికీ ఎంతో మంది చేతకాని పిల్లలు ఉన్నారు. వారు దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకోలేరు' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## హత్రాస్ తొక్కిసలాట అనంతరం బాబా ఎక్కడ?



**లక్నో, జులై 3:** హత్రాస్ తొక్కిసలాట ఘటనలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కన్పించకుండా పోయిన భోలే బాబా కోసం గాలిస్తున్నారు. మరోవైపు ఈ ఘటనపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో భోలే బాబా సత్సంగ్ కార్యక్రమం పలు కుటుం బాల్లో తీరని విషాదం నింపింది. బాబా పాద దూళి కోసం జనం ఒక్కసారిగా ఎగబడడంతో భారీ తొక్కిసలాట చోటు చేసుంది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 121కి చేరింది. కాగా.. ఈ విషాదం తర్వాత భోలే బాబా ఆచూకీ తెలియ రావట్లేదు.

ఆయన కోసం పోలీసులు గాలిస్తున్నారు. 'తొక్కిసటాల తర్వాత ఘటన జరిగిన క్యాంపస్‌లో భోలే బాబా కన్పించలేదు. ఆయన ఇక్కడ లేరు' అని డీఎస్పీ సునీల్‌కుమార్ వెల్లడిం చారు. ప్రస్తుతం ఆయన ఎక్కడున్నారన్నది ఇంకా తెలియ రాలేదు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు సత్సంగ్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ముఖ్య సేవాదార్ దేవ్‌ప్రకాశ్ మధుకర్, ఇతర ఆర్గనైజర్ల పేర్లను ఎఫ్‌ఐఆర్‌లో చేర్చారు. బాబా పేరును ఇందులో పేర్కొనలేదని పోలీసులు తెలిపారు.

**సత్సంగ్‌కు 2.5 లక్షల మంది..**

హత్రాస్ జిల్లా ఫుల్‌రయీ గ్రామంలోని ఓ ఖాళీ ప్రదేశంలో తాత్కాలిక షెడ్లు వేసి ఈ సత్సంగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 80 వేల మంది వరకు హాజరయ్యేందుకు పోలీసులు అనుమతినిచ్చారు. కానీ 2.5 లక్షల మందికిపైగా వచ్చినట్లు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈఘటనపై దర్యాప్తు నిమిత్తం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. మరోవైపు, హాథ్రస్ ఘటనపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. గతంలో జరిగిన తొక్కిసలాట ఘటనల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని, దీనిపై కఠిన మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషన్ అభ్యర్థించారు. అటు ఘటనపై సిబిఐ దర్యాప్తు చేపట్టాలని అలహాబాద్ హైకోర్టులో మరో వ్యాజ్యం దాఖలైంది.

## జికావైరస్‌పై రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్

### పుణేలో మరో రెండు కేసులు నమోదు

### గర్భిణులకే జికావైరస్ ముప్పు ఎక్కువ!



**ముంబయి, జులై 3:** మహారాష్ట్రనుంచే జికా వైరస్ కేసులు పెరుగుతుండటంతో కేంద్ర ఆరోగ్యశాఖ రాష్ట్రాలను అలర్ట్‌చేసింది. ముఖ్యంగా గర్భిణీలపై ఎక్కువ శ్రద్ధచూపించాలని, జికావైరస్ పాజిటివ్ ఉన్న మహిళల గర్భంలో పిండం పెరుగుదలపైనా పరిశీలనచేయాలని సూచించింది. ఆసుపత్రుల్లో ఇందుకు సంబంధించిన ఆరోగ్య సౌకర్యాలు, అన్ని వనరులు కల్పించాలని, అంతేకాకుండా ఏడీస్ దోమలరహితప్రాంతాలుగా ఆసుపత్రులను తీర్చిదిద్దాలని ఆదేశించింది. అంతేకాకుండా నివాసిత ప్రాంతాల్లో దోమల నిర్మూలనకు ఎక్కువప్రాధాన్యత ఇవ్వాలని, నివాసితులను కూడా అప్రమత్తంచేయాలని సూచించింది. నివాసితప్రాంతాలు, ఉద్యోగులు పనిచేసే ప్రాంతాలు, నిర్మాణ ప్రాంతాలు, వైద్య కేంద్రాలు, పాఠశాలల్లోను దోమల నిర్మూలనకు ఎక్కువ కృషిచేయాలని సూచించింది.అదనంగా జికావైరస్ ఇపుడు పూణెప్రాంతంలో మరింతగా ప్రభలుతోంది. ఇప్పటికే నాలుగు కేసులు నమోదుకాగా పూణెలో మరో రెండు కేసులు నమోదయ్యాయి. ఎరండ్‌వాణెలో ఒక గర్భిణీకి సైతం ఈ వైరస్ సోకినట్లు తేలింది. ఒక వైద్యుని కుమార్తెకు మొట్టమొదటిగా ఈ కేసునమోదయింది. అదేప్రాంతంలో మరో రెండు కేసులు వెలుగులోకి వచ్చాయి. వైరస్ సోకిన కుటుంబాల నుంచి రక్తనమూనాలుసేకరించి పరీక్షలకు పంపించినట్లు తెలిపారు. పూణె మున్సిపల్ కార్పొరేషన్ వైద్య అధికారి డా.కల్పనాబలివంత్ మాట్లాడుతూ 25 నమూనాలుసేకరించామని, వీటిలో 12 వరకూ ఎరండ్‌వానేలోను, మరో ఏడు గర్భిణీలనుంచి సేకరించామని, వీటిలో కేవలం రెండు మాత్రమే పాజిటివ్ వచ్చినట్లు చెప్పారు. అదనంగా మరో 13 నమూనాలను ముంధ్వానుంచి సేకరించామని, అయితే పాజిటివ్ రాలేదని ఆమె తెలిపారు. జికావైరస్ సోకిన గర్భిణీలకు ఎక్కువ సమస్యలుంటాయని, ముందుగా స్కానింగ్‌చేయించుకోవడం ఉత్తమమనిఅన్నారు. అలాగే పూణె మున్సిపల్ కార్పొరేషన్‌కూడా పౌరులను అప్రమత్తంచేసింది. పోలీస్ శాఖసైతం ఈ వైరస్‌కు సంబంధించి ప్రజలను అప్రమత్తంచేస్తూ నివాసిత ప్రాంతాలను పరిశుభ్రం చేసుకోవాలని హెచ్చరికలు జారీచేసింది.



## 17.42 గంటల్లో ఇంగ్లిష్ ఛానల్ ఈదిన భారతీయ మాతృమూర్తి

**న్యూఢిల్లీ, జులై 3:** ఇంగ్లిష్ ఛానల్‌ను ఈదిన మొదటి భారతీయ మాతృమూర్తిగా మహారాష్ట్రలోని నాసిక్‌కు చెందిన తన్వీ చవాన్ దేవరె (33) రికార్డు సృష్టించారు. బ్రిటన్‌లోని డోవర్ నుంచి ఫ్రెంచ్ తీరం వరకు 42 కిలోమీటర్ల దూరాన్ని ఇద్దరు పిల్లల తల్లి అయిన తన్వీ 17.42 గంటల్లో చేరుకున్నారు. జూన్ 29 ఉదయం 8 గంటలకు ప్రారంభించి, మధ్యలో ఎలాంటి విశ్రాంతిలేకుండా లక్ష్యం పూర్తి చేశారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లను వేరుచేసే ఇంగ్లిష్ ఛానల్‌ను ఈదడం చాలా కష్టమైన ప్రక్రియ. ఇందుకోసం ప్రతిరోజు 8 నుండి 10 గంటల పాటు అభ్యాసం చేసినట్లు తన్వీ తెలిపారు. 16 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉన్న చల్లటి నీటిలో ప్రయాణాన్ని మొదలుపెట్టినప్పుడు ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయని వివరించారు.

## 132 సీట్ల బస్సు.. విమానం తరహాలో సౌకర్యాలు

### పైలట్ ప్రాజెక్టుపై నితిన్ గడ్కరీ!



**న్యూఢిల్లీ, జులై 3:** వ్యక్తిగత, ప్రజా రవాణాను మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు కాలుష్యం రహిత మార్గాలను అన్వేషిస్తున్నామని కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. కాలుష్యం అనేది దేశంలో అతిపెద్ద సమస్యగా మారిందని, ఈ నేపథ్యంలో వ్యక్తిగత, ప్రజా రవాణాను మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు కాలుష్యరహిత మార్గాలను అన్వేషిస్తున్నామని కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఓ జాతీయ వార్తా ఛానల్ ఇటీవల నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. 132 సీట్లతో కూడిన బస్సులను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందుకోసం నాగ్‌పూర్‌లో పైలట్ ప్రాజెక్టు కొనసాగుతోందని చెప్పారు. 'కాలుష్యం ముప్పును ఎదుర్కొనేందుకు దిగుమతి ప్రత్యామ్నాయం, కాలుష్య రహితం ఇంధనం, స్వదేశీ పరిజ్ఞానం, తక్కువ ఖర్చు వంటి పరిష్కార మార్గాలు అవసరం. ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాలు వచ్చాయి. వందల సంఖ్యలో ఇథనాల్ పంపులు ఏర్పాటు కానున్నాయి. రూ. 120 లీటరు పెట్రోల్‌కు ఖర్చుపెట్టే బదులు.. రూ.60తో ఇథనాల్ వాడొచ్చు. డీజిల్ బస్సు కి.మీ. ప్రయాణానికి రూ.115 ఖర్చు అవుతుంది. అదే ఎలక్ట్రిక్ ఏసీ బస్సుకు రూ.50 నుంచి రూ.60 అవుతుంది. దీంతో టికెట్ ధర 15 నుంచి 20 శాతం తగ్గుతుంది' అని నితిన్ గడ్కరీ వెల్లడించారు. 'చెక్ రిపబ్లిక్ వెళ్లినప్పుడు అక్కడ మూడు బస్సులు కలిపి ఒకే ట్రాలీ బస్సుగా ఉండటం చూశాను. ఇక్కడ కూడా టాటా సహకారంతో నాగ్‌పూర్‌లో ఓ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాం. మన ప్రాజెక్టులోనూ 132 మంది కూర్చునే విధంగా బస్సును రూపొందిస్తున్నాం. 40 కి.మీ. దూరంలో వెళ్లాక ఛార్జింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. కేవలం 40 సెకన్ల పాటు ఛార్జింగ్ చేస్తే మరో 40 కి.మీ. దూరం వెళ్లాక ఛార్జింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. కేవలం 40సెకన్ల పాటు చార్జింగ్ చేస్తే మరో 40 కి.మీ. వెళ్లొచ్చు. దీంతో కి.మీ. ఖర్చు రూ. 35 నుంచి రూ. 40 మాత్రమే అవుతుంది' అని కేంద్ర మంత్రి తెలిపారు.

సౌకర్యాలు : 'ఈ బస్సులో విమానంలోలా సీటింగ్,ఎసీ, సీటు ముందు ల్యాప్ టాప్ పెట్టుకొనే సౌలభ్యం ఉండాలని సూచించా. ఎయిర్ హోస్టేస్ మాదిరిగా పండ్లు, ప్యాక్ చేసిన ఆహారం, శీతల పానీయాలు అందించేందుకు 'బస్ హోస్టేస్' ఉంటారు. డీజిల్ బస్సుతో పోలిస్తే దీని నిర్వహణకు 30 శాతం ఖర్చు తగ్గుతుందని అంచనా వేస్తున్నాం. ఒకవేళ సోలార్ పవర్ వినియోగిస్తే ఈ ఖర్చు మరింత తగ్గుతుంది' అని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఇలా దేశంలో కాలుష్యరహిత రవాణా సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు అనేకమార్గాలు అన్వేషిస్తున్నామని చెప్పారు.

## బీహార్‌లో కూలిపోయిన రెండు వంతెనలు

### పక్షంరోజుల్లోనే ఏడు వంతెనలు కూలినట్లుగా నివేదికలు



**పాట్నా,జులై 3:** బీహార్‌లో మరో రెండు వంతెనలు కూలిపోయాయి. ఈ వంతెనలను 35 ఏళ్లక్రితం కట్టినట్లుగా అధికారులు చెపుతున్నారు. ఒక వంతెనను 1998లోను, మరో వంతెనను 2004లోను నిర్మించారు. అప్పటినుంచి వీటికి ఎలాంటి మరమ్మతులు చేయలేదు. బీహార్‌లో ఇలా గడచిన 15 రోజుల్లోనే ఏడు వంతెనలు కూలినట్లుగా తెలుస్తోంది. బీహార్‌లోని సివాన్ జిల్లాలో ఈ రెండు వంతెనలు కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. అయితే ఎలాంటి ప్రాణహాని జరగలేదని తెలుస్తోంది.

జిల్లాలోని డియోరియా బ్లాక్‌తోపాటు మహరాజ్ గంజ్‌ను అనేక గ్రామాలను కూడా కలుపుతుంది. తాజాగా ఈ రెండు వంతెనలు కూలడంతో ట్రాఫిక్‌కు విపరీతంగా అంతరాయం ఏర్పడింది. ఓపక్క భారీ వర్షాలు కురుస్తుండటంతో ఈ వంతెనలు కూలి ప్రజలకు మరింత ఇక్కట్లను పెంచాయి. ఒక వంతెనను ఎంపి ప్రభునాథ్ సింగ్ నిధులు ఆరులక్షల రూపాయలతో నిర్మిస్తే మరో వంతెనను 2004లో అదే ఎంపి నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించారు. గడచిన రెండుమూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కూడా ఒక కారణం అయిందని చెపుతున్నారు. గండకి నదికి భారీ వర్షాల కారణంగా భారీ ఎత్తున వరదలు రావడంతో ఈ వంతెన కట్టడాలు కూలిపోయినట్లు చెపుతున్నారు. 11 రోజులక్రితమే సివాన్‌లో మరొక వంతెన కూలిపోయింది.

జూన్ 22వ తేదీ దరౌండా ప్రాంతంలో ఒక వంతెనలో కొంతభాగం కూలిపోయింది. మధుబని, అరారియా, తూర్పు చంపారన్; కిషన్‌గంజ్ ప్రాంతాల్లోకూడా ఇలాంటి సంఘటనలే నమోదయ్యాయి. బీహార్ ప్రభుత్వం ఈ సంఘటనలపై ఒక కమిటీని నియమించి ఎందుకు ఇలా జరుగుతున్నాయో విచారణ జరిపించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి.

## ఏసిబి వలలో గోపాల్‌పేట తహసిల్దార్ శ్రీనివాసులు

**వనపర్తి ప్రతినిధి జులై 3 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం జింకల బీడు తాండాకు చెందిన మూడవ పాండు అనే వ్యక్తి దగ్గర బుధవారం సాయంత్రం రూ. 8వేలు లంచం తీసుకుంటూ తహసిల్దార్ ఎస్.శ్రీనివాసులు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. మూడవ పాండు తన భార్య పేరున ఉన్న వ్యవసాయ పొలాన్ని నాలా కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ 8వేల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో తహసిల్దార్‌కు బాధితుడు లంచం ఇస్తుండగా ముందస్తు పథకం ప్రకారం వలపన్ని అధికారులు తహసిల్దార్ శ్రీనివాసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్టు చేశారు.


పట్టుబడ్డ తహసిల్దార్ శ్రీనివాసులు

## వైకుంఠపాళి ఆటలో పెద్దపాము కెసిఆర్

### ఎక్స్‌వేదికగా కాంగ్రెస్ సెటైర్లు

**హైదరాబాద్, జులై 3,ప్రభాతవార్త:** తెలంగాణలో ఇందులో మాత్రమే ఉంది అందులో లేదని కాకుండా అన్నింటిలో కెసిఆర్ అవినీతి పాకిందని కాంగ్రెస్ పార్టీ 'ఎక్స్' వేదికపై నుంచి విమర్శించింది. రాష్ట్రంలో పెద్దపాము కెసిఆర్ అని ఆయనను మించిన పాము మరొకటి లేదని ట్వీట్ చేసింది. ప్రజలు పెద్దపాము కెసిఆర్ అని గుర్తించడం వల్లే ఆయన కోరలు పీకి మూలకు కూసోబెట్టింది అని ట్విట్‌లో పేర్కొన్నారు. అలాంటి పెద్దపాము పాములు, తేళ్ళ గురించి మాట్లాడటం విచిత్రంగా ఉందని ఎద్దేవాచేస్తూ పోస్టు ఉంది. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలోనే చెప్పింది పొరపాటున కాంగ్రెస్‌వస్తే రైతుబంధుకు రాం రాం..కరెంటు కాటగలుస్తదని కైలాసం వైకుంఠపాళి ఆటలో మళ్ళీ పెద్దపాము మిగిన్లైతదని మళ్ళా కడమొదటికేస్తుందని అని కెసిఆర్ చెప్పిన మాటలకు స్పందనగా బుధవారం ఈ పోస్ట్ కాంగ్రెస్ చేసింది.


బుధవారం పోలీసు కమాండ్ కంట్రోల్ రూంలో పీస్, వెల్ఫేర్ కమిటీ సభ్యులతో భేటీ అయిన కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి. చిత్రంలో అదనపు సిపిలు విక్రం సింగ్ మాన్ (శాంతి భద్రతలు), విశ్వప్రసాద్ (ట్రాఫిక్), సత్యనారాయణ (హెడ్ క్వార్టర్స్) తదితరులున్నారు

## వరుస పర్వదినాలతో పలు కమిటీ సభ్యులతో కొత్వాల్ భేటీ

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** జంట నగరాలలో త్వరలో మొదలవున్న వరుస పండగలు, ఉత్సవాల నేపథ్యంలో కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పీస్, వెల్ఫేర్ కమిటీ సభ్యులతో బుధవారం భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ భేటీలో సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ చీఫ్ ప్యాట్రన్ హఫీజ్ ముజఫర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి కిషన్ శర్మ సహా అన్ని జోన్లలో వుండే శాంతి సంఘాలు, వెల్ఫేర్ కమిటీల సభ్యులు, నాయకులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జంట నగరాలలో జరిగే అన్ని పండగలు, ఉత్సవాల్లో పీస్, వెల్ఫేర్ కమిటీ సభ్యుల పాత్ర కీలకంగా వుందని అన్నారు. అసాంఘీక శక్తుల ఆగడాలను నిరోధించడంలోనూ వీరి పాత్ర వుందని ఆయన అన్నారు. త్వరలో జంట నగరాలలో జరగనున్న బోనాల వేడుకలు ఆ తరువాత జరిగే గణేష్ ఉత్సవాల సహా ఇతర అన్ని పండగలు, వేడుకలు సాఫీగా సాగేందుకు పోలీసులు చేబట్టే ఏర్పాట్లకు పీస్, వెల్ఫేర్ కమిటీ సభ్యులు తమ సమాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ చీఫ్ ప్యాట్రన్ హఫీజ్ ముజఫర్ హుస్సేన్ మాట్లాడుతూ నగరంలో శాంతిని కాపాడడం తమ అభిమతని, ఈ విషయంలో పోలీసులకు సహకరిస్తామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి కిషన్ శర్మలు మాట్లాడుతూ పోలీసులు చేబట్టే అన్ని ఏర్పాట్లకు తమ సహకారం వుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్లు విక్రంసింగ్ మాన్ (శాంతి భద్రతలు), విశ్వప్రసాద్ (ట్రాఫిక్), సత్యనారాయణ (హెడ్ క్వార్టర్స్) సహా పలువురు డిసిపిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


బుధవారం జరిగిన సాహితీ సప్తాహంలో ప్రసంగిస్తున్న సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి

## ఇనాక్ రచనలు మానవీయ కోణంలో ఆవిష్కృతం

### సాహితీ సప్తాహంలో డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి

**హైదరాబాద్, జులై 3 ప్రభాతవార్త:** ఆచార్య కొలకలూరి ఇనాక్ రచలన్నీ మానవీయ కోణంలో ఆవిష్కృతమై ఉంటాయని ప్రముఖ కవి, సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్సలర్, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన భిన్న సాహితీ ప్రక్రియల పై వారం రోజుల పాటు జరిగే 'సాహితీ సమాలోచన సప్తాహం' కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన మూడవ రోజు ఆచార్య ఇనాక్ కవిత్వంపై డాక్టర్ ఎనుగు నర్సింహారెడ్డి ప్రసంగించారు. తెలుగు జాతికి ఒక వరం, అక్షరస్వరం ఆచార్య కొలకలూరి ఇనాక్ అని అన్నారు. తెలంగాణ పోలీసుహౌజింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త మాట్లాడుతూ సాహిత్యంలో అన్ని ప్రక్రియలలో రచనలు చేసిన గొప్పవ్యక్తి ఆచార్య ఇనాక్ అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంధ్రాచార్యులు ఆచార్య సూర్య ధనంజయ్ మాట్లాడుతూ తెలుగు సాహితీప్రక్రియలలో సాగు చేసి అద్భుతమైన పంటను పండించిన వ్యక్తి ఆచార్య కొలకలూరి ఇనాక్ అని అన్నారు. ఆయన గొప్ప పండితుడు, కవివరేణ్యుల అని, ఆయన సాహిత్యంవిలక్షణంగా వైవిధ్యంగా ఉంటుందన్నారు. చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు డాక్టర్ ఎం.వి.సౌందరరాజన్ మాట్లాడుతూ ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన మునివాహనుడు నాటకం చరిత్ర సృష్టించిందన్నారు. ఈ నాటకంలో తాత్వికత, తర్కం, కళాసౌందర్యం తొణికిసలాడే ఎన్నో సంభాషణలు రాశారన్నారు. కార్యక్రమంలో తిరుమాణి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా ప్రముఖ వీణా విద్వాంసురాలు సుష్మా నిర్వహించిన వీణా కచేరి అందరిని అలరించింది.

## చిన్నారిని బలిగొన్న కలం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** అప్పటి వరకు ఆడుతూ పాడుతూ చిరునవ్వులు విరజల్లిన చిన్నారి తల్లిదండ్రుల నిర్లక్ష్యం కడుపు శోకాన్ని మిగిల్చింది. చిన్నారి పాలిట కలం కత్తి అయ్యింది. కలం కారణంగా చిన్నారి మృత్యువాత పడిన సంఘటన భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో జరిగింది. వివరాలలోకి వెళితే పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీకు చెందిన ఐదేళ్ల వయస్సున్న రియాన్షిక అనే చిన్నారి యూకేజీ చదువుతోంది. కాగా మంగళవారం స్వగృహంలో మంచంపై కూర్చొని రాసుకుంటుండగా ఉండగా హఠాత్తుగా కింద పడడంతో చేతిలో ఉన్న పెన్ను తలలో కుచ్చుకుంది. చిన్నారి బోరున విలపించడంతో గమనించిన తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు హుటాహుటిన స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షలు చేసి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తీసుకెళ్ళాలని సూచించారు. దీంతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించడంతో ఆపరేషన్ చేసి తలకు కుచ్చుకున్న పెన్నును తొలగించి చికిత్స అందిస్తుండగా బుధవారం ఉదయం చిన్నారి రియాన్షిక మృతిచెందింది. చిన్నారి మృతితో సుభాష్‌నగర్ కాలనీలో విషాద


రియాన్షిక(ఫైల్)



చాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. తల్లిదండ్రుల రోధనలు మిన్నంటాయి.

# 20కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యం

### 14వేల నర్సరీల్లో 22 కోట్ల మొక్కలు సిద్ధం

### ఆశా ఫౌండేషన్ సేవలు మెచ్చుకున్న మంత్రులు

### వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు సురేఖ, పొంగులేటి

**సత్తుపల్లి, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 20కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని ఇందుకు రాష్ట్రంలో 14వేల నర్సరీల్లో 22కోట్ల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర అటవీశాఖ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మండలంలోని అటవీశాఖ ఆధ్వర్యంలో గొల్ల గూడెంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో బుధవారం అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రులు మొక్కలు నాటారు. ఇక్కడే అటవీశాఖ ఏర్పాటు చేసిన వివిధ రకాల అటవీ ఉత్పత్తుల స్టాల్స్‌ను, ఫోటో ప్రదర్శనను మంత్రులు తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అక్కడ నుంచి రోడ్డు మార్గాన సత్తుపల్లి జెవిఆర్ డిగ్రీ కళాశాలకు వచ్చిన మంత్రులు వివిధ రకాల అటవీ మొక్కలను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఇద్దరు మంత్రులు మొక్కలు నాటారు. అనంతరం ఈ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వనమ హోత్సవంపై మంత్రులు వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అటవీదేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండాలి, సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు పెంచాలని ఆమె అన్నారు. ప్రతి జిల్లాకు ఈ మొక్కలు పెంచే లక్ష్యం పెట్టడమే కాకుండా ప్రతిశాఖకు మొక్క లునాటే లక్ష్యం నిర్ణయించడం జరిగిందని మంత్రి సురేఖ అన్నారు. ఈ నియోజకవర్గంలో ఆశా ఫౌండేషన్, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రజలకు సేవలు దిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్ దంపతులను మంత్రి కొండా సురేఖ అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, రాష్ట్ర అటవీ పర్యావరణ సైన్స్ టెక్నాలజీ ప్రిన్సిపల్ కార్యదర్శి అహ్మద్ నజీన్, రాష్ట్ర విద్యా మౌళిక సంస్థల చైర్మన్ మువ్వా విజయబాబు, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, కొత్తగూడెం సర్కిల్ ముఖ్య అటవీ సంరక్షణ అధికారి డి.భీమా నాయక్ ప్రసంగించిన వారిలోఉన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ సిద్ధార్థ విక్రమ్‌సింగ్, ఎఫ్ డిఓ మంజుల, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఇంచార్జి స్పెషల్ సంస్థల అదన పుకలెక్టర్ సత్యనారాయణ, జెడ్పి సిఈఓ వినోద్, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు, కల్లూరి ఆర్డీఓ ఎల్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్‌పర్సన్ స్వజనారాణి, ప్రత్యేకాధికారి జయరాజ్, కల్లూరి ఏసీపీ రఘు, సిఐ, అధికారులు పాల్గొన్నారు.


బుధవారం గొల్లగూడెంలో మొక్కలు నాటుతున్న మంత్రులు పొంగులేట, సురేఖ

## పిసిపి అధ్యక్షుడిగా బిసిలకు అవకాశం కల్పించండి

### ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు

### జాజుల శ్రీనివాస్‌గౌడ్ లేఖ

**హైదరాబాద్,జులై 3,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 60శాతం జనాభా కలిగిన బిసిలకు కాంగ్రెస్ పార్టీలో మొదటినుంచి తీరని అన్యాయం జరుగుతుందని, కాంగ్రెస్‌పార్టీలో ఒకే సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని కానీ కాంగ్రెస్ బడుగు బలహీనవర్గాల పార్టీగా గుర్తింపు పొందాలంటే బిసి సామాజిక వర్గానికి పిసిసి పదవి ఇవ్వాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గేను కోరారు. ఈమేరకు బుధవారం పలుఅంశాలతో కూడిన లేఖను ఖర్గే కార్యాలయానికి పంపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సందర్భంలో ఓసి సామాజిక వర్గానికి చెందిన వారు ముఖ్యమంత్రిగా ఉంటే బిసిసామాజిక వర్గానికి సంబంధించిన వారికి పిసిసి అధ్యక్షులుగా అవకాశం కల్పిస్తుండటం ఆనవాయితీగా వస్తుందన్నారు. కావున ఈసారి సిఎంగా రేవంత్‌రెడ్డి ఉన్నందున బిసి వర్గానికి పిసిసి పదవి ఇవ్వాలన్నారు. కావున పార్టీ అధ్యక్షుడిగా రాష్ట్ర పై దృష్టిసారించి బిసిలకు తగిన రాజకీయ అవకాశాలు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని జాజుల పేర్కొన్నారు.

# గంజాయి, ఎల్ఎస్‌డి అమ్ముతున్న ముగ్గురి అరెస్టు

### కొత్త తరహాలో నేరగాళ్ల ఆటకట్టించిన టి.నాబ్, ఉత్తర మండల పోలీసులు

**హైదరాబాద్, (అడ్డగుట్ట) జులై 3, ప్రభాతవార్త:** కాలేజి విద్యార్థులతో పాటు వ్యాపారులకు గంజాయి, ఎల్ఎస్‌డి వంటి ప్రమాదకరమైన మాదకద్రవ్యాలను అలవాటు చేస్తూ వారిని డ్రగ్స్‌కు బానిసలుగా చేస్తున్న ముగ్గురు స్మగ్లర్లను తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టినాబ్)తో పాటు ఉత్తర మండల పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఉత్తర మండల డిసిపి రష్మీ పెరుమాళ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పట్టేందుకు పోలీసులు కొత్త ఎత్తులు వేయసాగారు. ఇప్పటి వరకు డ్ర గ్స్ అమ్మేవారి గురించి సమాచారం సేకరించి వారిని అరెస్టు చేస్తుండగా తాజాగా డ్రగ్స్‌కు బానిసలుగా మారిన విద్యార్థుల సమాచారం సేకరించి, వారిద్వారా నేరగాళ్ల భరతం పట్టసాగారు. కొన్నిరోజుల క్రితం మాదాపూర్‌లో ఈ తరహాలో కొందరు స్మగ్లర్లు దొరికిపోగా తాజాగా ఉత్తర మండల పరిధిలోని కార్ఖానా పోలీసు స్టేషన్‌లో ము గ్గురు స్మగ్లర్లతో పాటు ఎనిమిది మంది గంజాయి వ్యసనపరులు పట్టుబడ్డారు. వాస్తవానికి గంజాయికి బానిసలుగా కొందరు విద్యార్థులు, నిరుద్యోగులు, చిరు వ్యాపారులు మారినట్లు టి.నాబ్ పోలీసులకు సమాచారం అందింది. దీనిపై పక్కా సమాచారం సేకరించిన ఆ విభాగం అధికారులు అనుమానంపై కొందరిని అదుపులోకి తీ సుకుని వారికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఎనిమిది మంది డ్రగ్స్‌కు బానిసలుగా మారినట్లు తేలింది. వ్యసనపరులుగా మారిన వారిలో బోయిన్‌పల్లికి చెందిన ని రుద్యోగి భరణీ కుమార్ (26), పద్మారావునగర్‌కు చెందిన వ్యాపారి రోషన్ సింగ్ (28), బంజారాహిల్స్‌కు చెందిన విద్యార్థి అర్జున్ చౌదరి (19), జూబ్లీహిల్స్‌కు చెందిన వ్యాపారి నిఖిల్ రెడ్డి (29), ఇదే ప్రాంత వ్యాపారి నివాసి సూర్యతేజ (29), రాయదుర్గం నివాసి సాయి చరణ్ రెడ్డి (29), మలక్‌పేట్‌కు చెందిన వ్యాపారి సాయి పృ థ్వీనాథ్ రెడ్డి (26) వున్నారు. వీరికి పరీక్షలు నిర్వహించగా మాదకద్రవ్యాలకు బానిసలుగా మారినట్లు తేలి ంది. వీరిని విచారించగా లంగర్‌హౌజ్‌కు చెందిన మహమ్మద్ అక్రం, కార్ఖానకు చెందిన ప్రణయ్, వెస్ట్ మారెడ్‌పల్లికి చెందిన రోహన్ విలిమమ్స్‌లు తమకు మాదకద్రవ్యాలు అమ్మినట్లు వారిద్వారానే తాము వ్యసనసరులుగా మారా మని చెప్పారు. గంజాయిలో కొత్త రకం ఓసియన్ గ్రౌన్ పేరిట గల సరుకును ఈ ముగ్గురు ఒక గ్రాము నాలుగు వేల రూపాయలకు, ఎల్ఎస్‌డి బ్లాట్ మూడు వేల రూ పాయలకు అమ్మేవారని వారు చెప్పారు. దీంతో టి.నాబ్ పోలీసులు, కార్ఖాన పోలీసుల సహకారంతో మహమ్మద్ అక్రం, ప్రణయ్, రోహన్ విలిమమ్స్‌లను బుధవారం అరెస్టు చేసి విచారించగా తమ నేరాన్ని అంగీకరించారు. వీరి వద్ద కొంతమేర గంజాయి పట్టుబడినా వీరు చాలా మంది విద్యార్థులతో పాటు ఇతరులను డ్రగ్స్‌కు బాని సలుగా మార్చినట్లు తేలింది. ఇందులో షాద్‌నగర్‌కు చెందిన సింబోయిసిస్ విద్యా సంస్థలో ఉన్నతవిద్యను అభ్యసిస్తున్న 20 మంది విద్యార్థులు కూడా వున్నట్లు తేలిం ది. వీరిని పిలిపించి పరీక్షలు చేశాక, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి ఆనక నిబంధనల ప్రకారం డి అడిక్షన్ కేంద్రానికి తరలించనున్నారు. కాగా బుధవారంపట్టుబడ్డ ఎనిమిది మందిని కూడా ఈ కేంద్రానికి తరలించనున్నారు. కాగా మాదకద్రవ్యాలపై సమాచారం వుంటే పోలీసులకు తెలపాలని డిసిపి రష్మీ పెరుమాళ్ కోరారు. ఈ సమావేశంలో టి.నాబ్ ఎస్పి సాయి చైతన్య పాల్గొన్నారు.


కాలేజి విద్యార్థులకు గంజాయి, ఎల్ఎస్‌డి అమ్ముతున్న నేరగాళ్ల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న ఉత్తర మండల డిసిపి రష్మీ పెరుమాళ్. చిత్రంలో టి.నాబ్ ఎస్పి సాయి చైతన్య తదితరులున్నారు

## రామగుండం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని జెన్కో ద్వారానే నిర్మించండి

### ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు పవర్ ఎంప్లాయిస్ జెఎసి వినతి

**హైదరాబాద్,జులై 3,ప్రభాతవార్త:** రామగుండం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని జెన్కోచేతనే నిర్మించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను కోరింది. ఈమేరకు బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలతో కూడిన వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల టిజిజెన్‌కోకి చెందిన రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌ను మూసేసి సుమారుగా 580 ఎకరాల స్థలాన్ని సింగరేణికి అప్పగించి సింగరేణిచేత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించాలని ఆలోచిస్తున్నారని దీంతో విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. కావున ప్రభుత్వం చేపట్టే నూతన ప్రాజెక్టులన్నింటిని వందశాతం ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి జెన్కో ద్వారానే నిర్మించాలన్నారు. అలాగే విద్యుత్ ఉద్యోగుల పెన్షన్ ట్రస్ట్‌కు సంబంధించి జెన్కోకు ఏపీ నుంచి 2478కోట్లు, ఏపీ ట్రాన్స్‌కో నెంచి తెలంగాణ ట్రాన్స్‌కోకు 914కోట్లు మొత్తం ఏపీ విద్యుత్ సంస్థలనుంచి తెలంగాణ విద్యుత్ సంస్థలకు 3342 కోట్లు రావాల్సి ఉందన్నారు. కావున ఈమొత్తాన్ని 6న జరగబోయే ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చిచే తెలంగాణ విద్యుత్ సంస్థలకు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ రత్నాకర్‌రావు, కోకన్వీనర్ బిసిరెడ్డి, వైస్ చైర్మన్ అనిల్‌కుమార్, సదానందం, నారాయణరెడ్డి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.


భట్టికి వినతిపత్రం ఇస్తున్న రత్నాకర్‌రావు, బిసిరెడ్డి, సదానందం తదితరులు

## త్వరలో ప్రభుత్వానికి రవాణా శాఖ అధికారుల నివేదిక

### ఆదాయ మార్గాల అన్వేషణపై పలు రాష్ట్రాల్లో పర్యటన

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖకు అధిక ఆదాయం వచ్చేలా చేపట్టాల్సిన చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఇతర రాష్ట్రాలు రవాణా శాఖలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం పలు రాష్ట్రాలలో పర్యటించింది. ముందుగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్రలో బృందాలు పర్యటించింది. రెండు రోజుల క్రితం తమిళనాడులో రంగారెడ్డి జిల్లా డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం అధికారుల బృందం బయల్దేరి వెళ్లింది. ఈ బృందంలో ఉప్పల్ ఆర్టీవో వాణి, కామారెడ్డి ఎంవీఐ జింగి శ్రీనివాస్ ఉన్నారు. తమిళనాడు రాష్ట్రంలో అమలవుతున్న విధానాలను రెండు రోజుల పాటు ఈ బృందం అధ్యయనం చేసింది. ఇందులో భాగంగా ఆ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ షణ్ముగ సుందరంతో భేటీ అయ్యారు. గత మూడేళ్ల నుంచి రెవెన్యూ, మెయింటెనెన్స్ ఆఫ్ సెల్ఫ్ లైఫ్ ఆఫ్ రికార్డ్ తదితర అంశాలపై తమిళనాడులో అమలవుతున్న తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నట్లు డీటీసీ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే, మంగళవారం ఆ రాష్ట్రంలో ఆర్టీవో కార్యాలయాల నిర్వహణ, పనితీరును పరిశీలించింది. కాగా, తెలంగాణ అధికారుల బృందం అధ్యయనానికి వీలుగా తమిళనాడు జేటీసీ సురేశ్, ఆర్టీవో సంపత్ కుమార్, ఎంవీఐ కార్తీక్‌లను ఆ రాష్ట్ర రవాణా శాఖ నియమించింది. కాగా, అధ్యయనం చేసిన అంశాలను త్వరలోనే కమిషనర్‌కు నివేదిక రూపంలో సమర్పిస్తామని ఈ సందర్భంగా చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టండి

### డీఎంఈ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ధర్నా

**హైదరాబాద్, జులై3, ప్రభాతవార్త:** ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు రావాల్సిన జీతాలు సక్రమంగా చెల్లించకుండా యాజమాన్యాలు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం కోఠిలోని వైద్య విద్య సంచాలకుల కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. జీవో నం. 60ని టెండర్ షెడ్యూల్‌లో పెట్టి దానిని అమలు చేయకుండా కాంట్రాక్ట్ కార్మిక చట్టాలను అమలు చేయకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ కాంట్రాక్టర్ల కింద దాదాపు 20 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారనీ, 2022లో టెండర్ పిలిచిన సందర్భంగా వారికి జీవో నం.60 ప్రకారం జీతాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

అయితే, ఆ జీవో ప్రకారం కార్మికులకు రూ.13,600 జీతం చెల్లిం చాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా అతి తక్కువ జీతాలు చెల్లిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ఏ ఆసుపత్రిలో కూడా జీవో నం. 60 ప్రకారం జీతాలు చెల్లిస్తున్నట్లు పొందుపరచి దానిని అమలు చేయకుండా రూ. 12 వేలు జీతం చెల్లించే విధంగా వేరొక సర్క్యులర్ తీసుకొచ్చి అది కూడా అమలు చేయడం లేదని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ లేబర్ చట్టం ప్రకారం నాలుగు పండుగ సెలవులు, నాలుగు జాతీయ సెలవులు, 16 ఆర్జిత సెలవులు కలిపి మొత్తం 23 సెలవులు ఇవ్వాల్సి ఉండగా, వాటిని సైతం ఇవ్వకుండా అన్యాయంగా వ్యవ హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, కార్మికులకు రూ.3200 పీఎఫ్ జమ చేయాల్సి ఉండగా, కేవలం రూ.1500 మాత్రమే జమ చేస్తున్నారనీ, కార్మికులతో నిత్యం అనేక పనులు చేయించుకుంటున్న అధికారులు వారికి రావాల్సిన జీతం ఇప్పించడంలో పట్టించుకోవడం లేదంటూ డీఎంఈ, టీవీవీపీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

## పంచాయతీరాజ్ శాఖ సెక్రటరీగా లోకేష్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై3:** తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ సెక్రటరీగా లోకేష్‌కుమార్‌కు అదనపు బాధ్యతలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అప్పగించారు. అక్కడున్న సందీప్‌కుమార్ సుల్తానియా బదిలీ అయిన విషయం తెలిసిందే. కాగా, ప్రస్తుతం ఆయన రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయంలో అడిషనల్ సీఈవోగా లోకేష్‌కుమార్ విధులు నిర్వహిస్తున్నారు. ఈమేరకు బుధవారంనాడు సిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

## చిన్నారి ప్రాణాలు బలిగొన్న బైక్ సరదా

**అడ్డగూడూరు,జులై3, ప్రభాతవార్త:** ఇంట్లో మారం చేస్తున్న కుమార్తెను సరదాగా బైక్ పైన తండ్రి బయటికి తీసుకెళ్లగా ఆ సరదా కాస్త చిన్నారి ప్రాణాలను బలిగొన్న సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే చిర్రగూడూరు గ్రామానికి చెందిన మొల్కపురి శివ ఉమారాణి దంపతులు అల్లారుముద్దుగా పెంచుతున్న తన కూతురు ఈశితను ఆమె తండ్రి బైక్ పైన సరదాకు అనంతారం గ్రామ బ్రిడ్జ్ పైకి తీసుకెళ్లాడు. అదే సమయంలో శివకు ఫోన్ రావడంతో శివ బైక్‌ను బ్రిడ్జిపైన పక్కకు ఆపి బైక్ పైనే కూర్చోని ఫోన్ మాట్లాడుతుండగా బైకుపై కూర్చున్న చిన్నారి బైక్ ఆటోమేటిక్ స్టార్ట్ బటన్ నొక్కింది. దీంతో ఒక్కసారిగా బైక్‌తో సహా తండ్రి శివ చిన్నారి ఈశిత బ్రిడ్జి కింద పడిపోయారు. దీంతో చిన్నారి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సూర్యాపేటకు తరలించగా మార్గమధ్యంలో మృతి చెందిందని తండ్రికి స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.



# 'అధ్యక్షుడి'కి ఆషాఢం అడ్డు!

## ఏకాభిప్రాయం కోసం అగ్రనేతల మధ్య ఇంకా కసరత్తు

**హైదరాబాద్, జూలై3,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ సార్థ్యం వహించడానికి రథ సారథి ఎంపిక చేయడానికి ఏఐసిసి బుధవారం చేసిన కసరత్తు నాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో వాయిదాపడింది. ఆశాఢ మాసం వచ్చేలోగా టిపిసిసికి కొత్త అధ్యక్షుడిని ప్రకటించాలని కాంగ్రెస్ శ్రేణులు కోరుకుంటున్నా నాయకుల మధ్య పరస్పర అంగీకారంకు రాకపోవడంతో ఎంపిక ప్రక్రియ వాయిదా వేసినట్లు తెలుస్తోంది. టిపిసి అధ్యక్షుడిని ఈ దఫా బిసి సామాజిక వర్గకంకు బదులు ఎస్సీ,ఎస్టీ సామాజికవర్గం చెందిన వ్యక్తిని నియమించాలనే ఆలోచనతో ఏఐసిసి ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా అణగారిన వర్గాలకు చెందిన వారికి అవకాశం కల్పిస్తే సంస్థాగతంగా కాంగ్రెస్‌కు కలిసివస్తుందనే అభిప్రాయంతో బలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. బిసి సామాజిక వర్గం నుంచి కరీంనగర్‌కు చెందిన ఒక మంత్రి కూడా పోటీపడుతున్నట్లు ఆయన అనుచరులు ప్రచారం చేస్తున్నారు.అవసరమైతే ఆయన మంత్రి పదవికి కూడా రాజీనామాచేసి పార్టీ అధ్యక్షపగ్గాలు అందుకొంటానని తన సన్నిహితుల వద్ద తన మనోగతం ఆవిష్కరిస్తున్నట్లుకూడా ప్రచారం జరిగింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కర్నాటకను ఉదహరిస్తూ తనకు ఆపదవి అందించాలని కోరుకుంటున్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సీతక్క కూడా పదవికోసం అదిష్ఠానం వద్ద పోటీ పడుతున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటూన్నాయి. నిజామాబాద్ మాజీ ఎంపి ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన మధుయాష్కీగౌడ్ కూడ టిపిసిసి అధ్యక్షపదవి ఆశిస్తున్నారు. సురేష్‌షెట్కార్, ఎంపి బలరామ్‌నాయక్, విప్ అడ్లూరి లక్ష్మణ్ ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ పేర్లు తెరపైకి వచ్చాయి. ఏదీ ఏమైనా ఈ సారి మాత్రం ఎస్టీ సామాజిక వర్గానికి మాత్రమే ఇవ్వాలని అదిష్ఠానం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రదేశ్ కాంగ్రెస్ సార్థ్యం బిసిలు ముఖ్యంగా మున్నూరు కాపులే చేయడంతో ఇతర వర్గాలు అసంతృప్తితో ఉన్నట్లు అదిష్ఠానం గ్రహించిందని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ క్రమంలో బలరామ్ నాయక్ లేదా సీతక్కకు నాయకత్వం ఇవ్వడానికి ఇంకా ఏఐసిసి కసరత్తు చేస్తున్నది. ఆశాఢమాసం లోగా ఈ కసరత్తు పూర్తిచేసి అందరిని సంతృప్తి పరిచి నిర్ణయం తీసుకోవాలని చూస్తున్నారు.తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ మాత్రం టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు తెలిసింది. బుధవారం ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే,కార్యదర్శి కెసి వేణుగోపాల్,టిపిసిసి అధ్యక్షుడు సిఎం రేవంత్‌రెడ్డి, టిపిసిసి ఇంచార్జీ దీపాదాస్ సమా వేశమై టిపిసిసి అధ్యక్షుడి విషయంలో ఏకాభ్రిప్ర యాయం రాకపోయినా మరో వారంరోజుల్లో సమావేశం కావాలని నిర్ణయించారు.

**ఎమ్మెల్యే పద్మావతికి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పగ్గాలు మరోమారు చేపట్టడానికి నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్సాహం చూపుతుండటంతో ఆయన సతీమణి ఎమ్మెల్యే పద్మావతికి టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. నారీన్యాయ్ పేరుతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రచార ప్రటాఠోపం నిర్వహిస్తారు కానీ సాధారణ మహిళలకు అవకాశాలు ఇవ్వరని ఏమైన కాంగ్రెస్‌లోని అగ్రతనేతల గొప్పింటి కొన్ని కుటుంబాల మహిళలకు వరసబెట్టి ఒకటికిరెండు పదవులు ఇస్తారని మహిళా కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. సంస్థాగత పదవులు, కార్పొరేషన్ పదవులు ఏవీకూడా సాధారణ మహిళా కార్యకర్తలకు ఇవ్వలేదని మేం శాసనసభ లోక్‌సభ ఎన్నికల్లో ఎంతగానో శ్రమించడం వల్లేకదా పార్టీ అధికారంలోకి వచ్చిందని వారు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ కేవలం కాంగ్రెస్‌లోకి అగ్రవర్ణాలపై చూపిన శ్రద్ద ఇతర సామాజిక వర్గాలపై చూపరని వారిని చులకనగా చూస్తారని ఆరోపణలు కూడా కాంగ్రెశ్రేణులనుంచి గుప్పుమంటున్నాయి. వెనుకబడిన తరగతుల ఓట్లు మాత్రమే కావాలి కానీ వారికి పదవులు ఇవ్వాలనే ఆలోచనలేదని తెలంగాణలోని అతిపెద్ద బిసి సామాజిక వర్గమైన ముదిరాజ్‌లకు కాంగ్రెస్‌లో అవకాశాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని టిపిసిసి పదవి ఆ వర్గంకు ఎందుకు ఇవ్వరని కొంత మంది ప్రశ్నిస్తున్నారు. ఇటీవల జగిత్యాలలో సంజయ్‌కుమార్ చేరికతో జీవన్‌రెడ్డి అలుకపానుపు ఎక్కగా ఆయనను ఏఐసిసి నుంచి మొదలు కొని టిపిసిసి కార్యవర్గం వరకు స్పందించి ఢిల్లీలో బుజ్జగించారని ఒక రెడ్డి సామాజిక నేతలకు మాత్రమే విలువ ఇస్తున్న వీరు అదే ఇతర బిసి నేతలక ఇవ్వడంలేదని గతంలో పొన్నాల లక్ష్మయ్య అలకచెందితే కాటికి కాలుచాపిన వ్యక్తి అంటూ తూలనాడినారని బిసిఎస్సీ ఎస్టీ కాంగ్రెస్ శ్రేణులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. నామినేటెడ్ పదవుల్లో మహిళలకు కనీసం న్యాయం చేయలేదని ఆవేదనతో అసంతృప్తితో ఉన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావ్ అనేక పోరాటాలు చేయగా ఆమెకు గోషామహల్ వంటి ఓడిపోయే నియోజక వర్గంలో నిలిపినారని కాంగ్రెస్‌లోని అణగారిని వర్గాలు చర్చించుకుంటున్నాయి. విజయారెడ్డి, నీల,పద్మ, సింగాపురం ఇందిర వంటి వాళ్ళు సామాన్య కార్యకర్తలుగా ఏ గాడ్‌ఫాదర్ లేకుండా పనిచేస్తుండటంతో వారి కేవలం కరివేపాకుల్లా మాత్రమే ఉపయోగించుకొంటున్నారని ఇలాంటి కానరాని భాస్కరులు అద్దంకి దయాకర్‌లాంటి వారు ఉన్నారని కాంగ్రెస్‌లో అసంతృప్తి నివురుగప్పిన నిప్పులా లోలోపల కుతకుత లాడుతోన్నది.



ఢిల్లీలో బుధవారం విశాఖ స్టీల్ కర్మాగారం సమస్యల గురించి అధికారులతో చర్చిస్తున్న కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి

## విశాఖ ఉక్కుపై సమగ్ర నివేదిక ఇవ్వండి: కేంద్రమంత్రి కుమారస్వామి

**బెంగళూరు,జూలై3,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పునశ్చేతనం చేసి ఆర్థికంగా ఆదుకునేందుకు వెంటనే అక్కడి అధికారవర్గం సమగ్రమైన నివేదికను ఇవ్వాలని కేంద్ర ఉక్కుబారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డి.కుమారస్వామి ఆదేశించారు.ఆయన బుధవారం ఢిల్లీలో కేంద్ర ఉక్కుగనుల కార్యాలయంలో విశాఖస్టీల్స్ అధికారులతో చర్చించారు.ప్రధాని మోదీ దేశంలో ఈఏడాది 300మిలియన్ మెట్రిక్ టన్నుల స్టీల్‌ను సర్కారు ప్రభుత్వరంగ స్టీల్ కర్మాగారాల నుంచి ఉత్పత్తి కావాలని ఆదేశించారు.ప్రధాని సూచనల మేరకు తాను దేశంలోని పబ్లిక్‌సెక్టార్ స్టీల్ కర్మాగారాలను పరిశీలించి వాటి స్థితిగతులను అధ్యయనం చేస్తున్నామని కుమారస్వామి తెలిపారు. విశాఖ స్టీల్స్ కర్మాగారాన్ని సర్కారు సంస్థగానే అబివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళిక కార్మికుల సమస్యలు ఉక్కు ముడిసరుకు సరఫరా,ఇతర విషయాలపట్ల సమగ్రనివేదికను తనకు సమర్పించాలని కుమారస్వామి అధికారులను ఆదేశించారు.ఇటీవల కర్ణాటకలోని భద్రావతిలోని విశ్వేశ్వరయ్య ఐరన్‌అండ్ స్టీల్ కర్మాగారాన్ని పరిశీలించి కర్మాగారం పునశ్చేతనం కోసం నివేదిక ఇవ్వాలని అధికారులను కోరినట్లు చెప్పారు. విశాఖస్టీల్స్ కూడా ఆర్థికసాయం అందిస్తే సరైన పట్టాలమీదకు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.దేశంలోని సర్కారు స్వాదీనంలోని ఉక్కుకర్మాగారాలు స్పెషాలిటి స్టీల్,గ్రీన్‌స్టీల్ ఉత్పత్తుల పట్ల సమగ్రమైన విధా నం అవలంభించి ఉత్పత్తులు ప్రారంభించాలని కోరారు. సమావేశంలో కేంద్ర ఉక్కుశాఖ సహాయమంత్రి భూపతిరాజువర్మ, ఉక్కుశాఖ కార్మదర్శి నాగేంద్ర నాథ్ సిన్హా,శాఖ అదనపు కార్యదర్శి సుకృతి లేఖి,సెయిల్ అధ్యక్షుడు అమరేందు ప్రకాష్, విశాఖ స్టీల్స్ సిఎండి అతుల్‌భట్ తదితర ఉన్నతాధికారులు పాల్గోన్నారు.

# అటు కొనుగోళ్లు-ఇటు చెల్లింపులు

### ముగిసిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ

### 9లక్షల మంది రైతులకు రూ.10,547 కోట్లు

### 3 రోజుల్లోనే రైతు ఖాతాల్లో వేసిన ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై3:** రాష్ట్రంలో యాసంగి మార్కెటింగ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ముగిసింది. 2023-24 సంవత్సరం రబీలో వడ్లు కొనుగోళ్లు వేగంగా పూర్తి చేసిన ప్రభుత్వం అంతే వేగంతో రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యాలయం వెల్లడించింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులకు కేవలం మూడు రోజుల్లోనే చెల్లింపులు పూర్తి చేసినట్లు స్పష్టం చేసింది. మొత్తం 8,99,546 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.10,547 కోట్లు జమ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది.గత ప్రభుత్వం ద్వారా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయినప్పటికీ రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించటంలో విఫలమైందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈసారి రైతులు డబ్బులకు ఎందురు చూసే పరిస్థితి ఉండవద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ ధాన్యం అమ్మిన రైతులందరికీ మూడు రోజుల్లోనే డబ్బులు చెల్లించి కొత్త రికార్డు నెలకొల్పిందని ప్రకటించింది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈ ఏడాది ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను కూడా ముందుగా ప్రారంభించింది. ఏప్రిల్‌లో కాకుండా ఈసారి రెండు వారాలు ముందుగా మార్చి 25వ తేదీ నుంచే కొనుగోళ్లు ప్రారంభించింది. రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 7,178 ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరిచింది. 48లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు గత ఏడాది ఇదే సీజన్‌లో కేవలం 6,889 సెంటర్లు నెలకొల్పింది. జూన్ 30వ తేదీ వరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ముగిసినట్లు ప్రకటించింది. రాష్ట్రమంతటా 48లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ ఏడాది 75.40 లక్షల మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోళ్లు జరుగుతాయని పౌరసరఫరాల శాఖ మొదట్లో అంచనా వేసింది. కానీ,మార్కెట్‌లో మద్దతు ధర కంటే ఎక్కువ రేటు రావటం,ప్రైవేటు వ్యాపారులు పోటీ పడి మంచి ధరలను కొనుగోలు చేయటంతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం అంచనా తగ్గినట్లు తెలిపింది. ఈదురు గాలులు,ఆకాల వర్షాలకు కూడా రైతులు నష్టపోకుండా ఈసారి కొనుగోలు కేంద్రాల్లో పౌరసరఫరాల శాఖ పక్కగా ఏర్పాటు చేసి సిఎం ఆదేశాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం కొనుగోలు చేసినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. గతంలో ధాన్యం కష్టమ్ మిల్లింగ్ చేసే బియ్యం తిరిగి ఇవ్వకుండా బకాయి పడ్డ రైస్ మిల్లర్లకు ఈసారి ధాన్యం కేటాయించలేదు. నూటికి నూరు శాతం కస్టమ్ మిల్లింగ్ రైస్ అప్పగించిన మిల్లర్లకు మాత్రమే ధాన్యం కేటాయించింది. గతంలో సిఎంఆర్‌ను ఇవ్వకుండా పలువురు రైస్ మిల్లర్లు తమ చేతివాటం ప్రదర్శించారు.

ఈ నేపథ్యంలో నూటికి నూరు శాతం సిఎంఆర్ అప్పగించిన మిల్లర్లకు మాత్రమే ధాన్యం కేటాయించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో 1532 మంది మిల్లర్లు ధాన్యం ఇవ్వకుండా ఎగవేసిన జాబితాలో ఉన్నారు. వీరిలో ఇప్పటి వరకు 116మందిపై సివిల్ సప్లయిస్ విభాగం రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రయోగించింది. 2023 డిసెంబర్ నుంచి 2024 మే నెలాఖరు వరకు 28వేల మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్లింగ్ రైస్ తిరిగి స్వాధీనం చేసుకుంది.



బుధవారం పెద్దకల్వలలో మొక్కలు నాటుతున్న మంత్రి శ్రీధర్ బాబు

## నాటిన ప్రతి మొక్క సంరక్షణకు చర్యలు

**మొక్కల పెంపకంపై ఖచ్చితమైన ఆడిట్ నిర్వహించాలి : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వన మహోత్సవం కార్యక్రమం కింద జిల్లాలో నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసు కోవాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పెద్ద కల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, మున్సిపల్ చైర్ పర్సన్ మమతా రెడ్డిలతో కలిసి మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత, మొక్కల పెంపకం, పచ్చదనం ప్రాముఖ్యత విద్యార్థి దశ నుంచే పిల్లలకు తెలియాలనే ఉద్దేశ్యంతో కళాశాల వద్ద వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని అధికారులు జవాబుదారీ తనంతో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మొక్కలను నాటడంలో పెద్ద లక్ష్యాలను ఏర్పాటు చేసుకోకుండా తక్కువ మొక్కలు నాటినప్పటికీ వాటిని వంద శాతం సంరక్షించాలని అన్నారు. పెద్దపల్లి, గోదావరిఖని ప్రాంతాల్లో అవసరమైన మేర మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిపి జి.కృష్ణ, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, డిఆర్‌డిఒ రవీందర్, జడ్పి సిఈవో నరేందర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జడ్పిటిసి రామ్మూర్తి, మున్సిపల్ కౌన్సెలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రాజధాని అమరావతి

- గత ప్రభుత్వం విధ్వంసక చర్యలకు పాల్పడింది..
- 29 వేలమంది రైతుల నోట మట్టికొట్టాలనుకుంది..
- రైతుల త్యాగాలు మరువను.. అమరావతిపై శ్వేతపత్రం విడుదల చేసి ప్రసంగించిన ఎపి సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల రాజధాని అమరా వతిని ఉపాధికల్పన, సంపదసృష్టి,పేదరిక నిర్మూలన లక్ష్యంగా నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గతంలో ఎందరో పెట్టుబడులకు ముందుకు వచ్చారు.గత ప్రభుత్వ వికృత చేష్టలు,విధ్వంసక చర్యలతో వెనక్కు తగ్గారు.సింగపూర్ అమరావతి రాజధాని నిర్మాణానికి ఒక ప్రణాళికను ఇచ్చింది.ఆ దేశంలో కీలక కంపెనీ ఇక్కడ పెట్టుబడులకు ముందుకు వచ్చింది.గత ప్రభుత్వం ఏం చేసిందో తెలియనది కాదు. అమరావతి రైతుల త్యాగాలు మరవను, వారిపై గత ప్రభుత్వం పెట్టిన కేసుల విషయంలో త్వరలో కీలక నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద భూ సేకరణ ప్రాజెక్టు అమరావతి అన్నారు.ఇంత పెద్ద రాజధాని ఎక్కడా ఉండదన్నారు. బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రాజధాని అమరావతిపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కొంత భావోద్వేగానికి గురయ్యారు. ఎంత నీచమైన పరిస్థితులు గత ప్రభుత్వం సృష్టించిందన్నారు. అందమైన భవనాలను తుది దశలో నిలిపివేసింది, రహదారులు, అంతర్గత దారుల స్థితి దారుణంగా మారిందన్నారు. 2019 ముందు అమరావతి పరిస్థితి,నేటి పరిస్థితులను చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించారు.ఇది ఏ ఒక్కరి రాజధాని కాదు. యావత్ రాష్ట్ర ప్రజలదని తెలిపారు. ప్రతి తెలుగు బిడ్డ అమరావతి నాది అని గర్వంగా గుర్తించాలి చెప్పుకోవాలన్నారు కొత్తగా ప్రణాళికలు ఏమీ లేవని, పాత వాటినే కొనసాగిస్తూ నిర్మాణం చేస్తామని తెలిపారు. అమరావతి అనేది ఆ కాలంలో ప్రముఖ నగరం, రాష్ట్ర విభజన జరుగుతుందని అమరావతి రాజధాని అవుతుందని ఎవరూ ఊహించలేదు. రాజధానికి అమరావతి పేరు పెట్టాలని రామోజీరావు సూచించారు. అమరావతి పేరును క్యాబినెట్‌లో వందశాతం అంగీకరించారు. ప్రతి గ్రామం నుంచి మట్టి నీరు తెచ్చి అమరావతిలో ఉంచాం.యమునా నది నీరు, పార్లమెంట్ మట్టిని ప్రధాని మోడీ తెచ్చారు. దేశంలోని ప్రముఖ దేవాలయాల పవిత్ర జలం, మట్టి తెచ్చాం. ఆ పవిత్ర జలం, మట్టి మహిమ అమరావతిలో ఉంది. అందుకే అమరావతిని ఎవరూ కదిలించలేకపో యారు. రాష్ట్రంలో ఎటుచూసినా సమదూరంలో ఉన్న ప్రాంతం ఇది. రాష్ట్ర భవిష్యత్తును ఆకాక్షించే ఎవరైనా అమరావతిని ఒప్పుకోవాలి. విజయవాడ, గుంటూరు మధ్యే రాజధాని ఉండాలని శివరామ కృష్ణ కమిటీ కూడా చెప్పింది. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన అనుభవం నాకుఉంది. తొమ్మిది దేళ్లలో సైబరాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాం. కృష్ణానది నుంచి నీళ్లు తెచ్చి సైబరాబాద్‌కు ఇచ్చాం. 29 వేల మంది రైతులు 34,400 ఎకరాలు రాజధాని కోసం ఇచ్చారు. రైతులు ఇచ్చిన భూమికి ఏటా పరిహారం ఇచ్చాం. పదేళ్ల వరకు పరిహారం ఇస్తామని రైతులకు చెప్పాం. రైతు కూలీలకు కూడా పరిహారం ఇచ్చాం. రైతులు ఇచ్చింది, ప్రభుత్వ భూమి కలిపి 53,745 ఎకరాలు సమకూరింది. ఈ శిథిలాల నుంచే బంగారు భవిష్యత్తుకు నాంది పలుకుతాం. ఇక్కడ సంపద సృష్టి, ఉపాధి కల్పన, పేదరిక నిర్మూలన జరగాలి. అమరావతిలో పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. అంచెలంచెలుగా పూర్తి చేస్తాం అని చంద్రబాబు తెలిపారు.




బుధవారం మరావతిపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా పవర్‌పాయింట్ ప్రజెంటెషన్‌చేస్తున్న సిఎం చంద్రబాబు

**అన్ని సమస్యలు చర్చిండానికే ఢిల్లీ వెళ్తున్నాను**

రాష్ట్రానికి చెందిన అన్ని సమస్యలు ముఖ్యంగా పోలవరం, అమరావతి, ఆర్థికస్థితిగతలుపై కేంద్రంతో చర్చించేందుకే ఢిల్లీ వెళ్తున్నానని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ఆయన ఈ సాయంత్రం ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి ఢిల్లీ వెళ్లారు. ఆయన రాత్రికి అక్కడ బసచేస్తారు.రాష్ట్రం నుంచి కేంద్రమంత్రి వర్గంలో ఉన్న టిడిపి,బిజెపికి చెందిన మంత్రులతో ఆయన మాట్లాడతారు.

గురువారం ప్రధాని నరేంద్రమోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్, జలశక్తి శాఖా మంత్రులతో సమావేశం అవుతారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి చెందిన కీలకంశాలను చర్చిస్తానన్నారు. ఇదే సందర్భంలో ఆయన రాష్ట్రంలో పెన్షన్లతో సహా ఏ ఒక్క లబ్దిదారును తొలిగించమన్నారు. అందరికి గతంలో అందుతున్న సంక్షేమం అందుతుందన్నారు.

## ఎన్డీయే పక్షాలకే కేబినెట్ కమిటీల్లో ఎక్కువ ప్రాతినిధ్యం

### మోడీ 3.0 కొత్త కేబినెట్‌కమిటీల ఏర్పాటు



**న్యూఢిల్లీ,జులై 3:** నరేంద్రమోడీ 3.0 ప్రభుత్వంలో ఈసారి కూడా బిజెపి మిత్రపక్షాలకు కేబినెట్ కమిటీలో మెజార్టీ స్థానాలు దక్కాయి. 2014 నుంచి ఎన్డీయే పక్షాలు కేబినెట్ కమిటీల్లో ఎక్కువ ప్రాతినిధ్యం సాధించినట్లు తెలుస్తోంది. ఇపుడు కొత్తప్రభుత్వం ఏర్పడిన మూడు వారాల తర్వాత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, మంత్రివర్గ సహచరులు జూన్9న ప్రమాణంచేసారు. అన్ని కేబినెట్ కమిటీల్లోకంటే ఎక్కువగా సెక్యూరిటీ, భద్రత వ్యవహారాల కమిటీలో మాత్రం ఎలాంటి మార్పులుచేయలేదు.

ఈ కమిటీలో దేశభద్రతకు సంబంధించిన అంశాలు, రక్షణరంగ వ్యయం, ఉన్నతస్థాయి నియామకాలు, సెక్యూరిటీ విభా గంలో కీలక అంశాలు ఉంటాయి. అందుకే ఎలాం టి మార్పులుచేయలేదు. ఈ కమిటీకి ప్రధాని మోడీ అధ్యక్షునిగా ఉంటారు. ఈ కమిటీలో రక్షణ, హోంశాఖ, ఆర్థిక, విదేశాంగశాఖల మంత్రులు సభ్యులుగా ఉంటారు. ఇకరాజకీయ వ్యవహారాల కేబినెట్‌కమిటీలో తెలుగేదశం పార్టీ ఎంపి కె రామ్మోహన్‌నాయుడు, హిందూస్థానీ ఆవామ్‌మోర్చా సెక్యూరల్‌చీఫ్ జితన్‌రామ్‌మాంఝీలు సభ్యులుగా ఉన్నారు. రాజకీయ వ్యవహారాలతోపాటు ఆర్థిక, రాజకీయ అంశాలు, కేంద్ర రాష్ట్రాల సంబంధాలు వంటివి ఈ కమిటీ చూస్తుంది. ఇక ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీలో జనతాదళ్ యునైటెడ్‌కు చెందిన లలన్ సింగ్ నియమితులయ్యారు. అలాగే చిరాగ్ పాశ్వాన్‌కూడా పెట్టుబడులు, అభివృద్ధి కేబినెట్‌కమిటీలో నియమితులుకాగా రాష్ట్రీయ లోక్‌దళ్‌నాయకుడు ఎన్డీయే పక్ష నాయకుడు జయంత్‌చౌదరి వృత్తినైపుణ్యం, ఉపాధికల్పన, జీవోనోపాధికేబినెట్‌కమిటీలో సభ్యునిగా ఉన్నారు. ఇకరక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రతి కేబినెట్‌కమిటీలోను ఉన్నారు. కేవలం నియామకాలు, వసతికల్పన కమిటీలో మాత్రమే రాజ్‌నాథ్‌లేరు. ఇక కేబినెట్‌కమిటీల్లో కొత్తవారిగా మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ ఆర్థిక వ్యవహారాల కమిటీలోను, అన్నపూర్ణాదేవి రాజకీయ వ్యవహారాల కమిటీలోను నియమితులయ్యారు. ఇపుడు ఎన్డీయే కీలక భాగస్వాములుగా ఉన్న చంద్రబాబు నాయుడు టిడిపి, నితీష్‌కుమార్ జెడియులు కేబినెట్ కమిటీల్లో రెండు పార్టీలకు నియమించలేదు. వివిధ కమిటీల్లో వేరువేరుగా నియమాకాలుజరిగినా, పాత ఎన్డీయే మిత్రులకే సింహభాగం దక్కాయని చెప్పాలి.

## ప్రధానిమోడీపై అనర్హత పిటిషన్ కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, జులై 3:** ప్రధాని నరేంద్రమోడీ లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయకుండా అనర్హత వేటు వేయాలని దాఖలుచేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. పిటిషనర్ చేసిన అప్పీలను తాత్కాలిక చీఫ్‌జస్టిస్ మనమోహన్, జస్టిస్ తుషార్‌రావ్ గేదెల లు తిరస్కరించారు. కెప్టెన్ దీపక్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలుచేసారు. తాను 2018లో పైలట్‌గా ఉన్న సమయంలోనే ఒక ఎయిరిండియా విమానం కూలిపోవడానికి ప్రధానిగా ఉన్న మోడీ ఆయన సహచరులే కారణమని చెపుతూ పిటిషన్‌వేసారు. అంతేకాకుండా దేశభద్రతను మోడీ నిస్తేజపరుస్తున్నారంటూ ఆరోపించారు. నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించిన తర్వాత మోడీ అబద్దపు ప్రమాణంచేసారని అన్నారు. అంతేకాకుండా కేంద్రహోంమమంత్రిఅమిత్‌షా, మరో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాల అభ్యర్థిత్వాలను కూడా రద్దుచేయాలనికోరారు. దీనిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. మానవులెవ్వరూ కూడా మీ పిటిషన్‌ను అర్థంచేసుకోలేరని, ఎలాంటి నిర్దిష్టసమాచారం లేదని, పిటిషన్ కొట్టివేసిన సింగిల్ జడ్జి తీర్పు నూరుశాతం విశ్వసనీయతతో ఉందని వెల్లడించారు. అంతేకాకఉండా కుమార్ గతంలో సమాచార హక్కు చట్టం కింద సమాచారాన్ని సేకరించేయ త్నంచేస్తే ఎయిర్ ఇండియా తిరస్కరించింది. పిటిషనర్ కుమార్ ఎక్కువ ఊహాజనిత అంశాలతో సతమతం అవుతున్నారని, ఆయనకు వైద్యసాయం అవసరమని అన్నారు. మానసిక ఆరోగ్య స్థితి దృష్ట్యా స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఎస్‌డిఎం, జిల్లా జడ్జిలు అప్పీలుచేసిన కుమార్‌పై నిఘా ఉంచాలని, అవసరమైతే తమ విచక్షణాధికారాలు ప్రయోగించాలని సూచించింది.

## నీట్ వివాదంపై నటుడు విజయ్ కీలక వ్యాఖ్యలు!

**చెన్నై, జులై 3 :** నీట్ పరీక్షల అవతవకలపై విమర్శలు చెలరేగుతోన్న సమయంలో దానిని రద్దు చేయాలని తమిళనాడు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ పరిణామాలపై నటుడు విజయ్ స్పందించారు. దేశవ్యాప్తంగా వైద్య సీట్ల భర్తీకోసం నిర్వహించే నీట్ యూజీ -2024 పరీక్ష నిర్వహణపై దేశవ్యాప్తంగా గందరగోళం నెలకొంది. అదే సమయంలో పేపర్ లీక్ ఘటనలు వెలుగులోకి రావడం దుమారం రేపింది. దీనిపై చర్చ జరపాలని పార్లమెంట్‌లో విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ పరిణామాల మధ్య ప్రముఖ నటుడు, 'తమిళగ వెట్రి కళగం' అధినేత విజయ్ తొలిసారి స్పందించారు. 'నీట్ పరీక్షపై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయారు. అది ఈ దేశానికి అవసరం లేదు. నీట్ నుంచి మినహాయింపు ఒక్కటే పరిష్కారం. ఆ పరీక్షకు వ్యతిరేకంగా రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానాన్ని స్వాగతిస్తున్నాను. తమిళనాడు ప్రజలు భావోద్వేగాలను గౌరవించాలని కేంద్రాన్ని కోరుతున్నాను. విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాకు తీసుకురావాలి. తాత్కాలిక పరిష్కారంగా రాజ్యాంగాన్ని సంవరించి 'ప్రత్యేక ఉమ్మడి జాబితా'ను తయారు చేయాలి. దానికింద విద్య, ఆరోగ్యాన్ని చేర్చాలి' అని సూచించారు. ఇటీవల తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ పరీక్షను రద్దు చేయాలని ఆ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించింది. వైద్యసీట్లను భర్తీ చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించాలని, మునుపటిలా 12వ తరగతి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయింపులు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

## ఉద్యోగులకు జీతాలు పెంచారని యజమానులకు జైలు!

**నాయ్‌పైథా(మయన్మార్),జులై 3 :** తమ వద్ద పని చేసే ఉద్యోగులకు వేతనాలు పెంచారని కొందరు దుకాణదారులకు జైలుశిక్ష విధించారు. ఈ వింతఘటన మయన్మార్‌లో చోటు చేసుకుంది. అసలేం జరిగిందంటే సైనిక పాలనలో మయన్మార్ ప్రజలు తీవ్రంగా సతమవుతున్నారు. సైన్యం కఠిన చట్టాల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా ఉద్యోగులకు జీతాలు పెంచారన్న కారణంతో కొంతమంది దుకాణ యజమానులను అక్కడి సైనిక ప్రభుత్వం జైలుకు పంపించింది ద్రవ్యోల్బణం పెరుగుతున్న వేళ సిబ్బందికి వేతనాలను పెంచడం నేరంగా పరిగణించింది. ఇప్పటి వరకుదేశవ్యాప్తంగా కనీసం 10 మంది దుకాణదారులకు ఇదే కారణంతో మూడేళ్ల జైలు శిక్ష విధించింది అంతేగాక, వారి వ్యాపారాలను బలవంతంగా మూసివేయించింది. మయన్మార్‌లో వేతనాల పెంపు చట్ట విరుద్ధమేమీ కాదు. కానీ, ద్రవ్యోల్బణం ఆందోళన వేళ ఇలా జీతాలు పెంచడం వల్ల సమాజంలో అశాంతి నెలకొంటుందని సైన్యం భావిస్తోందట. ఇదే విషయాన్ని ఆయా దుకాణాల ముందు అంటించిన నోటీసుల్లో పేర్కొంది. వీరు శాంతి భద్రతలకు విఘాతం కల్గిగిస్తున్నారని ఆరోపించింది. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ఆంగ్‌సాన్ సూకీ ప్రభుత్వాన్ని 2021లో సైన్యం కూలదోసిన సంగతి తెలిసిందే.

# భయపెట్టబోతున్న అప్సరా రాణి 'రాచరికం'

అప్సరా రాణి, విజయ్‌శంకర్, వరుణ్‌సందేశ్ ప్రధాన పాత్రల్లో గతంలో ఎన్నడూ చూడని కథతో 'రాచరికం' అనే మూవీ రాబోతోంది. ఈశ్వర్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాను చిల్‌బ్రోస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి సురేష్ లంకల పల్లి కథ, కథనాన్ని అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమాకు సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్నాయి. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా పర్ఫెక్ట్ అవుట్ ఫుట్ తీసుకొస్తున్నారు మేకర్స్. రీసెంట్‌గా రాచరికం మూవీ నుంచి హీరోయిన్ అప్సరా రాణి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేయగా ప్రేక్షకుల నుంచి భారీ రెస్పాన్స్ వచ్చింది. కాళీమాత ఉగ్రరూపందాల్చితే, రక్తంతో ఒళ్లంతా తడిసిముద్దతై ఎలా ఉంటుందో.. ఈ పోస్టర్‌లో అప్సరా అలా కనిపించారు. ఈ పోస్టర్ చూస్తుంటే అప్సరా రాణికి అద్భుతమైన పాత్ర లభించినట్టుగా కనిపిస్తోంది. థ్రిల్లింగ్ కాన్సెప్ట్, డిఫరెంట్ కంటెంట్, సగటు ప్రేక్షకుడిని కట్టిపడేసే సన్నివేశాలతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు సారథి స్టూడియోస్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. చివరిదశలో పనుల్లో ఉన్న ఈ సినిమాపై అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఈచిత్రంలో హైపర్ ఆది, రంగస్థలం మహేష్, విజయరామరాజు, శ్రీకాంత్ అయ్యంగార్, మహబూబ్ భాష, రూపేష్ మర్రాపు, ప్రాచీ థాకర్, లత, ఈశ్వర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంలో వరుణ్ సందేశ్ రోల్ మాస్ ఆడియన్స్‌కి పూనకాలు తెప్పిస్తుందట. ఈ మూవీకి వెంగి సంగీతాన్ని అందించగా.. ఆర్య సాయికృష్ణ కెమెరామెన్‌గా పని చేశారు. రామ్ ప్రసాద్ మాటలు అందించారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా చాణక్య, ఎడిటర్‌గా జేపీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అతి త్వర్వలో రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు.



# 'పేక మేడలు' నుంచి ఆడ పిల్ల సాంగ్

'నా పేరు శివ', 'అంధగారం' తదితర హిట్ చిత్రాల్లో నటించిన వినోద్ కిషన్‌ను 'పేక మేడలు'తో హీరోగా పరిచయం చేస్తూ అనూష కృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్న సినిమా పేక మేడలు. ఎవరికి చెప్పొద్దు సినిమాతో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థను స్థాపించి విజయాన్ని అందుకొని ఇప్పుడు పేక మేడలు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. గతంలో ఈ సినిమాకు సంబంధించిన టీజర్ ఫస్ట్ సాంగ్‌కు అనూహ్య స్పందన లభించింది. రీసెంట్‌గా హీరో వినోద్ కిషన్ చేసిన వినూత్న ప్రమోషనల్ విడియో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సినిమాలోని రెండవ సింగిల్ ఆడపిల్ల సాంగ్ విడులైంది. 'ఆనందం అత్తకు స్వాహా మనశాంతి మామకు స్వాహా ఆడదాని జన్మంతా స్వాహా' అంటూ సాగే ఈ సాంగ్ సింగర్ సాకే రాజశేఖర్ గారు పాడగా లిరిక్స్ రాసింది భార్గవ కార్తీక్. స్మరణ్‌సాయి అందించిన మ్యూజిక్ చాలా ఎట్రాక్టివ్‌గా కొత్తగా ఉంది. ఈపాట అధ్యంతం కొత్తగా, వైవిధ్యంగా చిత్రీకరించినట్లుగా తెలుస్తోంది. ఒకమంచి కాన్సెప్ట్, కంటెంట్ ఉన్న స్టోరీగా ఈ సినిమా కచ్చితంగా మంచి విజయం సాధిస్తుంది. ఈ సినిమా జులై 19న విడుదల చేస్తున్నట్లు తెలిపారు మూవీ టీం. నటీనటులు: వినోద్ కిషన్, అనూష కృష్ణ, రితిక శ్రీనివాస్, జగన్ యోగిరాజ్, అనూష నూతల, గణేష్ తిప్పరాజు, నరేన్ యాదవ్. నిర్మాణం: క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్, నిర్మాత: రాకేష్ వర్రే, రచయిత, దర్శకుడు: నీలగిరి మామిళ్ల, డిఒపి: హరిచరణ్ కె., ఎడిటర్: సృజన అడుసుమిల్లి, హంజా అలీ, సంగీత దర్శకుడు: స్మరణ్ సాయి, లైన్ ప్రొడ్యూసర్: అనూషా బోరా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:కేతన్ కుమార్, పిఆర్ఒ: మధు విఆర్.





మీనాక్షి చౌదరి నయా లుక్

# 'మహారాజ' బ్లాక్ బస్టర్ హిట్

వర్సటైల్ యాక్టర్ విజయ్ సేతుపతి కెరీర్‌లో 50వ చిత్రంగా తెరకెక్కిన 'మహారాజ' బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. పూర్తి క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా వచ్చిన 'మహారాజ' చిత్రాన్ని దర్శకుడు నిథిలన్ సామినాథన్ డైరెక్ట్ చేశారు. ఈ సినిమాలో విజయ్ సేతుపతి యాక్టింగ్‌తో పాటు స్క్రీన్‌ప్లేకు మంచి మార్కులు పడ్డాయి. ఈ సినిమాను దర్శకుడు నిథిలన్ సామినాథన్ మలిచిన తీరును ప్రేక్షకులు ఫిదా అయ్యారు. దీంతో ఈ సినిమా సాలిడ్ వసూళ్లతో మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా తరువాత నిథిలన్ తన నెక్ట్స్ ప్రాజెక్టును రెడీ చేసే పనిలో పడ్డారట. ఇప్పటికే తన నెక్ట్స్ మూవీకి సంబంధించి ఓ స్టోరీలైన్‌ను స్టార్ హీరోయిన్ నయనతారకు వినిపించాడట ఈ డైరెక్టర్. లేడీ ఓరియెంటెడ్ సినిమా కావడం, స్టోరీలైన్ కూడా సూపర్‌గా ఉండటంతో నయనతార ఈ సినిమాకు ఓకే చెప్పిందట. దీంతో ఈ సినిమా స్క్రిప్టును పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నాడట ఈ డైరెక్టర్. ఇక నయనతార త్వరలోనే ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమాలో నటించనుందనే టాక్ సినీ వర్గాలోలన జోరుగా వినిపిస్తోంది. మరి ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఎప్పుడు వస్తుందో చూడాలి.



# 'తిరగబడర సామీ' ట్రైలర్ లాంచ్

యంగ్ అండ్ ప్రామెసింగ్ సింగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ' మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ట్రైలర్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. మాస్‌ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, ఎంటర్‌టైన్మెంట్ హైలెట్‌గా నిలిచాయి. రాజ్‌తరుణ్ యాక్షన్ మునుపెన్నడూ కనిపించని యాక్షన్ అవతార్‌లో అదరగొట్టారు. తన ప్రజెన్స్, పెర్ఫార్మెన్స్ హైలీ ఎనర్జిటిక్‌గా వుంది. హీరోయిన్ మాల్వీమల్హోత్రా క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా డిజైన్ చేశారు. మన్నారా చోప్రా, మకరంద్ దేశ్‌పాండే క్యారెక్టర్స్ కూడా చాలా ఇంట్రెస్టింగ్‌గా



వున్నాయి. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో తరుణ్ మాట్లాడుతూ, ఈ సినిమాకి అందరం ప్రాణం పెట్టి చేశాం. మా అందరికంటే ఎక్కువ కష్టపడింది డీవోపీ జవహర్ రెడ్డి. ఆయన లేకపోతే సినిమా ఇంత అద్భుతంగా వచ్చేది కాదు. ఈ సినిమాలో నన్ను పార్ట్ చేసిన నిర్మాత శివగారికి థాంక్‌యూ అన్నారు. డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి మాట్లాడుతూ, ఎమోషనల్‌గా వుంది. 2004 ఇదే రోజున యజ్ఞం విడుదలై నా జీవితాన్ని మలుపు తిప్పింది. అదే రోజున ఈ ట్రైలర్ రిలీజ్ కావడం చాలా ఆనందంగా వుంది అన్నారు. మాల్వి మల్హోత్రా మాట్లాడుతూ, ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. ఇది చాలా బ్యూటీఫుల్ కథ. ఇందులో చాలా మంచి పాత్ర చేశాను. ఇందులో బాలకృష్ణ ఫ్యాన్‌గా కనిపిస్తా. ఈ సినిమాతో తెలుగులో పరిచయం కావడం ఆనందంగా వుంది అన్నారు. నిర్మాత మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ, ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరున ధన్యవాదాలు. రవికుమార్‌చౌదరి కథ చెప్పిన వెంటనే చాలా నచ్చింది. రాజ్‌తరుణ్ బావుంటుందని వారు ఒప్పుకోగానే సినిమా స్టార్ట్ చేశాం. జెబి అద్భుతంగా నేపథ్య సంగీతం చేశారు. జవహర్‌రెడ్డి చాలా మంచి విజువల్స్ ఇచ్చారు. నేను ప్రతి సినిమాలో కొత్తవారిని పరిచయం చేస్తుంటాను. మాల్వి ఈ సినిమాతో తెలుగు తెరకి ఎంట్రీ అవుతున్నారు. ఈ పాత్రని చాలా చక్కగా చేశారు. మంచి సినిమా ప్రేక్షకులకు అందివ్వాలని టీం అంతా సమిష్టి కృషితో పనిచేశాం. రాజ్‌తరుణ్ యాక్షన్‌పాత్రలో చాలా కొత్తగా కనిపిస్తారు. సైలెంట్‌గా మొదలై వైలెంట్ ముగింపు వుంటుంది. ఈ నెలలోను సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం అన్నారు.

# ఫిబ్రవరి 14న 'లైలా'

ఇది నిజంగా సర్‌ప్రైజింగ్, డేరింగ్ స్టెప్. ఈ జనరేషన్ హీరోలెవరూ లేడీ క్యారెక్టర్ చేయడానికి సాహసం చేయరు. అయితే, డిఫరెంట్ జానర్ల చిత్రాలను చేస్తున్న మాస్ విశ్వక్సేన్, షైన్ స్క్రీన్స్ సాహు గారపాటి నిర్మిస్తున్న తన లేటెస్ట్ మూవీ 'లైలా'లో మ్యాన్ అండ్ విమన్ కనిపించనున్నారు. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకుడు. విశ్వక్సేన్‌ను లైలాగా మునుపెన్నడూ లేని క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేయడానికి పవర్‌ఫుల్ స్కిప్ట్‌ను సిద్ధం చేశారు. బ్రేవ్ అండ్ టఫ్ క్యారెక్టర్‌ని అంగీకరించడం మెంటల్‌గా ఫిజికల్‌గా ఛాలెంజ్‌తో కూడుకున్నది. మేకర్స్ లైలా ఐలుక్‌ని రిలీజ్ చేశారు. విశ్వక్‌సేన్ లైలాగా ఛార్మింగ్ లుక్‌తో అదరగొట్టారు. విశ్వక్సేన్‌కి ఇది బ్యూటీఫుల్ మేక్ఓవర్. అతను పర్ఫెక్ట్‌గా విమన్‌లా కనిపించిన లుక్ అద్భుతంగా ఉంది. ఫిమేల్ గెటప్‌లా మరే యాక్టర్ కనిపించి ఉండరనడంలో సందేహం లేదు. ఆ పాత్రకు ఆయన ఎంత అద్భుతంగా సూట్ అయ్యాడో ఆ కళ్లను చూస్తేనే అర్థమవుతుంది. లైలాగా విశ్వక్సేన్ కంప్లీట్ ఫేస్‌ని చూసేందుకు ఎక్సయిమెంట్ మరింతగా పెంచింది. ఈ సినిమా పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు కె.రాఘవేంద్రరావు క్లాప్ ఇవ్వగా హరీష్ శంకర్ కెమెరా స్విచాన్ చేశారు. స్క్రిప్ట్‌ను నిర్మాతలు వెంకట సతీష్ కిలారు, జెమినీ కిరణ్ మేకర్స్ హ్యాండోవర్ చేశారు. హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందనున్న ఈ సినిమాతో ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. లైలా సినిమా కోసం టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. రిచర్డ్ ప్రసాద్ డీవీపీ కాగా, వాసుదేవ మూర్తి రైటర్. తనిష్క్ బాగ్చి, జిబ్రాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, అన్వర్ అలీ ఎడిటర్. బ్రహ్మకడలి ఆర్ట్ డైరెక్టర్. 'లైలా' మూవీ ఫిబ్రవరి14న వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. తారాగణం: విశ్వక్‌సేన్, ఆకాంక్షశర్మ. బ్యానర్: షైన్ స్కీన్స్ నిర్మాత: సాహు గారపాటి, దర్శకత్వం: రామ్‌నారాయణ్ రైటర్: వాసుదేవమూర్తి, సంగీతం: తనిష్క్‌బాగ్చి, జిబ్రాన్, సినిమాటోగ్రాఫర్: రిచర్డ్‌ప్రసాద్ ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మకడలి ఎడిటర్: అన్వర్‌అలీ.



# 'చిట్టి పొట్టి' గ్లిమ్స్‌కు అనూహ్య స్పందన!

భాస్కర్ గ్రూప్ ఆఫ్ మీడియా బ్యానర్‌పై భాస్కర్ యాదవ్ దాసరి దర్వకత్వం వహిస్తూ నిర్మించిన చిత్రం చిట్టి పొట్టి. రామ్ మిట్టకంటి, పవిత్ర, కస్వి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అన్నా చెల్లెలి అనుబంధంతో నడిచే ఈ సినిమాలో భావోద్వేగాలు, తెలుగుదనం అనురాగాలు, అప్యాయతలు ఉంటాయి. మూడు తరాలలో చెల్లెలుగా, మేనత్తలుగా, బామ్మగా .. ఒక ఆడబిడ్డకి పుట్టింటి పైన ఉన్న ప్రేమ, మమకారంను తెలిపే చిత్రం. ప్రతి ఇంట్లో ఉండే ఆడపిల్ల విలువ తెలియజేసే సినిమా ఇది. చిట్టి పొట్టి టైటిల్, మోషన్ పోస్టర్‌కు చక్కటి ఆదరణ లభించింది. అలాగే ఇటీవల విడుదల చేసిన ఈ చిత్ర గ్లిమ్స్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. సోషల్ మీడియాలో గ్లిమ్స్‌లోని డైలాగ్స్ వైరల్ అవ్వడం విశేషం. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుందని దర్శక నిర్మాత భాస్కర్ యాదవ్ దాసరి తెలిపారు.

నటీనటులు: రామ్ మిట్టకంటి, పవిత్ర, కస్వి, కాంతమ్మ, ఆచారి, హర్ష, సతీష్, రామకృష్ణ, సరళ.

సాంకేతిక నిపుణులు: కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: నిర్మాత: భాస్కర్ యాదవ్ దాసరి. సంగీతం: శ్రీవెంకట్ ఎడిటర్: బాలకృష్ణ బోయ కెమెరా: మల్హార్బట్ జోషి పిఆర్ఒ: లక్ష్మినివాస్ తదితరులు.



# ఆగస్టు 2న 'ఆపరేషన్ రావణ్'

రక్షిత్ అట్లూరి హీరోగా రాధికా శరత్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్న కొత్త సినిమా 'ఆపరేషన్ రావణ్'. ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య తెలుగు, తమిళ భాషల్లో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'ఆపరేషన్ రావణ్' సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు వారు వెల్లడించారు.



'ఆపరేషన్ రావణ్' రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌పై ఓ సైకో స్టోరీ అనే క్యాప్షన్ పెట్టారు. యాక్షన్ సీక్వెన్సులోని హీరో రక్షిత్ అట్లూరి స్టిల్‌తో డిజైన్ చేసిన ఈ పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. ఆపరేషన్ రావణ్ సినిమాలో రాధికా శరత్ కుమార్, చరణ్ రాజ్, తమిళ నటుడు విద్యాసాగర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా విజయంపై మూవీ టీమ్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. నటీనటులు: రక్షిత్ అట్లూరి, సంగీర్తన విపిన్, రాధికా శరత్ కుమార్, చరణ్ రాజ్, కాంచి, రాకెట్‌రాఘువ, రఘు కుంచె, కెఎ పాల్ రాము, విద్యా సాగర్, టివి5 మూర్తి, కార్తీక్ తదితరులు. సంగీతం: శరవణ వాసుదేవన్, డైలాగ్స్, లక్ష్మీలోహిత్‌పూజారి, ఎడిటర్: సత్య గిద్దుటూరి, ఆర్ట్:నాని.టి, ఫైట్స్: స్టంట్ జాషువా, కొరియోగ్రఫీ: జేడి, ఛాయాగ్రహణం: నాని చమిడిశెట్టి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శ్రీపాల్ చొల్లేటి, పిఆర్ఒ:జెఎస్‌కె మీడియా, నిర్మాత: ధ్యాన్ అట్లూరి, రచన-దర్శకత్వం: వెంకట సత్య.

# 'కుబేర ఫస్ట్ లుక్ విడుదల

నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిల్మ్ మేకర్ శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ సోషల్ డ్రామా 'కుబేర' మోస్ట్ ఎవెయిటింగ్ పాన్ ఇండియన్ చిత్రాలలో ఒకటి. ఈ చిత్రం నుంచి రష్మిక మందన్న అఫీషియల్ ఫస్ట్‌లుక్ గ్లింప్‌నస ఇంటర్నెట్‌లో సంచలనం క్రియేట్ చేస్తూ మాగ్నం ఓపస్ కోసం ఎక్సయి ట్మెంట్‌ని మరింతగా పెంచింది. అఫీషియల్ లుక్‌ని 5 జులై 2024న లాంచ్ చేస్తుండగా, మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో రష్మిక క్యారెక్టర్ పింక్ కలర్ సూట్ ధరించి, ఆమె వెనక సూట్‌కేస్‌ని లాగుతున్నట్లు ప్రెజెంట్ చేసింది. కొత్త పోస్టర్‌ని విడుదల చేయడంతో పూర్తి లుక్‌ని చూడాలనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఇప్పటికే కుబేర నుంచి విడుదలైన సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున అక్కినేని ఫస్ట్ లుక్‌లు దేశవ్యాప్తంగా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనలు అందుకున్నాయి. శేఖర్‌కమ్ముల కుబేరలో ధనుష్, కింగ్ నాగార్జున అక్కినేని, రష్మి మందన్న, జిమ్ సర్భ్ వంటి ప్రముఖ తారాగణం నటిస్తోంది. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమి గోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'శేఖర్ కమ్ముల కుబేర' పాన్ ఇండియా మల్టీ లాంగ్వేజ్ ఫిల్మ్ తమిళం, తెలుగులో ఏకకాలంలో షూటింగ్



# డబ్ల్యూహెచ్‌ఓ గుర్తింపు పొందిన ఏకైక మైక్రోస్కోపిస్ట్..

ప్రభుత్వ ఉద్యోగం వస్తే.. కుటుంబాన్ని చక్కగా పోషించుకోవచ్చు అన్నది ఆమె కల. అలాగని కొలువు వచ్చింది చాల్లే అని ఆగిపోలేదు. వృత్తికి వందశాతం అంకితం అయ్యారు. కాబట్టే గిరిజనులకు 'మలేరియా అమ్మ' కాగలిగారు. తాజాగా అదే కృషితో దక్షిణ భారతదేశం నుంచి డబ్ల్యూహెచ్‌ఓ గుర్తింపు పొందిన ఏకైక మైక్రోస్కోపిస్ట్‌గా నిలిచారు.. ఎం.వి.లక్ష్మీసుభద్ర గూర్చి తెలుసుకుందాం..

మా స్వస్థలం శ్రీకాకుళం. నాన్న మంగు వెంకట రంగనాథం ఉద్యోగి, అమ్మ వెంకట ఝాన్సీ పదోతరగతి పూర్తయ్యిందో లేదో పెళ్లైంది. కానీ మావారు జనార్దనరావు ప్రోత్సాహంతో తిరిగి చదువుకున్నా. ఆంధ్రా యూనివర్సిటీ నుంచి ఎంఎస్‌సి (మైక్రోబయాలజీ) పూర్తిచేశా. ఆపై ఓ ప్రైవేటు స్కూల్లో వైస్‌ప్రిన్సిపల్‌గా చేస్తూ ల్యాబ్‌నీ నిర్వహించేదాన్ని. అవి చేస్తూనే ప్రభుత్వ కొలువుకి ప్రయత్నించి, సాధించా. పాడేరులో పోస్టింగ్. అక్కడంతా గిరిజనులే. కొవిడ్‌కి ముందు అక్కడ ప్రధాన సమస్య మలేరియానే. జ్వరం తగ్గట్లేదు అనిపించగానే నా వద్దకు వచ్చేవారు. రాత్రుళ్లూ ఇంటి తలుపు కొట్టేవారు. వాళ్లకోసం ప్రత్యేకంగా ర్యాపిడ్ కిట్లతోపాటు కొన్ని అత్యవసర మందులూ ఇంట్లో ఉంచేదాన్ని. పరిస్థితి విషమించి ఎవరైనా కోమాలోకి వెళితే డాక్టర్లే కబురు పంపేవారు. అర్ధరాత్రి జోరు వర్షంలో టార్చ్‌లైట్ వెలుగులో వెళ్లిపరీక్షలు చేసిన రోజులున్నాయి. అందుకే అక్కడివారంతా నన్ను 'మలేరియా అమ్మ' అని పిలిచేవారు. అలా ఎనిమిదేళ్లు పనిచేశా. ఐటిడిఏ ఉత్తమ ఉద్యోగిగా అవార్డునీ అందుకున్నా. తరవాత వైజాగ్ డిఎంఓ ఆఫీసుకి బదిలీ అయ్యా. అక్కడ జిల్లాస్థాయిలో కొత్తవారికి శిక్షణ, అనుభవం ఉన్నవారికి రీఓరియెంటేషన్ ప్రోగ్రామ్‌లు నిర్వహించేదాన్ని. అక్కడా మెరిట్ అవార్డులొచ్చాయి. ఈ సేవలకు గుర్తుగా సెంట్రల్ మలేరియా ల్యాబొరేటరీలో రాష్ట్రస్థాయి శిక్షకురాలిగా, క్రాస్‌చెకర్‌గా డిప్యుటేషన్‌పై తీసుకొచ్చారు. మొత్తంగా 'మైక్రోస్కోపిస్ట్'గా 20 ఏళ్ల ప్రయాణం నాది.

**డబ్ల్యూహెచ్‌ఓ గుర్తింపెలా? ....** ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ).. 'ఎక్స్‌టర్నల్ కాంపిటెన్స్ అసెస్‌మెంట్ ఆన్ మలేరియా మైక్రోస్కోపీ' అనే పరీక్ష నిర్వహిస్తుంది. మలేరియా మైక్రోస్కోపీలో ప్రపంచంలోనే అత్యున్నత పరీక్ష ఇది. దానిలో 90శాతంపైగా మార్కులు సాధించినవారికి లెవెల్-1 సర్టిఫికేషన్ ఇస్తుంది. దక్షిణాదిన దాన్ని సాధించిన తొలి వ్యక్తిని నేను. ఇదేమిటంటే.. మనదేశంలో సెరిబ్రల్ మలేరియా, కాలేయంపై దాడిచేసే వైవాక్స్ అనే రెండు రకాల పరాన్నజీవులు ఉంటాయి. ఇవి సోకితే పరీక్షల్లో తేలికగా గుర్తించొచ్చు. ఇప్పుడు ప్రపంచమే కుగ్రామమైంది. మనదేశంలోలాగే వేరే దేశాల్లో ఇతర పరాన్నజీవులు ఉంటాయి. విదేశీయుల ద్వారా మనదేశానికి వచ్చి, సోకితే కనుక్కోవడం కష్టం. ఒక్కోసారి వ్యక్తుల మరణానికీ దారితీయొచ్చు. అవి కనిపెట్టే నిపుణులను తయారుచేసేలా ప్రపంచవ్యాప్తంగా డబ్ల్యూహెచ్‌ఓ ఈ పరీక్షను తీసుకొచ్చింది. దేశంలో 20 మంది పాల్గొంటే ముగ్గురం ఎంపికయ్యాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అయిదు రకాల మలేరియా పరాన్నజీవులను గుర్తించడమే కాదు. నిర్ణీత రక్తపరిమాణంలో వాటి సంఖ్యనీ కచ్చితంగా చెప్పాలి. నిజానికి మన దగ్గర తక్కువ, మధ్యస్థం, ఎక్కువ అని చెబితే సరిపోతుంది. కానీ ఇక్కడ కచ్చితమైన సంఖ్యనీ చెప్పాలి. సమయపరిమితి అయిదు నిమిషాలే! ఇంత కష్టమైనది కాబట్టే.. ప్రపంచవ్యాప్తంగా లెవెల్-1 వాళ్లు 300 మందికిపైగా మాత్రమే ఉన్నారు. వాళ్లందరినీ అంతర్జాతీయ కోర్ గ్రూప్ (ఐసిజి)లో భాగంగా చేస్తారు. కొత్త పరాన్నజీవి వచ్చినట్లు అనుమానం వస్తే మాలాంటివారిని ఆ పరిశోధనలో భాగం చేస్తారు. ఈ సర్టిఫికేషన్‌తో దేశవ్యాప్తంగా శిక్షణనీ ఇవ్వొచ్చు.





**.ఇది ఊరటే..** మొదట్నుంచీ నాది సవాళ్లను స్వీకరించే తత్వం. పెళ్లయ్యాక చదువు కష్టమన్నారు. కొనసాగించి చూపించా. ప్రభుత్వ కొలువు అసాధ్యమంటే అదీ సాధించా. ఏజెన్సీలో కొలువా అని హేళనచేస్తే గుర్తింపు సాధించా. కానీ రెండేళ్ల క్రితం చేతికొచ్చిన కొడుకు గుండెపోటుతో కళ్లముందే కుప్పకూలిపోయాడు. అది తట్టుకోలేక డిప్రెషన్‌లోకి వెళ్లిపోయా. తిరిగి నన్ను బయటపడేసింది పనే. కానీ మా డిపిహెచ్ అధికారిణి పద్మావతి. మరో ఆఫీసర్ సుబ్రహ్మణ్యేశ్వరి నాపై నమ్మకం ఉంచి, ప్రభుత్వ స్పాన్సర్‌షిప్‌తో నన్నీ పరీక్షకు పంపారు. వాళ్ల నమ్మకాన్ని మమ్ము చేయలేదు. అది సంతోషాన్నిస్తోంది. గ్రౌండ్‌లెవల్ వాళ్లకి ఉత్తమ శిక్షణివ్వాలి. మరికొందరినైనా లెవెల్-1 స్థాయికి తీసుకెళ్లాలి. ప్రపంచంలో రెండే దేశాల్లో మలేరియా లేదు. వాటి సరసన ఏపిని నిలబెట్టాలన్నది నా ముందున్న లక్ష్యాలు.

# గ్రామాల్లో చిరుధాన్య విప్లవం

**చేయి చేయి కలిపితే చేతకానిది ఏముంటుంది? వీళ్లదీ అదేమాట. ఐదువేలమంది మహిళలు కాయగూరలు పండించి నగరాలకు ఎగుమతి చేశారు. ఫర్నిచర్ తయారుచేసి పట్టణాలకు పంపించారు. తాజాగా చిరుధాన్యాలని సామాన్యులకు చేరవచేస్తూ ఆరోగ్యానికి పట్టం కడుతున్నారు.** జనగామ జిల్లాలోని కాకతీయ మహిళా సహకార సంఘం ఏం చేసినా అది తోటివారికి స్ఫూర్తినిస్తూనే ఉంది.

కొవిడ్ తరవాత స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతంలోని పల్లెల్లో ఒక కార్పొరేట్ సంస్థ సర్వే నిర్వహించింది, ఆశ్యర్యంగా ఒక్క తాటికొండ గ్రామంలోనే 600 బిపి, షుగర్ వ్యాధిగ్రస్థులున్నట్టు ఆ సర్వేలో తేలింది. ఈ విషయం తెలుసుకున్న కాకతీయ మహిళా సహకార సంఘం సభ్యులు.. అనారోగ్యం నుంచి కోలుకోవడానికి చికిత్సతో పాటు చిరుధాన్యాలతో స్వీట్లతో సహా అన్ని రకాల వంటలూ చేసుకోవచ్చని ముందుగా తమ సంఘ సభ్యులకే అవగాహన కల్పించారు. ఆ తరవాత నుంచీ మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వంటిచోట్ల సేంద్రియ పద్ధతుల్లో పండించిన జొన్నలు, రాగులు, సజ్జలను నెలకోసారి లారీల్లో ఘన్‌పూర్ తెప్పించుకుంటున్నారు. సొంతంగా గిర్నీలు, మరమిల్లులు ఏర్పాటు చేసుకుని చిరుధాన్యాలని మర పట్టిస్తున్నారు. గ్రామాల్లో చిన్నచిన్న దుకాణాలు ఏర్పాటు చేసి బయటకన్నా పది రూపాయలు తక్కువకే పిండి, రవ్వ అమ్ముతున్నారు. ప్రస్తుతం వీరు 75 గ్రామాల్లో ప్రతి నెలా జొన్న, రాగి, సజ్జ పండి, రవ్వలతోపాటు గోధుమలను విక్రయిస్తూ ఆరోగ్యానికి పట్టం కడుతున్నారు. ఇంతకీ వీళ్ల ప్రయాణం ఎలా ప్రారంభమైందంటే 22 ఏళ్ల నక్రితం గ్రామీణ మహిళల శక్తిని ప్రపంచానికి చాటేందు వెంకటస్వామి స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలో 12 మంది సభ్యులతో కాకతీయ మహిళా మాక్స్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేశారు. వీరంతా నెలకు రూ.పది నుంచి రూ.50 వరకు పొదుపు చేస్తూ ఆర్థికంగా బలపడ్డారు. క్రమంగా వీళ్ల పొదుపు కోట్ల రూపాయలకు చేరుకుంది. అలా అలా ఒకరి నుంచి ఒకరు స్ఫూర్తి పొందుతూ 75 ఊళ్లలో 5200 మంది సభ్యులు ఈ సంఘంలో చేరారు. పొదుపు సొమ్ముతో మొదట వీళ్లు ఒక సూపర్ మార్కెట్ ప్రారంభించారు. ఆ తరవాత వ్యాపారంలో చురుకుగా ఉండేందుకు కంప్యూటర్ శిక్షణ తీసుకున్నారు., 2018లో సేంద్రియ కూరగాయలు పండించి హైదరాబాద్‌కు మొత్తంలో ఎగుమతి చేసేవారు. సంఘంలోని ఒంటరి మహిళలువడ్రంగం పనిలో శిక్షణ తీసుకున్నారు. గుమ్మాలు, కిటికీలు, డైనింగ్ టేబుళ్లు కంప్యూటర్ టేబుల్ చేసి ఉపాధి పొందుతున్నారు. అలా అంచెలంచెలుగాఎదుగుతున్న ఈ సంఘం ప్రస్తుతం చిరుధాన్యాల ఉత్పత్తులతోనూ దూసుకెళ్తోంది.



# వైవిధ్యమైన ఫ్యాషన్ నగలు









దుస్తులూ,
యాక్సెసరీల్లోనే కాదు..
పసిడి నగల్లోనూ వైవిధ్యమైన ఫ్యాషన్లను
కోరుకుంటోంది ఈ తరం. అందుకే, ఇప్పుడు ఆభరణాలన్నీ
ఆధునిక సొగసుద్దుకుని మరీ వారిని ఆకట్టుకుంటున్నాయి.
అలాంటి వాటిల్లో ఎసెమిట్రికల్ స్టైల్ ఒకటి. నిన్నమొన్నటివరకూ
సాధారణంగా డ్రెస్‌ల్లో కనిపించినఈ డిజైన్ ఇప్పుడు జ్యూయెలరీకి నిండుదనం
తెస్తోంది. పాశ్చాత్యశైలినితలపిస్తూ సంప్రదాయ సౌందర్యాన్ని మరింత
అందంగా ఇనుమడింపజేస్తోంది. ఎసిమెట్రికల్ ప్యాటర్న్ అంటే. నగ
అంతా ఒకే తీరున ఉండకపోవడమే ! రెండు డిజైన్లను ఒకే ఆభరణంలో
కలగలిపో, లేదంటే ఒక వైపున కాస్త పెద్దగా, మరోవైపున చిన్నగా
ఉండేలా తీర్చిదిద్దడమో, ఇవేవీ కావంటే పెండెంట్ మధ్యకి
కాకుండా కాస్త పక్కగా ఏర్పాటు చేయడమో! ఏది ఏమైనా
ఈ తరహా నగలు.. ధరించినవారికి కొత్తదనాన్ని
తెచ్చిపెట్టడమే కాదు చూసేవాళ్లందరినీ
అయస్కాంతంలా ఆకట్టుకుంటున్నాయి.
వాటిని మీరూ ఓ సారి
చూసేద్దురూ!











# పుస్తక పఠనం మంచిదే ..

కొంతమంది పిల్లలు గట్టిగా బయటకు చదివితే నెమ్మదిగా చదవలేవా అంటూ తిడుతుంటాం. కానీ ఇలా పుస్తక పఠనం చేయడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు. నిపుణులు. అవేంటంటే..

- పిల్లలు పుస్తకంలో పదాలను గుర్తిస్తూ బయటకు చదివేటప్పుడు వాటిని గుర్తుంచుకోవడానికి ప్రయత్నిస్తారు. అంతేకాదు విషయాన్ని సులభంగా గ్రహించగలుగుతారు. ఇది వారిలో జ్ఞాపకశక్తి పెంచుతుంది.
- .విని నేర్చుకునే వారిని ఆడియో లెర్నర్స్ అంటారు. ఇలాంటివారు దేన్నైనా శ్రద్ధంగా వినడానికి ప్రయత్నిస్తారు. వారిలో భాషానైపుణ్యం మెరుగుపడి చిన్నతనం నుంచే ఉచ్ఛారణ అలవాటు అవుతుంది. పదాలు సులభంగా నేర్చుకుంటారు.
- చాలామంది పిల్లలకు చదవమంటే చిరాకు వస్తుంది. అదే గట్టి చదువు అంటే మాత్రం ఎంతో హుషారుగా ఉంటారు. దీని వల్ల వారిలో ఉన్న ఒత్తిడి, ఆందోళనలు దూరం అవుతాయని అంటూన్నారు.



## చెలి చిట్కా

వామును నీళ్ళలో నానబెట్టి ఆ నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే వాంతులు తగ్గుతాయి.

# ఇంజినీరే జీవితం కాదు !



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న :** మేము పేద వారము. పిల్లల్ని ప్రైవేటు స్కూళ్ళు, కాలేజీలలో చదివించే స్తోమత లేదు. మాకు ఒక అమ్మాయి, అబ్బాయి ఉన్నారు. అమ్మాయి పదవతరగతి పాస్ అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల మంచి మార్కులు తెచ్చుకోలేకపోయింది. దీనితో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులో సీటురాలేదు. ఎలాగైనా డాక్టరు లేక ఇంజినీరు కావాలని కోరుకుంటున్నది. అయితే ఆఖరికి హెచ్.ఇ.పి గ్రూపులో సీటు వచ్చింది. అతి కష్టం మీద హాస్టల్లో కూడా సీట్లు వచ్చింది. అయితే అమ్మాయి చాలా బాధపడుతున్నది ప్రైవేటు జూనియర్ కళాశాలలో కనీసం ఎంపిసి గ్రూపులో చేరి ఇంజనీరైనా కావాలంటోంది. మాకు ఆశక్తి లేదంటే ఏడుస్తోంది. తన కర్మఖాలి మాలాంటి పేదవారికి పుట్టాను అంటోంది. ఆమె లెక్కలు, సైన్స్‌లో కొంత వెనుకబడింది. సాంఘిక శాస్త్రంలోమంచిమార్కులు వచ్చాయి. ఆమె కోరినట్టు ప్రైవేటు కాలేజీలో చేర్పించలేము. ఆర్ట్స్ గ్రూపు చదివి గుమాస్తా ఉద్యోగం చేయడం కంటే మా వృత్తి చేయడమే మేలాటోంది. తన స్నేహితులు కొందరు మంచి కాలేజీల్లో చేరారు. వారితో పోల్చుకుని బాధపడుతున్నది. కనీసం తన తమ్ముడిని అయినా మంచి పాఠశాల, కాలేజీలో చదివించమంటోంది. ఆమె మాటలు వింటే ఆస్తి మూరడు ఆశ బారెడు అన్న సామెత గుర్తుకు వస్తోంది. నేను నా భర్త పదవ తరగతి వరకు చదువుకున్నాము. అయినా ఆర్ట్స్ గ్రూపులు చదివి చాలా గొప్పవారైన వారిని గూర్చి తెలుసు. ఆ మాట చెప్పితే ఆమె వినడం లేదు. చేతకాక సామెతలు చెప్పడం ఎందుకు అంటూ ఈసరించ కుంటోంది. ఈ దశలో ఆమెలో ప్రేరణ కలిగించే మార్గం చెప్పండి.

**- ఒక సోదరి, చిత్తూరు జిల్లా**



**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థం అయింది. చాలా మంది విద్యార్థులు, యువకులు ఆలోచనా విధానాలలో లోపం ఉంది. ఆశమూరెడు అర్హత చిత్తేడు అన్నట్లు మాట్లాడుతుంటారు. పోటీ ప్రపంచంలో రాణించేందుకు నిరంతరం కృషి చేయక తప్పదు. ప్రభుత్వ పాఠశాలలో చదివితే మార్కులు రావు అన్నది నిజం కాదు. నిజానికి ప్రైవేటు పాఠశాలలకంటే ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకే ఎక్కువ విద్యార్హతలు ఉంటాయి. అతి కొద్ది మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా ఉండవచ్చు నేమో కానీ అందరూ బాగానే చెపుతుంటారు. అయితే విద్యార్థుల్లో శ్రద్ధ, కృషి, తెలివితేటలు నైపుణ్యాల లోపంవల్ల చదువులో వెనకబడుతుంటారు. కొందరు కొన్ని సబ్జెక్టుల్లో రాణించి, కొన్నింటిలో వెనకబడుతుంటారు. అలాంటి వారిని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గుర్తించి సరిదిద్దాలి,. అలాగే విద్యార్థులు కూడా స్వయంప్రేరణతో లోపాలను అధిగమించే ప్రయత్నం చేయాలి. అయితే సహజ సిద్ధంగా ఉన్న తెలివి తేటలు, నైపుణ్యాలకు అనుగుణంగా కోర్సులు ఎంచుకోవడం మంచి పద్ధతి మన సమాజంలో డాక్టరు, ఇంజినీరు వృతుల పట్ల ఎక్కువ మోజు ఉంది. మిగిలిన వృత్తులను గూర్చి ఆలోచించడం మానేశారు. ఉదాహరణకు సుప్రీంకోర్టులో కొందరు సీనియర్ లాయర్లు ఒక గంట వాదించేందుకు 20 లక్షలకుపైగా తీసుకుంటారు మల్టీనేషనల్ కంపెనీలలో కీలక బాధ్యతలు నిర్వహించే వారు డాక్టర్లు, ఇంజనీరు కంటే ఎక్కువ సంపాదిస్తున్నారు. ఐఎఎస్ , ఐపిఎస్ చదివిన వారు సమాజం ఉన్నత స్థాయి వ్యక్తులుగా ఉన్నారు. వీరంతా ఆర్ట్ గ్రూపు చదివిన వారే అన్నది గుర్తుపెట్టుకోవాలి. అతికొద్ది మంది సైన్స్ చదివి ఇతర వృత్తులు చేపట్టేవారు ఉన్నారు. కాబట్టి ఇంజినీరు మాత్రమే గొప్ప కాదన్న అవగాహన కల్పించండి

వ్యథ

# పిచ్చి బఠాణీలు.. మెచ్చు గుణాలు



**తాజా బఠాణీలు..** ఆకుపచ్చ ముత్యాల్లా ఎంత అందంగా ఉంటాయి కదూ! చూస్తుంటేనే నోట్లో వేసుకోబుద్ధేస్తుంది. బఠాణీలను క్యాలీఫ్లవర్, క్యాబేజ్, బంగాళదుంప, క్యారెట్.. ఇలా దేనితో కలిపి వండినా వాటి రుచి రెట్టింపవుతుంది. బిర్యానీ, కిచిడీల్లో ఇవి గనుక లేకపోతే.. పెద్ద లోటుగానే ఉంటుంది. వీటితో స్వీట్లు, హాట్లు కూడా చేయొచ్చు. సూప్, సలాడ్ రూపంలోనూ సేవించవచ్చు. బఠాణీల్లో ఎన్ని సుగుణాలున్నాయంటే.. ఇవి.. పచ్చిబఠాణీలు ఎర్రరక్త కణాలు వృద్ధిచెందడంలో, శరీరం అంతటికీ ప్రాణవాయువును అందజేయడంలో తోడ్పడతాయి. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తాయి. బఠాణీలు తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. తరచుగా బఠాణీలు తినేవారికి క్యాన్సర్ వచ్చే అవకాశం తక్కువ. వీటిలో ఉన్న సెపోనిన్స్ ద్రవ్యాలు క్యాన్సర్ చేరిన సూక్ష్మ క్రిములను నశింపచేస్తాయి. వీటిల్లో ఉండే కెరొటినాయిడ్స్, జిక్సాంథౌథిన్లు కళ్లకు దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా కాపాడతాయి. యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మధుమేహం, ఉబకాయం, గుండెజబ్బుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లను సైతం నిరోధిస్తాయని పరిశోధనల్లో తేలింది. పీచు, పొటాషియం, ప్రొటీన్లు ఉన్నాయి. మాంసాహారం తినని వాళ్లకి మంచి పోషకాహారం. ఇంత మేలు చేసే బఠాణీలను విస్మరిస్తే ఎలా! తరచూ ఏదో రూపంలో తీసుకుందాం. ఆరోగ్యంగా ఉందాం కానీ అవసరమైన దాని కంటే ఎక్కువగా తింటే మాత్రం అనర్థమేనండోయ్.

# చోఖామేళా



**సాయిబాబా షిరిడీకి వచ్చినప్పుడు** ఖండేరావు గుడిలోనికి పోబోతుంటే, ఆ ఆలయ పూజారి మహల్సాపతి వారించాడు. సాయిబాబా అప్పుడు కోపం తెచ్చుకోకుండా.. నీ అభిమతాన్ని అనుసరించి నేను దూరం నుండే దర్శనం చేసుకుంటాలే! దానికి అభ్యంతరం లేదనుకుటాను. మీ పురాణాలలో ఒక కథ ఉన్నది. పంచముడైన చోఖామేళా పాండురంగనికి ప్రియమైనవాడు. పాండురంగని వద్ద పూజ చేసే పురోహితులకంటే వంద రెట్లు శ్రేష్ఠుడు. శ్రీహరి ద్వారాన్ని చేరుటకు శ్రద్ధతో ప్రయత్నంచేసేవారు తప్ప మిగిలిన అందరూ పంచములే! ఎవరి ఆంతర్యం పరిశుద్ధంగా ఉంటుందో, వాడు సర్వత్ర పరిశుద్ధుడే! అన్నాడు. మహారాష్ట్రలో చోఖామేళాను గూర్చి తెలియని వారుండరు. అతనిని పాండురంగని ఆలయంలోపలకు రానీయలేదు. కానీ అంతటా పాండురంగని చూచి మైమరచిపోయే భక్తుడు. ఒకనాడు ఒక గోడను కడుతూండగా, అది కూలటం వలన చోఖామేళా, మరి కొందరు మరణించారు. శవాలను తీయటానికి చాలా సమయం పట్టింది. సామూహిక దహనం చేశారు. నామదేవునితో పాండురంగడు 'నా భక్తుడు చోఖామేళా అతని సమాధి నా మందిరమునకు ఎదురుగా ఉండాలనే ఒకే ఒక్క కోరికతో జీవించాడు. ఆ కోర్కె తీర్చుట నా లక్ష్యం' అన్నాడు. చోఖామేళా ఎముకలను గుర్తించటం సాధ్యం కాదుకదా? అన్నాడు నామదేవు. పాండురంగడు చోఖామేళుని ఎముకలు సహితం నా నామాన్ని ఉచ్చరిస్తాయి అన్నాడు. నాదేవుడు ఆ ఎముకల గుట్ట దగ్గరకు వెళ్లి, ఒకొక్క ఎముకను చెవి దగ్గర పెట్టుకొని, ఏవి అయితే పాండురంగని నాకు స్మరణ చేసినవో, వాటిని ఏరి తీసుకువచ్చి, పాండురంగని ఆలయమునకు ఎదురుగా చోఖామేళా సమాధిని నిర్మించాడు. చోఖామేళుని ఎముకలు రంగని నామాన్ని ఉచ్చరిస్తాయి. చోఖామేళుడు వైశాఖ బహుళ పంచమినాడు (మే నెల) దేహాన్ని త్యజించాడు. సాయిదేహాన్ని త్యజించాడు. మహా సమాధిని నిర్మించాడు. బొంబాయి నివాసి యగు శ్రీమతి రుస్తుంజీ బాబా మహా సమాధిపై శిరమునుంచి బాబా నీవు జీవించి ఉన్నప్పుడు నా కష్టాలను కడతేర్చి నన్ను రక్షించినావు, ఇప్పుడు నాకు దిక్కెవ్వరు? అని రోదించగా ఆమెకు సమాధి నుండి రుస్తుంబేటా కబ్ ఆయా? అన్న మాటలు మూడుసార్లు వినిపించినవి. సాయి బాబా అంటారు నా ఎముకలు సహితము భక్తులతో మాట్లాడును.

**- యం.పి.సాయినాథ్**

ఆధ్యాత్మికం




## ఒలింపిక్స్‌కు భారత్ స్టార్ అథ్లెట్స్ జ్యోతి, అన్ను

**ఢిల్లీ:** ఇండియా స్టార్ స్ప్రింటర్, ఆంధ్రప్రదేశ్ అమ్మాయి యెర్రాజీ జ్యోతి పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. జ్యోతితో పాటు, ఆసియా గేమ్స్ గోల్డ్ మెడలిస్ట్ అన్ను రాణి సహా ఎనిమిది మంది ఇండియా ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్లు వరల్డ్ ర్యాంకింగ్స్ ద్వారా పారిస్ బెర్తు దక్కించుకున్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో అథ్లెటిక్స్ ఈవెంట్ల క్వాలిఫికేషన్ విండో జూన్ 30వ తేదీతో ముగిసింది. అయితే ఈ మెగా గేమ్స్‌లో పోటీపడే అథ్లెట్ల జాబితాను వరల్డ్ అథ్లెటిక్స్ అధికారికంగా ఇప్పుడు నిర్ధారించింది. అథ్లెట్లు ఆయా ఈవెంట్లలో అర్హత ప్రమాణాలను అందుకోవడం లేదంటే క్వాలిఫికేషన్ విండో ముగిసిన తర్వాత రోడ్ టు ప్యారిస్ ర్యాంకింగ్స్‌తో తమ దేశం తరుపున పారిస్ కోటాలను సాధించవచ్చు. ఈ నేపథ్యంలో మహిళల 100 మీటర్ల హార్డిల్స్‌లో కటాఫ్ ర్యాంక్ 40 కాగా, జ్యోతి 34వ స్థానంలో నిలిచి పారిస్‌కు ఎంపికైంది. ఇక జావెలిన్ త్రోయర్ అన్ను రాణి, రోడ్ టు ప్యారిస్ ర్యాంకింగ్స్‌లో టాప్ 32, అథ్లెట్లలో 21వ స్థానంలో నిలిచి కోటా దక్కించుకుంది. కాగా మెన్స్ షాట్‌పుట్‌లో రెండు సార్లు ఆసియా ఛాంపియన్ అయిన తేజిందర్ పాల్ సింగ్ తూర్ 23వ ర్యాంక్‌తోను, మహిళల షాట్‌పుట్‌లో అభా ఖతువా 23వ ర్యాంక్‌తో, మహిళల 5,000 మీటర్ల ఈ వెంట్‌లో పారుల్ చౌదరి 34వ ర్యాంక్‌తోను, మెన్స్ ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబేకర్ 21వ ర్యాంక్, ప్రవీణ్ చిత్రవేల్ 23వ ర్యాంక్, మెన్స్ హైజంప్‌లో సర్వేష్ కుషారే 23వ ర్యాంక్‌తో పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. అయితే మెన్స్ లాంగ్ జంప్ నేషనల్ రికార్డు హోల్డర్ జెస్విన్ ఆల్డ్రిన్ 33వ ర్యాంక్‌తో కటాఫ్ మార్కు 32తో కొద్దిలో కోల్పోయాడు. కాగా అర్హత ప్రమాణాలు అందుకోవడంలో ద్వారా ఇండియా నుండి ఇప్పటికే 14 మంది అథ్లెట్లు ఒలింపిక్స్‌కు ఎంపియ్యారు.

## యూరో కప్ క్వార్టర్ ఫైనల్‌కు తుర్కియే

### ఉత్కంఠ పోరులో ఓడిన ఆస్ట్రియా



**ఢిల్లీ:** యూరో కప్-2024 క్వార్టర్ ఫైనల్ బెర్త్‌లన్నీ ఖరారయ్యాయి. స్పెయిన్, జర్మనీ, పోర్చుగల్, ఫ్రాన్స్, ఇంగ్లండ్, స్విట్జర్‌లాండ్, నెదర్లాండ్స్, తుర్కియే జట్లు ఫైనల్-8కి అర్హత సాధించాయి. జర్మనీలోని రెడ్ బుల్ అరెనా ఫుట్‌బాల్ స్టేడియంలో బుధవారం జరిగిన చివరి రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో ఆస్ట్రియాపై తుర్కియే 2-1 గోల్స్ తేడాతో గెలిచింది. తుర్కియే తరపున మెరి దిమిరల్ రెండు గోల్స్ చేయగా, ఆస్ట్రియా తరపున మైఖేల్ గ్రెగోరిచ్ గోల్ చేశాడు. చివరి నిముషంలో తుర్కియే గోల్ కీపర్ మెర్ట్ గునాక్ అద్భుతమైన స్టాప్‌తో మ్యాచ్ డ్రా కాకుండా చేశాడు. మరోవైపు మరో రౌండ్ ఆఫ్ 16 ప్రీ కార్వర్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లో రొమేనియాపై నెదర్లాండ్స్ 3-0 గోల్స్ తేడాతో గెలుపొంది, క్వార్టర్ ఫైల్స్‌కు అర్హత సాధించింది. కాగ్వా క్వార్టర్ ఫైనల్స్ షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 5వ తేదీన స్పెయిన్-జర్మనీ మధ్య, 6వ తేదీన పోరుచగల్-ఫ్రాన్స్, ఇంగ్లండ్-స్విట్జర్లాండ్ జట్ల మధ్య, 7వ తేదీన నెదర్లాండ్స్-తుర్కియే మధ్య మ్యాచ్ జరుగునుంది.

# సిరీస్ టు ఛాంపియన్స్

## 6న జింబాబ్వేతో ఫస్ట్ మ్యాచ్

## ఫిబ్రవరిలో పాకిస్థాన్‌తో చివరి మ్యాచ్

### బిజీ బిజీగా టీమిండియా షెడ్యూల్




**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 ముగిసిన తదుపరి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జడేజా టీ 20 లాంటి అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు గుడ్ బై చెప్పారు. అంతేకాకుండా ఇప్పటి వరకూ టీమిండియా కోచ్‌గా వ్యవహరించిన రాహుల్ ద్రావిడ్ పదవీ కాలం కూడా ముగిసింది. టీమిండియాకు కొత్త కోచ్ రావడంతో పాటు, టీమిండియాలో యంగ్ ప్లేయర్లు తమ సత్తా నిరూపించుకునే అవకాశాలు కలుగుతున్నాయి. ఇదే సమయంలో టీ 20 ప్రపంచ కప్ టోర్నీ ముగిసిన తరువాత కొత్త కోచ్ నేతృత్వంలో టీమిండియా వరుస షెడ్యూల్‌తో బిజీ బిజీ కానుంది. జింబాబ్వేతో సిరీస్ మొదలుకుని పాకిస్థాన్‌తో ఛాంపియన్ ట్రోఫీ వరకూ టీమిండియా తన ప్రయాణాన్ని కొనసాగించనుంది. ఈ నెల 6వ తేదీ నుండి జింబాబ్వేతో భారత్ టీ 20 సిరీస్‌లు ఆడనుంది. దీనికి సంబంధించి ఇప్పటికే టీమిండియా జింబాబ్వే టూర్‌కు వెళ్లింది. టీ 20, 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జింబాబ్వే జట్టుతో శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో యంగ్ ప్లేయర్లతో కూడిన టీమిండియా తలపడనుంది. తదుపరి జూలై 27వ తేదీ నుండి శ్రీలంక పర్యటనకు భారత్ టీమ్ వెళ్ల నుండి. అక్కడ టీమిండియా టీ 20లు, మూడు వన్డేలు ఆడుతుంది. ఈ సిరీస్‌లో టీ 20లో ఆడపోయినప్పటికీ వన్డేల్లో మాత్రం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో బంగ్లాదేశ్ భారత్ పర్యటనకు రానుంది. దీంతో స్వదేశంలో బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్ మ్యాచ్‌లు, మూడు టీ 20ల సిరీస్‌లను టీమిండియా ఆడనుంది. ఈ టెస్ట్ సిరీస్ 2023-2025 ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో కౌంట్ అవుతుంది. దీంతో ఈ సిరీస్ బంగ్లాదేశ్, భారత్‌కు కీలకం కానుంది. అలాగే అక్టోబరు, నవంబరులో మూడు టెస్టు మ్యాచ్‌ల కోసం న్యూజిలాండ్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. ప్రంచ టెస్ట్ ఛాంఫియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించడానికి న్యూజిలాండ్, టీమిండియాలకు ఈ రిసీస్ ప్రాధాన్యత సంతరించుకుంది. నంబరులో భారత్, దక్షిణాఫ్రికా మధ్య నాలుగు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ జరగనున్నాయి. టీ 20 ప్రపంచ కప్-2024 తర్వాత మళ్లీ ఈ రెండు జట్లూ తొలిసారిగా తలపడనున్నాయి. ఇందుకోసం భారత్ దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్ల నుంది. నంబరు నుండి జనవరి 2025 వరకూ ఐదు టెస్టుల సిరీస్ కోసం టీమిండియా ఆస్ట్రేలియా వెళ్లనుంది. అక్కడ ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం భారత్ ఆడనుంది. జనవరి, ఫిబ్రరిలో ఇంగ్లండ్‌తో భారత్ తపడనుంది. దీని నిమిత్తం ఇంగ్లండ్ జట్టు భారత్ పర్యటనకు రానుంది. ఇంగ్లండ్‌తో స్వదేశంలో ఐదు టీ 20లు, మూడు వన్డేలు ఆడుతుంది. ఇక 2024-25లో చివరి మ్యాచ్ కీలకం కానుండి. మార్చి నెలలో పాకిస్థాన్‌తో భారత్ హై వోల్టేజ్‌తో ఢీ కొట్టనుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్‌లో భారత్ పర్యటించనుంది. అయితే భద్రతా కారణాల దృష్ట్యా టీమిండియా పాకిస్థాన్‌కు వెళ్లేందుకు భారత్ ప్రభుత్వం అనుమతి ఇస్తుందా లేదా అనేది ఇంకా తేలలేదు.



## 27 నుండి డ్యూరాండ్ కప్ టోర్నీ

**ఢిల్లీ:** ఆసియాలోనే అత్యంత పురాతనమైన ఫుట్‌బాల్ టోర్నీగా గుర్తింపు పొందిన డ్యూరాండ్ కప్ ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ సారి ఈ మెగా టోర్నీకి కోల్‌కతా, అస్సాంలోని కోక్రఝర్‌తో పాటు, కొత్తగా జంషెడ్‌పూర్, షిల్లాంగ్ మ్యాచ్‌లకు ఆతిధ్యం ఇస్తున్నాయి. 133వ ఎడిషన్‌గా జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక టోర్నీ అగస్టు 31వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. ఈ మెగా టోర్నీలో 24 జట్లు పాల్గొననున్నాయి. ఈ మొత్తం జట్లు ఆరు గ్రూపులుగా విడిపోయి తలపడనున్నాయి. ఈ టోర్నీలో ఇండియన్ సూపర్ లీగ్, ఐ లీగ్ జట్లతో పాటు, పలు అంతర్జాతీయ జట్లూ పోటీ పడనున్నాయి. ఈ టోర్నీ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగనుంది.

## ప్రపంచ నంబర్ వన్ ఆల్ రౌండర్‌గా హార్ధిక్

### టి 20 వరల్డ్ కప్ ర్యాంకింగ్స్ ప్రకటించిన ఐసిసి




**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రపంచ నెంబర్ వన్ ఆల్ రౌండర్‌గా టీమిండియా వైస్ కెప్టెన్ హార్ధిక్ పాండ్య నిలిచాడు. శ్రీలంకకు చెందిన వనిందు హసరంగను అధిగమించి నెంబర్ వన్ స్థానానికి చేరాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 ర్యాంకింగ్స్‌ను బుధవారం విడుదల చేసింది. ఇందులో ప్రపంచ నెంబర్‌గా హార్ధిక్‌ను ప్రకటించింది. ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో హంసరంగ, మార్కస్ స్టోయినస్, సికిందర్ రజా, షకీబ్ అల్ హసన్, మహ్మద్ నబీ, దీపేంద్ర సింగ్, లియామ్ లివింగ్‌స్టోన్, ఐడెన్ మార్‌క్రమ్, మోయిన్ అలీ ఉన్నారు. ఇక టీ 20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అదిల్ రషీద్ మొదటి స్థానంలో ఉన్నాడు. అన్రిచ్ నోర్ట్‌జె రెండో స్థానానికి చేరుకున్నాడు. ఏడు స్థానాలు మెరుగుపరుచుకుని రెండో స్థానానికి ఎగబాకాడు. ఇక ప్రపంచ కప్‌లో 15 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును గెలుచుకున్న టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా 12 స్థానాలు మెరుగుపరుచుకుని 12వ స్థానానికి చేరాడు. టాప్-10 బౌలర్లలో అక్షరపటేల్, కుల్దీప్ యాదవ్ చోటు సంపాదిరు. టీ 20 ప్రపంచ కప్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన అర్షదీప్ సింగ్ 13వ స్థానానికి చేరాడు. శ్రీలంక బౌలర్ హసరంగ రెండో స్థానంలో ఉండగా, ఆఫ్గన్ ఆల్ రౌండర్ రషీద్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నాడు. కాగా టీ 20 వరల్డ్ కప్‌లో అద్భుతమైన ఆటతీరును కనపరిచిన పాండ్య రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 222 పాయింట్లతో హసరంగతో సమానంగా నిలిచాడు. వరల్డ్ కప్‌లో బ్యాటింగ్‌లోను, బౌలింగ్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు. లోయర్ ఆర్డర్‌లో బ్యాట్‌తో ఆకట్టు కోగా, అదే సమయంలో జట్టుకు అవసరమైన సమయంలో బంతితోనూ మ్యాజిక్ చేశాడు. 150 కంటే ఎక్కువ స్ట్రయిక్ రేట్‌తో 144 పరుగులు చేయడంతో పాటు 11 వికెట్లు తీశాడు. కీలకమైన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్లుక్లాసెన్, డేవిడ్ మిల్లర్‌తో పాటు, రబాడా వికెట్లు తీసి మ్యాచ్‌ను ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టైటిల్‌ను నెగ్గేందుకు సహకారం అందించాడు.

## వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 3:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి సరికొత్త రికార్డులను తిరగరాశాయి. సెన్సెక్స్ తొలి సారి 80 వేల మార్కును అందుకుంది. ఇంట్రాడేలో 80,074 పాయింట్ల వద్ద జీవన కాల గరిష్టాలకు చేరింది. తర్వాత కాస్త క్షీణించి 80వేల మార్కు దిగువన ముగిసింది. నిఫ్టీ కూడా 24,307 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్టాలను నమోదు చేసింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ బ్యాంకు షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు ప్రధానంగా కలిసొచ్చింది. సెన్సెక్స్ ఉదయం ఆరంభంలోనే 80,013.77 పాయింట్ల ఎగువన ట్రేడింగ్‌ను ప్రారంభించింది. ఇటీవలే 75వేల మార్కును అందుకున్న సెన్సెక్స్ కేవలం 57 రోజుల్లోనే 80వేల మార్కును చేరుకోవడం విశేషం. చివరికి సెన్సెక్స్ 545.35 పాయింట్ల లాభంతో 79,986.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 162.65 పాయింట్లు పెరిగి 24,286.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.52 రూపాయలుగా ఉంది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్ సర్వ్ వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. టిసిఎస్, టైటాన్ కంపెనీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధర 86.30 డాలర్లు, ఔన్సు బంగారం 2356 డాలర్ల వద్ద ట్రేడయింది.



## హెక్సావేర్‌లో 8వేల ఉద్యోగాలు!

**ముంబై, జులై 3:** ప్రముఖ ఐటి సంస్థ హెక్సావేర్ టెక్నాలజీస్ 2024లో సుమారు 6వేల నుంచి 8వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధమైంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతిభావంతులను ఆకర్షించేందుకు కంపెనీ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తుందని సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ బాలసుబ్రమణియన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కంపెనీ వర్క్‌ఫోర్స్‌ను విస్తరించాలని భావిస్తున్నాం. ప్రతిభావంతులైన వ్యక్తులను ఆకర్షించడానికి కంపెనీ స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తుంది. ఇండియా, యుఎస్, కెనడా,



మెక్సికో, యూకేతో సహా వివిధ దేశాలలో 2024లో 6వేల నుంచి 8వేల మంది ఉద్యోగులను నియమిస్తాం. భారత్‌లో హైదరాబాద్, నోయిడా, కోయంబత్తూరు, డెహ్రాడూన్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లోని కంపెనీ కార్యాలయాల్లో ఉద్యోగులను నియమించాలని నిర్ణయించాం. టెక్ లీడ్స్, ఆటోమేషన్ టెస్టింగ్ స్పెషలిస్ట్‌లు, ఎఐఎం ఆర్కిటెక్ట్‌లు, బిగ్ డేటా లీడ్స్, వర్క్ డే ఫైనాన్షియల్ కన్సల్టెంట్‌లకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది' అన్నారు. అంతర్జాతీయంగా ప్రముఖ ఐటి సంస్థలు కాస్ట్‌కటింగ్ పేరిట ఉద్యోగులను తొలగిస్తున్న నేపథ్యంలో కొన్ని కంపెనీలు మాత్రం కొత్త వారికి అవకాశం కల్పిస్తుండడం మంచి పరిణామమని ఐటి నిపుణులు చెబుతున్నారు.

## ఎంక్యూర్ ఫార్మా, బన్సల్ వైర్ ఐపిఒలు షురూ

**న్యూఢిల్లీ, జులై 3:** ఎంక్యూర్ ఫార్మా ఐపిఒ బుధవారం ప్రారంభమైంది. జులై 5 వరకు షేర్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ధరల శ్రేణిని రూ.960-1008గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.1,952 కోట్లు సమీకరించనుంది. కొత్తగా రూ.860 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.1,152 కోట్లు విలువ చేసే షేర్లు అందుబాటులో ఉంచింది. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,112తో 14 షేర్లకు బిడ్లు దాఖలు చేయాలి. ఈ ఐపిఒలో ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా కొన్ని షేర్లను రిజర్వ్ చేశారు. అర్హత గల సంస్థాగత ఇన్వెస్టర్లకు 50శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 35శాతం, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు 15శాతం షేర్లను కేటాయించారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగిస్తామని ఎంక్యూర్ ఫార్మా తెలిపింది. పుణె కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ వివిధ రకాల ఔషధాల అభివృద్ధి, తయారీ, మార్కెటింగ్ వంటి కార్యకలాపాలు చేపడుతోంది. అదేవిధంగా బన్సల్ వైర్ ఐపిఒ కూడా బుధవారమే ప్రారంభమైంది. జులై 5 వకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. రూ.745 కోట్లు




సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. షేరు ధరల శ్రేణిని రూ.243-256గా నిర్ణయించింది. ఈ ఐపిఒ పూర్తిగా కొత్త షేర్లజారీ ద్వారానే జరుగుతోంది. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి షేర్లు అందుబాటులో లేవు. ఇన్వెస్టర్లు కనీసం ఊ.14,848తో 58 షేర్లకు బిడ్లు దాఖలు చేయాలి. ఈ ఐపిఒలో సమీకరించిన నిధులతో కంపెనీ కొత్త రకం వైర్ల తయారీలోకి ప్రవేశించే యోచనలో ఉంది. అందుకనుగుణంగా దాద్రీలోని తయారీ కేంద్రంలో మార్పులు చేయనుంది. అర్హత గల సంస్థాగత ఇన్వెస్టర్లకు 50శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 35శాతం, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు 15శాతం షేర్లను కేటాయించారు. ఈ కంపెనీ హై కార్బన్ స్టీల్ వైర్, మైల్డ్ స్టీల్ వైర్, స్టెయిన్‌లెస్ స్టీల్ వైర్ ఇలా మూడు విభాగాల్లో వైర్లను తయారు చేస్తోంది.

## పెరిగిన టెల్కో టారిఫ్‌ల ధరలు ఇవే..

**ముంబై, జులై 3:** ప్రముఖ టెలికం కంపెనీలైన జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా తమ మొబైల్ టారిఫ్ ధరలను పెంచాయి. జియో, ఎయిర్‌టెల్ కొత్త ధరలు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయి. వొడాఫోన్ ఐడియా కొత్త ప్లాన్లు నేటి నుంచి అమల్లోకి వస్తాయి. పెరిగిన ఛార్జీలతో 28 రోజులకు జియోలో కనీస రీఛార్జి మొత్తం రూ.189కి చేరగా, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలో రూ.199కి పెరిగింది. 56 రోజుల ప్లాన్ విషయంలో మూడు టెలికం కంపెనీల ధరలు ఇంచుమించు ఒకేలా ఉన్నాయి. ఎక్కువ మంది వినియోగించే 84 రోజుల ప్లాన్ ధర జియోలో రూ.666 నుంచి రూ.799కి పెరగ్గా, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, ప్రీపెయిడ్ ప్లాన్ ధరలు రూ.719 నుంచి ఏకంగా రూ.859కి పెరిగాయి. డేటా ప్లాన్, పోస్ట్ పెయిడ్ ధరలూ భారీగానే పెరిగాయి. దీనికి తోడు ఇన్నాళ్లు కనీస రీఛార్జీ ప్యాకేజీలపై 5జి డేటాను ఉచితంగా, అపరిమితంగా ఇస్తూ వచ్చిన జియో, ఎయిర్‌టెల్ సంస్థలు ప్లాన్ల సవరణ సందర్భంగా కొత్త నిబంధనను తీసుకొచ్చాయి. ఎవరైతే 2జిబి కంటే ఎక్కువ రీఛార్జి చేస్తారో వారికే అపరిమిత 5జి డేటాను అందిస్తామని ప్రకటించాయి. దీంతో 5జి ఫోన్ నుంచి అపరిమిత డేటా అందించాలంటే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి ఉంటుంది. అంటే జియో యూజర్లు 84 రోజులకు రూ.859తోనూ, ఎయిర్‌టెల్‌యూజర్లు 979 రీఛార్జి చేయాల్సి ఉంటుంది.

## అన్‌అకాడమీలో మరోసారి లేఆఫ్స్

**ముంబై, జులై 3:** సాఫ్ట్‌బ్యాంకు పెట్టుబడులున్న ఎడ్‌టెక్ సంస్థ అన్‌అకాడమీ మరోసారి ఉద్యోగులను తొలగించింది. ఈ సారి 250 మందిని కంపెనీ నుంచి తీసేసింది. వ్యాపార సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునే ప్రయత్నంతో పాటు, వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 2023 మార్చిలోనే అన్‌అకాడమీ తొలగింపులు చేపట్టింది. కంపెనీ ఆన్‌లైన్ వ్యాపార వృద్ధి క్షీణించిన కారణంగా మొత్తం ఉద్యోగుల్లో 10శాతం నుంచి 12 శాతం మందికి ఉద్వాసన పలికింది. ఆ తర్వాత నష్టాలను తగ్గించుకోవడంతో పాటు నిధుల్ని సమకూర్చుకునేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా గత రెండేళ్లలో దాదాపు 1500 -2000మంది ఉద్యోగులను తొలగించింది. స్థిరమైన వృద్ధి, వ్యాపార సామర్థ్యం లాంటి విషయాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. తమ కంపెనీలోని ఉద్యోగులకు ఉద్వాసన పలికిన విషయాన్ని సంస్థ ప్రతినిధి ధృవీకరించారు. లేఆఫ్‌కు గురైన వారిలో మార్కెటింగ్, సేల్స్‌తో సహా వివిధ భాగాల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఉన్నారు. తాజాగా అన్‌అకాడమీ వ్యవస్థాపకుడు, సిఇఒ గౌరవ్ ముంజాల్ స్టార్టప్ సంస్థల వైఫల్యాల గురించి ప్రస్తావించారు. ఈ విషయం తెలిపిన మరుసటి రోజే సంస్థ నుంచి లేఆఫ్ ప్రకటన రావడం విశేషం. ఇదిలా ఉండగా, 2023 మార్చి నాటికి కంపెనీ ఆదాయం 26.15శాతం వృద్ధి చెందింది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నష్టాలు 41 శాతం మేర తగ్గి రూ.1,678కోట్లకు చేరుకున్నాయి.




## ఓపెన్‌ఏఐ బోర్డులో 'ఆపిల్'!

**న్యూఢిల్లీ, జులై 3:** ప్రపంచ నంబర్ వన్ కంపెనీ ఆపిల్ ఓపెన్‌ఏఐ బోర్డులో పరిశీలన స్థానాన్ని పొందినట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఆపిల్ తన ఉత్పత్తుఒల్ల ఓపెన్‌ఏఐ ఆధ్వర్యంలోని చాట్‌జిపిటిను వాడుతున్నట్లు ప్రకటించింది. దాంతో ఇరు కంపెనీల విధానాలను ఏకీకృతం చేయడానికి ఆపిల్ ఓపెన్‌ఏఐ బోర్డులో స్థానం పొందినట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు యాప్‌స్టోర్‌కు సారథ్యం వహిస్తున్న ఫిల్ షిల్లర్‌ను బోర్డులో పరిశీలకుడిగా ఎంచుకున్నట్లు కూడా తెలిపింది. ఆయన గతంలో ఆపిల్ మార్కెటింగ్ వ్యవహారాలు కూడా పర్యవేక్షించేవారు. అతడు ఓపెన్‌ఏఐ బోర్డులో సభ్యుడిగా ఉన్నా ఓటింగ్‌హక్కులు వంటి కీలక అధికారాలు మాత్రం ఉండవని ఆపిల్ స్పష్టం చేసింది. రెండు సంస్థల విధానాలను ఆపిల్‌కు అనుగుణంగా ఏకీకృతం చేయడానికి ఆయన ప్రయత్నిస్తారని తెలిపింది. ఈ యేడాది చివరి నుంచి షిల్లర్ పరిశీలకుడిగా వ్యవహరించనున్నారు. జూన్ నెలలో నిర్వహించిన వరల్డ్‌వైడ్ డెవలపర్‌నస కాన్ఫరెన్స్ 2024లో భాగంగా ఆపిల్-ఓపెన్‌ఏఐ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఆపిల్ ఉత్పత్తుల్లో చాట్‌జిపిటిను వినియోగిస్తున్నట్లు ప్రకటించాయి. ఈ యేడాది చివరి నాటికి ఆపిల్ ఉత్పత్తుల్లో చాట్‌జిపిటి అందుబాటులోకి వస్తుందని తెలిపాయి. ఎలాంటి లాగిన్ వివరాలు అవసరం లేకుండానే ఈ చాట్‌బాట్‌ను వినియోగించుకోవచ్చని ఆపిల్ పేర్కొంది. జనరేటివ్‌ఏఐ వినియోగానికి సంబంధించి ఆపిల్ మెటా, గూగుల్‌తోనూ చర్చలు జరుపుతోంది. ఇంకా వాటిపై స్పష్టత రావాల్సి ఉంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.